www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 14 సంచిక : 324 సోమవారం, ఆగష్టు 04, 2025 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## ఇండియా కూటమి కీలక భేటీ

### రాహుల్ నివాసంలో నేతలకు డిన్నర్- సమావేశ అజెండాపై ఉత్కంఠ



**న్యూఢిల్లీ:** గత ఎన్నికల్లో 70 నుంచి 80 లోక్‌సభ స్థానాల్లో రిగ్గింగ్ జరిగిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపణలు చేసిన మరుసటి రోజే (ఆదివారం) మరో విషయం వెలుగులోకి వచ్చింది. లోక్‌సభ విపక్ష నేత రాహుల్‌గాంధీ తన నివాసంలో ఆగస్టు 7న (గురువారం) రాత్రి విపక్ష ఇండియా కూటమి నేతలకు డిన్నర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిసింది. ఈ సందర్భంగా పలు ముఖ్య అంశాలపై విపక్ష నేతలు చర్చిస్తారని సమాచారం.బిహార్‌లో ప్రస్తుతం ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ, మహారాష్ట్ర ఓటరు జాబితాలపై ఆరోపణలు, ఆపరేషన్ సిందూర్, భారత్ – అమెరికా వాణిజ్య ఒప్పందం, భారత్‌పై ట్రంప్ విధించిన సుంకాలపై ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. తాను తప్పకుండా ఆగస్టు 7న జరిగే ఇండియా కూటమి సమావేశానికి హాజరవుతానని నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ నేత ఫరూఖ్ అబ్దుల్లా శనివారం రోజ్జే వెల్లడించారు.త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ–జేడీయూ కూటమిని గెలిపించేందుకే బిహార్‌లో ఓటరు జాబితాల సవరణ ప్రక్రియను చేపట్టారని ఆయన ఆరోపిం చారు. ఈ అంశాలను సమావేశంలో మిగతా 2లో...

## 10 వేలకుపైగా పోస్టులతో ఐబీపీఎస్ క్లర్క్ నోటిఫికేషన్ 21 వరకు దరఖాస్తులు




బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగాల కోసం ప్రిపేరవుతున్న వారికి గుడ్‌న్యూస్. 10 వేలకుపైగా పోస్టులతో ఐబీపీఎస్ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. 11 ప్రభుత్వరంగ బ్యాంకుల్లో దేశవ్యాప్తంగా ఖాళీగా ఉన్న 10,277 క్లర్క్ పోస్టుల భర్తీకికామన్ రిక్రూట్‌మెంట్ ప్రాసెస్ కస్టమర్ సర్వీస్ అసోసియేట్‌ప్రకటన జారీ చేసింది. ఆగస్టు 21 వరకు దరఖాస్తులు స్వీకరించను ంది. ఆసక్తి, అర్హత కలిగినవారు అధికారిక వెబ్‌సైట్ దరఖాస్తు చేసుకోవచ్చు. రెండు దశల్లో (ప్రిలిమ్స్, మెయిన్స్) ఎంపిక పరీక్ష ఉంటుంది. ఇందులో చూపిన ప్రతిభ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేయనున్నది. తెలంగాణలో 261 పోస్టులు (ఎస్సీ–43, జనరల్–119) ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో 367 ఖాళీలు (ఎస్సీ–61, ఎస్టీ–28, ఓబీసీ–84, ఈడబ్ల్యూఎస్–35, జనరల్–159) ఉన్నాయి. మిగతా 2లో...

## సీఎం రేవంత్ రెడ్డి

### 50సార్లు ఢిల్లీ వెళ్లారు తెలంగాణ పాలిటిక్స్‌లో దుమ్ముదుమారం



**హైదరాబాద్:** సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు గుప్పించారు. ఎక్స్‌లో ఒకటి నుంచి 50 వరకు అంకెలు వేసి.. ఇవి కేవలం సంఖ్యలు కావు సీఎం రేవంత్ ఢిల్లీ టూర్ల వివరాలు అని చెప్పుకొచ్చారు. ఢిల్లీ పర్యటనల్లో రేవంత్‌రెడ్డి అర్ధశతకం సాధించారని ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనలతో తెలంగాణకు ఏం ప్రయోజనం చేకూరుతుందని ప్రశ్నించారు. 20 నెలల పదవీకాలంలో రేవంత్‌రెడ్డి 50 సార్లు ఢిల్లీకి వెళ్లారని.. తెలంగాణకు మాత్రం సాధించిందేమీ లేదన్నారు. తెలంగాణకు పాలించే ముఖ్యమంత్రి కావాలి.. కానీ.. ఢిల్లీ యాత్రలు చేసే టూరిస్టు సీఎం కాదని కేటీఆర్ విమర్శించారు. కేటీఆర్ ట్వీట్ తెలంగాణ రాజకీయాల్లో మరోసారి హీట్ పెంచుతోంది.ఇక.. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ టూర్లపై కేటీఆర్ మిగతా 2లో...

## తెలంగాణ యువత ప్రపంచ స్థాయిలో పోటీ పడాల్సిన అవసరం ఉంది

### హెచ్ఐసీసీ లో సీఎం రేవంత్ కీలక ప్రకటన



**హైదరాబాద్:** హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా జరిగిన "తెలంగాణ క్రీడా సదస్సు"లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యమైన ప్రకటన చేశారు. ఈ కార్యక్రమంలో 'తెలంగాణ స్పోర్ట్స్ పాలసీ 2025'ను అధికారికంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "తెలంగాణ యువత ప్రపంచ స్థాయిలో పోటీ పడాల్సిన అవసరం ఉంది. సరైన స్పోర్ట్స్ పాలసీ లేకపోవడం వల్లే యువత మాదకద్రవ్యాల వంటి వ్యసనాల్లో చిక్కుకుంటోంది" అని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకుందని సీఎం స్పష్టం చేశారు.స్పోర్ట్స్ పాలసీలో కీలక అంశాలు.ఈ స్పోర్ట్స్ పాలసీ పీపీపీ (పబ్లిక్–ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్) మోడల్‌లో రూపుదిద్దుకుందన్నారు. దేశ, రాష్ట్ర స్థాయిలో మెడల్స్ సాధించిన క్రీడాకారులు, స్పోర్ట్స్ యూనివర్సిటీలు నడిపిన అనుభవజ్ఞులు, కార్పొరేట్ రంగ నిపుణులతో కూడిన ప్రత్యేక తెలంగాణ స్పోర్ట్స్ బోర్డు ఏర్పాటు చేసినట్టు తెలిపారు."పాత మైదానాలు పెళ్లిళ్లకు వేదికలుగా మారిపోయిన దుస్థితికి ఇక ముగింపు ఉంటుంది. స్పష్టమైన యాక్షన్ ప్లాన్‌తో స్పోర్ట్స్ యూనివర్సిటీలు, మిగతా 2లో...

### ముందు వాటి గురించి తెలుసుకుంటే మంచిది

## ఏపీ మంత్రి లోకేష్‌కు పొన్నం కౌంటర్



**హైదరాబాద్:** బనకచర్ల అంశంపై ఆంధ్రప్రదేశ్ మంత్రి లోకేష్ చేసిన వ్యాఖ్యలకు తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ గట్టిగా కౌంటర్ ఇచ్చారు. నదీ జలాల వాడకం, మిగుల జలాలపై పూర్తి వివరాలు తెలుసుకొని మాట్లాడితే మంచిదని హితవు పలికారు. లోకేష్ చేసిన వ్యాఖ్యలు ప్రాంతీయ ఉద్రిక్తతలను పెంచే విధంగా ఉన్నాయని పొన్నం ప్రభాకర్ విమర్శించారు. 'బనకచర్ల కోసం వరద నీరు తీసుకుపోతే లోకేష్ ప్రాంతీ యతత్వం రెచ్చగొడుతున్నారని అంటున్నారు. నికర జలాలు, మిగులు జలాలు, వరద జలాల గురించి ఆయన ముందు తెలుసుకోవాలి' అని పొన్నం ప్రభాకర్ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ట్రిబ్యునల్స్ నిర్ణయం ప్రకారం.. తెలంగాణకు 967 టీఎంసీలు, ఆంధ్రప్రదేశ్‌కు 531 టీఎంసీలు కేటాయించారని గుర్తు చేశారు. ఆ వాటాలు పూర్తి చేసుకున్న తర్వాతే వరద జలాల గురించి మాట్లాడాలని ఆయన సూచించారు. ఇది తెలియకుండానే ఏపీ ప్రజలను మభ్యపెట్టి తప్పుడు సమాచారం ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. తెలంగాణకు రావాల్సిన నీటి వాటాను ఒక్క చుక్క కూడా వదిలి పెట్టబోమని ఆయన తేల్చి చెప్పారు. పొన్నం ప్రభాకర్ ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుపై గౌరవం వ్యక్తం చేస్తూనే.. నీటికి సంబంధించిన అంశాలపై ఇరు రాష్ట్రాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొల్పడం మంచిది కాదని హితవు పలికారు.రెచ్చగొట్టొద్దు లోకేష్ గారు.. అది మంచిది కాదు: మంత్రి పొన్నంవరద జలాలు సముద్రంలో కలవాలని ఎవరూ కోరుకోరని అన్నారు. నికర, మిగులు మిగతా 2లో...

### రాబోయే 20 ఏళ్లకు సరిపడా విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు

## రూపొందించాలి

### : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**కొల్లాపూర్ :** హైడల్ పవర్‌తో పాటు పంప్డ స్టోరేజ్‌తో పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేసి వినియోగంలోకి తీసుకు రావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఆదివారం జెన్ కో, ట్రాన్స్ కో అధికారులతో కొల్లాపూర్ నియోజకవర్గంలోని సోమశిల వద్ద సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇరవై మూడు పాయింట్స్ ను గుర్తించి వాటి మీద సమగ్రమైన రిపోర్ట్ ఇవ్వాలని సూచించారు. జూరాలనుంచి పులిచింతల వరకు కృష్ణా మీద ఉన్న హైడల్ పవర్ ప్రాజెక్టులను సమీక్షించి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అవసరం అయితే ప్రపంచ పేరుగాంచిన కన్సల్టెంట్ల సేవలను ఉపయోగించు కోవాలని ఆదేశించారు.సోలార్ ద్వారా పగలు జరిగే ఉత్పత్తిని స్టోరేజ్ చేసి రాత్రివేళ ఉపయోగానికి అవసరమైన సాంకేతికతను, దానికి అవసరమైన స్టోరేజ్ వ్యవస్థను రూపొందించి కోవాలన్నారు. రాబోయే తరాల సంక్షేమాన్ని మిగతా 2లో...

### కేసీఆర్, హరీష్‌రావు, ఈటలపై

## క్రిమినల్ చర్యలకు సూచన



**హైదరాబాద్:** కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌పై అధికారుల కమిటీ ఆదివారం అధ్యయనం చేసింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలు అధికారుల దృష్టికి వచ్చాయి. సమగ్ర వివరాలతో నివేదికను కేబినెట్ ముందు అధికారుల కమిటీ ఉంచను న్నారు. అధికారుల కమిటీ నివేదికపై (సోమవారం) తెలంగాణ కేబినెట్‌లో చర్చించనున్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు కేసీఆర్, హరీష్‌రావు, ఈటల రాజేందర్ పాత్రపై పీసీ మిగతా 2లో...

## ఈ నెల 5న ఢిల్లీలో

### ఈసీ కీలక భేటీ బీఆర్ఎస్ ప్రతినిధి బృందానికి ఆహ్వానం




**హైదరాబాద్:** బీఆర్ఎస్ పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం ఆహ్వా నం పంపింది. రాజకీయ పార్టీలతో ఎన్నికల సంఘం ఈ నెల 5న మధ్యాహ్నం 3 గంటలకు ఢిల్లీలోని నిర్వాచన్ సదన్‌లో కీలక సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశానికి హాజరు కావాలని బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి బృందానికి ఎన్నికల సంఘం కార్యదర్శి అశ్వనీ కుమార్ మోహల్ లేఖ పంపారు. అదే సమయంలో తెలంగాణ ముఖ్య ఎన్నికల అధికారి ద్వారా సైతం బీఆర్ఎస్ అధినేతకు సమాచారం అందించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలోని ఉన్నత స్థాయి బృందం ఢిల్లీకి వెళ్లనున్నది. ఈ బృందంతో పార్టీ సీనియర్ నేతలతో పాటు, ప్రస్తుత ఎంపీలు, మాజీ ఎంపీలు సభ్యులుగా ఉండనున్నారు.రాజ్యసభలో బీఆర్ఎస్ పక్షనేత కేఆర్ సురేశ్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీలు బోయినపల్లి వినోద్ కుమార్, బాల్క సుమన్, పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఈ బృందంలో సభ్యులు. సమా వేశంలో ప్రధానంగా ఎన్నికల సంస్కరణలు, వివిధ పార్టీలు సమర్పించిన వినతులు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ తదితర కీలక అంశాలపై చర్చించే అవకాశాలున్నాయి. పలు రాష్ట్రాల్లో కొనసాగుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. త్వరలోనే పలు రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగనున్నాయి. బిహార్‌తో పాటు పలు రాష్ట్రాల్లో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ డ్రైవ్‌పై పెద్ద ఎత్తున దుమారం రేగుతున్నది. ఈ క్రమంలోనే ఈసీ సమావేశం నిర్వహించనుండడం గమనార్హం. ప్రస్తుతం సర్ అంశంపై ప్రతిపక్షం కాంగ్రెస్ సహా విపక్షాలన్నీ లోక్‌సభ, రాజ్యసభను స్తంభింపజేస్తున్నాయి.

## ఆపరేషన్ సిందూర్‌తో భారత్

### యుద్ధ రంగంలో కొత్త చరిత్రను లిఖించింది- వెంకయ్యనాయుడు



**హైదరాబాద్:** గచ్చిబౌలిలోని వాయిస్ ఆఫ్ హైదరాబాద్ అకాడమిసియన్స్ ఆధ్వర్యంలో సెల్యూటింగ్ అవర్ హీరోస్ కార్యక్రమం నిర్వహించారు. ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొన్న త్రివిధ దళాలకు మద్దతుగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యుద్ధ రంగంలో ఆపరేషన్ సింధూర్‌తో మన ఆర్మీ కొత్త చరిత్రను లిఖించిందని ఆయన అన్నారు. అంతేకాకుండా శత్రుదేశమైన పాకిస్థాన్ భూభాగంలోకి వెళ్ళి మరీ ఉగ్రవాదులను మట్టుబెట్టి మన పౌరుషాన్ని చాటిచెప్పిందని ఆయన తెలిపారు. ఇండియాలో మళ్ళీ టెర్రరిస్ట్ చర్యలు ఉంటే.. అది యుద్ధంగానే పరిగణిస్తా మని భారత్ పాకిస్తాన్‌కు తేల్చి చెప్పిందని వివరించారు.తమ భూభాగంలోకి వచ్చే ధైర్యం ఎవరికి లేదని పాకిస్థాన్ ఇన్నాళ్లు అనుకునేది.. కానీ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ పాకిస్తాన్ లోపలికి చొచ్చుకు వెళ్లి.. వాళ్ల మిగతా 2లో...

## టాలీవుడ్‌లో షూటింగ్స్ బంద్



**హైదరాబాద్, ఆగస్ట్ 03:** తెలుగు ఫిలిం ఫెడరేషన్ ఆదివారం కీలక నిర్ణయం తీసుకుంది. రేపటి నుంచి అంటే.. సోమవారం నుంచి టాలీవుడ్‌లో షూటింగ్స్ నిలిపి వేయాలని నిర్ణయించింది. 30 శాతం మేర జీతాలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. గత కొంత కాలంగా టాలీవుడ్ కార్మిక సంఘాల ఫెడరేషన్‌కు తెలుగు ఫిలిం చాంబర్‌కు మధ్య జీతాల విషయంలో చర్చలు నడుస్తున్నాయి. మిగతా 2లో...

సోమవారం, ఆగష్టు 04, 2025 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 2

(మొదటి పేజీ తరువాయి)

## తెలంగాణ యువత ప్రపంచ స్థాయిలో



అకాడమీలు ఏర్పాటు చేస్తాం" అని ప్రకటించారు. ఇప్పటికే తెలంగాణ రైజింగ్ %-% 2047 విజన్ డాక్యుమెంట్ లోక్రీడల కోసం ప్రత్యేక అధ్యాయాన్ని చేర్చినట్లు చెప్పారు. హైద రాబాద్ పుట్టిన దిగ్గజ క్రీడాకారులు అజారుద్దీన్, రవితాం, వీవీఎస్ లక్ష్మణ్, సిరాజ్, నిఖత్ జరీన్, దీప్తి శర్మ వంటి వాళ్లను గుర్తుచేస్తూ వారి ప్రస్థానాన్ని ప్రేరణగా పేర్కొన్నారు. 2026లో జరిగే ఖేలో ఇండియా గేమ్స్‌ను తెలంగాణలో నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్టు సీఎం తెలిపారు. ఈ సదస్సులో మంత్రి వాకిటి శ్రీహరి, ఒలింపిక్ గోల్డ్ మెడలిస్ట్ అభినవ్ బింద్రా, రాష్ట్ర క్రీడల సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, శాట్ చైర్మన్ శివసేనా రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం పలు అంతర్జాతీయ క్రీడా సంస్థలతో ఎంవోయూలు కుదుర్చుకుంది.

## ఇండియా కూటమి కీలక భేటీ

తాను ప్రస్తావి స్తానన్నారు. బిహార్‌లో ప్రస్తుతం అధికారంలో ఉన్న వాళ్లనే తిరిగి గెలిపిం చేందుకు ఇప్పటికే ఏర్పాట్లు చేశారని ఫరూఖ్ అబ్దుల్లా వ్యాఖ్యాని ంచారు. తనకు కూడా రాహుల్ గాంధీ నుంచి పిలుపు వచ్చిందని, ఆగస్టు 7న జరిగే సమా వేశానికి హాజరవుతానని సీపీఐ నేత డీ రాజా చెప్పారు. సమావేశ ఎజెండా ఏమిటనేది ఇంకా తెలియదన్నారు. త్వరలోనే అన్ని విషయాలు తెలుస్తాయని పేర్కొన్నారు.

## రాబోయే 20 ఏళ్లకు సరిపడా

దృష్టిలో పెట్టుకుని పర్యావరణ హితమైన పవర్ ను ఉత్పత్తి చేసి అందించాలన్నారు.రాష్ట్రంలో ఏటేటా పెరుగు తున్న విద్యుత్తు డిమాండ్ ను దృష్టిలో పెట్టుకుని రాబోయే ఇరవై ఏళ్లకు సరిపడా విద్యుత్తు ఉత్ప త్తిని అందుకోవడానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని కోరారు. గ్రీన్ హైడ్రోజన్ , ఫ్లోటింగ్ సోలార్, రూఫ్ సోలార్ థర్మల్ పవర్ , పవన విద్యుత్తు, అణువిద్యుత్తు బ్యాటరీ స్టోరేజ్ ప్రత్యామ్నాయ విద్యుత్ వినియోగాన్ని ఎక్కువ మొత్తంలోఅభివృద్ధిచేసుకోవాలనిసూచించారు.

## టాలీవుడ్‌లో షూటింగ్స్ బంద్

ప్రతి మూడేళ్లకు ఒకసారి తమ జీతాలు పెంచాలని కార్మిక సంఘాల ఫెడరేషన్ డిమాండ్ చేస్తుంది. అయితే మూడేళ్ల దాటినా జీతాలు పెంచకపోవడం పట్ల కార్మికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు ఆ క్రమంలో ఇటీవల తెలుగు ఫిలిం చాంబర్ తో ఆయా సంఘాల ఫెడరేషన్ ప్రతినిధులు పలు దఫాలుగా చర్చలు సైతం జరిపారు. తాము 30 శాతం పెంచలేమని.. కేవలం 7 నుంచి 8 శాతం వరకు మాత్రమే పెంచగలమని వారికి ఫిలిం చాంబర్ ప్రతినిధులు క్లియర్ కట్‌గా స్పష్టం చేశారు. ఫిలిం చాంబర్ ప్రతినిధులు చేసిన ప్రతిపాదనలను కార్మిక సంఘాల ఫెడరేషన్ ఒప్పుకోలేదు. ఈ నేపథ్యంలో ఈరోజు తెలుగు ఫిలిం ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ హైదరాబాద్‌లో సమావేశమైంది. ఈ సమావేశానికి సినీ పరిశ్రమలోని 24 క్రాఫ్ట్‌లకు చెందిన కార్మిక సంఘాల నాయకులు హాజరయ్యారు.

## ఆపరేషన్ సిందూర్‌తో భారత్



ఎయిర్‌బెస్‌లను నాశనం చేసిందని ఆయన అన్నారు. మన సైనికులు, డిఫెన్స్ శాస్త్రవేత్తల వల్లే ఆపరేషన్ సింధూర్ సాధ్యం అయ్యిందని వెంకయ్య నాయుడు తెలి పారు. కేవలం మూడు దేశాలను తప్ప.. ప్రపం చంలోని అన్ని దేశాలను టెర్రరి జానికి వ్యతిరే కంగా భారత్ ఏకం చేసిందని ఆయన అన్నా రు.ఇండియా ఎకానమీ పడిపో తుందని కొంద రు అంటున్నారు. మన దేశ ఎకానమి పెరుగు తుందని వాళ్లకూ తెలిసి నప్పటికీ ఏదో మాట్లా డాలని ఇలా అంటున్నారు. వాళ్లకు కూడా త్వ రలోనే అర్థం అవుతుంది మనం ఎక్కడున్నామో అని ఆయన అన్నారు. త్వరలోనే భారత్ వరల్డ్ లార్జెస్ట్ ఎకానమీగా మారుతుందని ఆయన పేర్కొన్నారు.

## కేసీఆర్, హరీష్‌రావు, ఈటలపై



ఘోష్ కమిషన్ ఫోకస్ చేశారు. కేసీఆర్ నిర్ణయాలకు గుడ్డిగా ఆమోదం తెలిపి నట్లు కమిషన్ గుర్తించింది. సమగ్ర విశ్లేషణతో నివేదికను సీఎం రేవంత్‌రెడ్డికి అందజేశారు అధికారుల కమిటీ. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో భాగస్వామ్యమైన అందరి గురించి నివేదికలో పీసీ ఘోష్ కమిషన్ పేర్కొ న్నారు. కేసీఆర్, హరీష్‌రావు, ఈటల పాత్రపై బాధ్యులందరిపై క్రిమినల్ ప్రాసిక్యూషన్ చేయాలని పీసీ ఘోష్ కమిషన్ సూచించారు.

## ముందు వాటి గురించి తెలుసుకుంటే మంచిది

జలాలు ఉపయోగిం చుకున్న తర్వాత సముద్రంలో కలిసే నీటిని వాడుకోవడంలో మాకు అభ్యంతరం లేదన్నారు. కానీ, తెలంగాణకు రావాల్సిన నీటి వాటా పూర్తి కాకముందే వరద జలాల పేరుతో ప్రాంతీయ అసమానతలు రెచ్చగొట్టడం సరికాదని అన్నారు. తమ రాష్ట్ర ప్రయోజనాలు, రైతుల హక్కుల కోసం ఖచ్చితంగా మాట్లాడతామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఇక ఇదే అంశంపై మరో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. నకచర్ల ప్రాజెక్టును తాము వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. కృష్ణా, గోదావరి నదుల నీటి వాటాలు తేల్చిన తర్వాతే కొత్త ప్రాజెక్టుల గురించి చర్చ జరగాలని ఆయన అన్నారు. ఏపీ మంత్రుల ప్రకటనలను తాము పట్టించుకోమని తేల్చి చెప్పారు...

## సీఎం రేవంత్ రెడ్డి



కామెంట్స్‌కి తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్, బీజేపీ, టీడీపీ కలిసి తెలంగాణపై కుట్ర చేస్తున్నాయని సంచలన ఆరోపణలు చేశారు. 20 నెలల రేవంత్‌రెడ్డి పాలనతో తెలంగాణకు ఒరిగిందేమీ లేదన్నారు మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి. ఢిల్లీ టూర్లలో ఉన్న జోష్.. ఆరు గ్యారెంటీల అమలులో ఎందుకు లేకుండా పోతుందని ప్రశ్నించా రు. మరోవైపు తెలంగాణ అభివృద్ధి కోసమే సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ వెళ్తున్నారన్నారు కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్. కేంద్రాన్ని నిలదీస్తూ నిధులు తెచ్చేందుకు ముఖ్యమంత్రి ప్రయత్ని స్తున్నారని చెప్పారు.మొత్తంగా సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనలు తెలంగాణ పాలిటి క్స్‌లో హీట్ పెంచుతున్నాయి. రేవంత్ ఢిల్లీ టూర్లతో తెలంగాణకు జరిగే లాభం ఏం లేదని బీఆర్ఎస్ అంటుంటే.. ఆయన టూర్‌తోనే బనకచర్లకు బ్రేకులు పడ్డాయంటోంది కాంగ్రెస్..

# పెద్దపల్లి జిల్లా కేంద్రం లోని ఎంబి గార్డెన్ లో మంత్రి వివేక్ వెంకటస్వామి కి వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో సన్మాన సభ

**పెద్దపల్లి:** పెద్దపల్లి జిల్లా కేంద్రం లో కార్మిక,మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి కి ఘన స్వాగతం పలికిన పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు.ఒగ్గు డోలు,ఆదివాసి,డీజే పాటలతో టపాసులు పేల్చి ఘన స్వాగతం పలికిన పెద్దపల్లి ప్రజలు పెద్దపల్లి కామన్ నుంచి ఎంబి గార్డెన్ వరకు భారీ బైక్ ర్యాలీ.వివేక్ సర్ కామెంట్స్

నిరంతరం ప్రజలకు ఎలా సేవ చేయాలనేదే కాక తపన ఉండేది. అందుకే నిరుపేద ప్రజల గుండెల్లో గుడిసెల వెంకటస్వామిగా పేరు తెచ్చుకున్నారు.హైదరాబాద్ లో నిరుపేదలకు 70 వేల ఇండ్లు ఇచ్చిన ఘనత కాక వెంకటస్వామి ది.సింగరేణి సంస్థ %దీఖీ=×% లో కి వెళ్లినప్పుడు 400 కోట్ల రూపాయల ఇప్పించి సింగరేణి సంస్థ కాపాడిన ఘనత కాక ది సింగరేణి బ్రతికించి లక్ష ఉద్యోగాలు కాపాడాడు. దేశ వ్యాప్తంగా కార్మికులకు పెన్షన్ విధానాన్ని అమలు చేసింది కాక ఘనతే. కార్మికులు,బీద ప్రజల కోసమే ఆలోచించే వ్యక్తి కాక...ఆయన అడుగు జాడల్లో నడుస్తున్నాం.ఎంతో మంది నిరుపేదలకు కాక పౌండేషన్,విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సహాయ సహకారాలు అందించాం. తెలంగాణ ఉద్యమ సమయం లో నాకు మంత్రి పదవి ఇస్తా అఫర్ చేశారు కానీ నేను తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడాను 300 మంది ఆత్మ బలిదానాలు తో తెలంగాణ ఏర్పడింది.అమరులకు ఒక్కొకరికి లక్ష రూపాయలు ఇచ్చాం. పెద్దపల్లి లో నేను ఎంపీ గా ఉన్నపుడు 700 కోట్ల రూపాయలతో త్రాగు నీటి అవసరాలు తీర్చాం..రోడ్లు,డ్రైనేజ్ లు వేశాం.నేను ఎంపీ గా ఉన్నపుడు పెద్దపల్లి అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడ్డాను మూతపడ్డ రామగుండం RFCL నీ రీ ఓపెన్ చేయడం కోసం ఎంతో కృషి చేశాను..కేంద్రం తో కోట్లాడాను. మోదీ గాలి ఉన్నపుడు కూడా పెద్దపల్లి లో కాంగ్రెస్ గెలిచింది. మన పెద్దపల్లి చుట్టు ఉన్న పార్లమెంట్ పరిధిలో బిజెపి గెలిచింది. గడ్డం ఫ్యామిలో లో అవినీతి ఉండదు..ఆ ఆలోచన కూడా రాదు..మాకు సేవ చేయడమే లక్ష్యం.రేవంత్ రెడ్డి గారు నా పై నమ్మకం ఉంచి మైనింగ్ శాఖ ఇచ్చారు నేను వచ్చాక ఇసుక మాఫియా ను అణచివేశం ఇసుక దందా లు చేస్తే కేసులు పెట్టండి అని ఆదేశాలు ఇచ్చాను.ఎంపీ వంశీ పై కూడా బాధ్యత ఉంది..దాని కోసం నిరంతరం పని చేస్తాడు చేయాలి దేశం లోనే అత్యధికంగా ట్రైన్ హాల్టింగ్స్ ఇచ్చిన ఏకైక ఘనత మాకే దక్కుతుంది.రామగుండం,పెద్దపల్లి,మంచిర్యాల,బెల్లంపల్లి లో ప్రజలు కు అవసరం ఉన్న చోట రైల్వే హాల్టింగ్ ల కోసం కృషి చేశా.ప్రయాణికుల కష్టాలు తీరుస్తున్నాం.సింగరేణి రిటైర్డ్



కార్మికులకు పెన్షన్ పెంపు కోసం ఎంపీ వంశీ క్రిష్ణ పార్లమెంట్ లో కోట్లడారు పదవులు ముఖ్యం కాదు ప్రజలు ముఖ్యం వారి సంక్షేమం ముఖ్యం.కాక ఫ్యామిలీ అంటేనే సేవ చేసే ఫ్యామిలీ.మేము ఏమి చేస్తున్నామనేది ప్రజలకు తెలుసు.అందుకే మమ్మల్ని గెలిపించింది మీ అక్కున చేర్చుకుంటున్నారు.పెద్దపల్లి ప్రజలందరూ ఇంత ప్రేమ చూపెట్టినందుకు మీకు శిరస్సు వంచి నమస్కరిస్తున్న. నీ ఆశీర్వాదం ఎల్లవేళలా మాకు ఎప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను.

# 968 టీఎంసీల నీటి వాటా వినియోగించుకునెలా ప్రాజెక్టుల నిర్మాణం

**రాష్ట్ర నీటి పారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**తుమ్మిడి హెట్టి , ఇచ్చం పల్లి వద్ద బ్యారేజీ నిర్మాణం**

**పత్తిపాక రిజర్వాయర్ డిపిఆర్ తయారీకి కోటి 10 లక్షల మంజూరు**

**రామగుండం ఎత్తిపోతల పథకాన్ని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి ప్రారంభించిన మంత్రి ఉత్తమ్**





**పెద్దపల్లి జిల్లా :** గోదావరి నదిలో తెలంగాణ రాష్ట్రానికి ఉన్న 968 టీఎంసీల నీటి వాటా సంపూర్ణంగా వినియోగించు కునెలా ప్రాజెక్టుల నిర్మాణం చేస్తామని రాష్ట్ర నీటి పారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి





అన్నారు.ఆదివారం అంతర్గాం మండలంలోని గోలివాడ వద్ద రామగుండం ఎత్తిపోతల పథకాన్ని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర ఐటీ, పరిశ్రమ లు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుదిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహా హర కర వేణుగోపాల్ ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్యే లు మేడిపల్లి సత్యం, చింతకుంట విజయ రమణా రావు లతో కలిసి ప్రారంభించారు.అనంతరం అక్కడ అంబేద్కర్ చౌరస్తా లోని మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక శాసన సభ్యుల కృషి మేరకు రామగుండం ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం పూర్తి చేసిందని అన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేసేందుకు కోటీ పది లక్షల రూపాయలు మంజూరు చేశామని అన్నారు.రామగుండం ఎత్తిపోతల పథకం ద్వారా 75 కోట్లు ఖర్చు చేసి అంతర్గాం, ముర్మురు, బ్రాహ్మణ పల్లి ,ఎల్లంపల్లి సోమనపల్లి, మద్దిరాల , తొట్యాల పురం మొదల గు గ్రామాలకు, 17 ఎల్ ద్వారా కుక్కల గూడూరు, నిట్టూరు గ్రామాలకు మొత్తం 13 వేల పైగా ఎకరాలకు నీరు చేరుతుందని అన్నారు.ఆర్టీసీ బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయడంలో రవాణాశాఖ మంత్రి పూర్ణం ప్రభాకర్ కృషి ఎంత గానో ఉందని అన్నారు. స్వతంత్ర భారత దేశంలో మొదటిసారి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత సాధించడంలో మన ప్రభాకర్ కృషి చేశారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో ముఖ్యమంత్రి సైతం శ్రీధర్ బాబు గారి సలహాలు సూచనలు తీసుకుంటారని చెప్పారు.తెలంగాణ నీటి హక్కులను హరిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బనకచర్ల ప్రాజెక్టు నిర్మించాలని చూస్తుం దని, గోదావరి పేపర్ మేనేజ్మెంట్ బోర్డు నుంచి సి.డబ్ల్యూ.సి వరకు ఫిర్యాదు చేసి ఆ ప్రాజెక్టును అడ్డుకున్నామని మంత్రి తెలిపారు.ఏపీ పునర్విభజన చట్టం, నీటి హక్కులకు వ్యతిరేకంగా బనకచర్ల ప్రాజెక్టు నిర్మించాలని ఏపీ చూస్తుందని, దీనిని అన్ని వేదికలలో,న్యాయ పరంగా తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకిస్తుం దని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిన మంథని నియోజక వర్గం, పెద్దపల్లి జిల్లాకు ఒక ఎకరాకు నీరు ఆందించలేదని అన్నారు. సుప్రీంకోర్టు జస్టిస్ ఘోష్ అందించిన నివేదికను క్యాబినెట్ ముందు పెడ్తామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో గత ప్రభుత్వం లక్ష కోట్లు వృథా చేసిందని అన్నారు. తుమ్మడి హట్టి ప్రాజెక్టు 38 వేల కోట్లతో నిర్మించి ఉంటే నేడు గోదావరి పరివాహక ప్రాంతంలో కరువు ఉండేది కాదని అన్నారు.గత ప్రభుత్వం దోపిడి చేయడానికి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిందని తెలిపారు. 3 బ్యారేజీలు ఫౌండేషన్ బలహీనంగా ఉందని, అక్కడ నీరు నిల్వ చేస్తే 44 ఊర్లు , భద్రాచలం కొట్టుకొని పోతాయని ఎన్.డి.ఎస్.ఏ రిపోర్ట్ అందించిందని అన్నారు.3 బ్యారేజీల మరమ్మత్తు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. వ్యవసాయ శాఖ, నీటీ పారుదల ప్రాజెక్టు సమన్వయంతో 3 బ్యారేజీలు నిరూపయోగంగా ఉండగా గత సంవత్సరం రికార్డు స్థాయిలో 2 కోట్ల 81 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి జరిగిందని అన్నారు. గోదావరి నది పై తెలంగాణ ప్రాంతానికి కేటాయించిన 968 టిఎంసీల నీరు పూర్తి స్థాయిలో వినియోగిం చుకునేలా ప్రాజెక్టుల నిర్మాణం చేస్తామని అన్నారు. గోదావరి నది పరివాహక ప్రాంతంలో మంథని రామగుండం, పెద్దపల్లి ఉన్నాయని, ఇక్కడ సాగు నీరు ఆందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.తుమ్మిడిహెట్టి దగ్గర బ్యారేజి నిర్మాణం పునః ప్రారంభం చేసి పూర్తి చేస్తామని అన్నారు. ఇచ్చంపల్లి వద్ద కూడా మరో ప్రాజెక్టు నిర్మిస్తామని అన్నారు.గత ప్రభుత్వం 10 వేల కోట్ల ఖర్చు పెట్టి రేషన్ ద్వారా 2.82 కోట్ల దోడ్డు బియ్యం సరఫరా చేసేదని,ఆ బియ్యం 80 శాతం అక్రమాలకు, రీసైక్లింగ్ కు ఉపయోగపడేదని అన్నారు. ప్రస్తుతం దేశంలో ఎక్కడా లేని విధంగా 3 కోట్ల 17 లక్షల మంది నిరుపేదలకు 13 వేల కోట్ల ఖర్చు చేసి నెలకు 6 కిలోల సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం అర్హులైన అందరికీ రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని అన్నారు. 8 లక్షల 60 వేల నూతన రేషన్ కార్డుల జారీ చేశామని , రామగుండం ప్రాంతంలో అదనంగా 6500 నూతన రేషన్ కార్డులు మంజూరు చేశామని అన్నారు.దేశంలో ఎక్కడా కూడా 85 శాతం జనాభా కు సన్న బియ్యం రేషన్ ద్వారా సరఫరా చేస్తున్నామని అన్నారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు అందించేలా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రజలకు నాయకులు ఇచ్చిన హామీల అమలు మేరకు ఉమ్మడి జిల్లా మంత్రి వర్యులుగా తన వంతు కృషి చేస్తానని అన్నారు. రేషన్ కార్డులు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇండ్లు, అర్హులందరికీ పంపిణీ చేస్తామని అన్నారు.మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కోసం గతంలో ఉమ్మడి రాష్ట్రంలో లక్షాధికారుల చేయాలని లక్ష్యంతో పని చేశామని, నేడు మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నా మని అన్నారు. బండ్లవాగు ప్రాజెక్టు నిర్మాణం కోసం గతంలో అనేక ధర్నాలు చేశామని అన్నారు. ప్రస్తుతం గత ప్రభుత్వాల తప్పిదాలను సరి చేస్తున్నామని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు లో లక్ష కోట్ల రూపాయల ఖర్చు చేస్తే మన ప్రాంతంలో ఒక ఎకరా కు సాగు నీరు ఇవ్వలేదని విమర్శించారు. టెయిల్ ఎండ్ ప్రాంతాలకు సాగు నీరు స్థిరికరణ కోసం పత్తిపాక రిజర్వాయర్ ఎన్ని కోట్ల ఖర్చు చేసినా నిర్మిస్తామని, కోటిన్నర రూపాయల నిధులు మంజూరు చేసే సర్వే కు ఆదేశాలు జారీ చేశామని అన్నారు.పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం వల్ల 2 లక్షల 40 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ,10 వేల ఎకరాల నూతన ఆయకట్టు సృష్టించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ప్రస్తుతం రైతులు అధిక ఆదాయం సంపాదించాలనే లక్ష్యంతో ఆయిల్ పామ్ విస్తరణ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అన్నారు .రైతు ఆదాయ వనరులు పెంచే కార్యక్రమాన్ని ముందుకు తీసుకుని రావాలని అన్నారు. రామగుండం ప్రాంతంలో ఎన్టిపిసి, సింగరేణి, ఆర్.ఎఫ్.సి.ఎల్ , కేశారాం సిమెంట్ వంటి పరిశ్రమ లు ఉన్నాయని , ఇక్కడ ప్రైవేట్ పరిశ్రమల స్థాపన కోసం ప్రత్యేక పారిశ్రామిక వార్డు ఏర్పాటు చేస్తామని అన్నారు.ప్రస్తుతం స్థానికంగా అందుబాటులో ఉన్న సింగరేణి ప్రభుత్వ భూమి రెగ్యులరైజేషన్ చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మిస్తామని అన్నారు. లారీ యాజమాన్యులకు ఉన్న సమస్యల పరిష్కారానికి రిపోర్ట్ అందించాలని మంత్రి కలెక్టరుకు సూచించారు. రామగుండం ప్రాంతంలో 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి కృషి చేస్తామని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గోదావరి జలాలు సముద్రంలో కలుస్తున్నాయని, ప్రతి నీటి చుక్కను ఉత్తర తెలంగాణ ప్రాంతాలు వాడుకునేలా ప్రణాళికలు చేయాలని అన్నారు.రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభం సందర్భంగా రైతులకు శుభాకాంక్షలు తెలిపారు. రామగుండం ఎమ్మెల్యే కోరిక మేరకు స్థానిక బస్ స్టాండ్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని అన్నారు.పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం 17ఎల్, 27 ఎల్ ఆయకట్టు రైతులకు సాగు నీరు అందించే ప్రాజెక్టు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే యుద్ద ప్రాతిపదికన పనులు పూర్తి చేశామని, ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 20 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ సాధ్యం అవుతుందని అన్నారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ప్రజల చిరకాల వాంచ రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభం చాలా సంతోషంగా ఉందని అన్నారు. రామగుండం ప్రాంతంలో 800 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ నిర్మించాలని కోరారు. స్థానికంగా ధాన్యం నిల్వ చేసేందుకు అదనపు గోడౌన్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక పారిశ్రామిక వార్డు ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎం.డి. సివిల్ సప్లై చౌహాన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నన్నయ్య గౌడ్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు , తదితరులు పాల్గొన్నారు.

# ఎన్.హెచ్. ఆర్. సి కమిటీ సర్వ సభ్య సమావేశం

**ఆదిలాబాద్.:** జాతీయ మానవ హక్కుల కమిటీ (NHRC) రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ళ భద్రయ్య గారి ఆదేశాల మేరకు ఆదిలాబాద్ జిల్లా కమిటీ అత్యవసర సమావేశం ఉట్నూర్ లోనీ హెచ్ కే జి యన్ కన్వెన్షన్ హాల్ లో నిర్వహించడం జరిగిందనీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు రాహిల్ ఖాన్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రహీల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లా లోని ప్రతి మండల కమిటీలు త్వరితగా పూర్తి చెయ్యాలని, ప్రజల సమస్యల పై, అవినీతి అక్రమాల పై, ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అందే విధంగా , మానవ హక్కుల ఉల్లాంఘనాల మరియు భారత రాజ్యాంగ కల్పించిన హకుల సద్వినియోగం పై పని చెయ్యాలని ఆయన అన్నారు, సమస్యల పై దృష్టి సారించాలని జాతీయ మానవ హక్కుల కమిటీ గురించి వివరించి జిల్లాలో ఏర్పాటు చేసే సభకు ఏర్పాట్ల ప్రక్రియ మొదలైందని అన్నారు.అనంతరం ఉపాధ్యక్షులు మొహమ్మద్ ముజీబ్ మాట్లాడుతూ రాబోయె రోజుల్లో ప్రజా సమస్య పై రాజీ లేని పోరాటం చేసే దిశగా ఎదగాలని అన్నారు, సమస్యల పై ప్రజలకు ప్రభుత్వానికి వరదిగా పని చెయ్యాలని ఆయన ఈ సమావెశంలో సూచించారు.ఈ సమావేశం జిల్లాప్రధాన కార్యదర్శి మారప గంగారం, జిల్లా సంయుక్త కార్యదర్శి సి హెచ్ నేతాజీ, జిల్లా ప్రచార కార్యదర్శి అతుల్ కుమార్, జై భారత్ జిల్లా అధ్యక్షులు పెందుర్ దీపక్, మండల సభ్యులు జంగు,హెచ్ కే మారు,మడవి నాగోరావ్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కోర్టు గవర్నమెంట్ ప్లీడర్ బొట్ల సుధాకర్ ను సన్మానించిన దళిత నాయకులు..



**భూపాల పల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 03(పీపుల్స్ న్యూస్):**ఇటీవల భూపాలపల్లి జిల్లా కోర్టు గవర్నమెంట్ ప్లీడర్ గా నియమించబడిన బొట్ల సుధాకర్ ని ఆయన స్వగృహం రేగొండ నందు దళిత సంఘాల నాయకులు ఘనంగా శాలువాతో సన్మానించినారు. అనంతరం వారు మాట్లాడుతూ దళిత జాతిలో పుట్టిన బొట్ల సుధాకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు గవర్నమెంట్ ప్లీడర్ గా నియమించబడటం హర్షించదగిన విషయం అని,బడుగు బలహీన వర్గాలకు న్యాయం అందించే విషయంలో ముందు వరసలో ఉంటూ,భవిష్యత్తులో మరెన్నో పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ, అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ కన్వీనర్ ఆరకొండ రాజయ్య, నాయకులు మైస రమేష్ మాదిగ నాయకులు శ్రీపతి దినేష్, గజ్జల రామకృష్ణ, మోరే రఘు, మునగాల అంకుశం, మైస బాలయ్య తదితరులు పాల్గొన్నారు

# జీరో దందా షూరూ.. అక్రమంగా ఇసుక తరలింపు




**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 03 ( పీపుల్స్ న్యూస్)** :ఏటూరునాగారం అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా అర్ధరాత్రి సమయంలో ఇసుకను తరలిస్తున్న డీసీ ఏం వాహనాన్ని ఏటూరునాగారం పోలీసులు పట్టుకున్నారు. మండల కేంద్రానికి చెందిన కొంత మంది వ్యక్తులు గత కొంతకాలంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక తరలిస్తున్నామనే సాకుతో మండల కేంద్రంలోని జంపన్నవాగు నుండి ఇసుకను తరలిస్తున్నారు. ఈ ఇసుకను వేరోక ప్రదేశంలో రహస్యంగా డంప్ చేసి అక్కడి నుండి అర్ధరాత్రి సమయంలో అధికారులు, స్థానిక ప్రజల కళ్లు కప్పి అక్రమంగా పట్టణాలకు తరలిస్తూ సోమ్ము చేసుకుంటున్నట్లు అధికారులకు సమాచారం అందినట్లు తెలుస్తుంది. అయితే ఆదివారం తెల్లవారుజామున 3 గంటలకు ఇదే తరహాలో ఇసుక తరలిస్తున్నారనే నమ్మదగిన సమాచారంతో ఏటూరునాగారం ఎస్సై రాజ్‌కూమార్ ఆధ్వర్యంలో ఆకస్మీక తనికీలు నిర్వహించి, అక్రమంగా ఇసుకను తరలిస్తున్న డీసీఏం వాహనాన్ని పట్టుకుని ఏటూరునాగారం పోలిస్ స్టేషన్‌కు తరలించారు. ఈ అక్రమ ఇసుక రవాణాకు సంభందించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మావోయిస్టు వారోత్సవాలలో భాగంగా ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలో వాహన తనిఖీలు





**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 03 ( పీపుల్స్ న్యూస్):**జులై 28 నుంచి ఆగస్టు 3 వరకు మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలోని జగ్గన్నపేట శివారు ప్రాంతంలో ములుగు పీస్ సిబ్బందితో ఎస్సై మహేష్ విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు.మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన, ఏజెన్సీలో తమ ఉనికిని కాపాడుకునేందుకు మావోయిస్టులు ఏదో ఒక ప్రాంతంలో,దుశ్చర్యలు కు పాల్పడే అవకాశం ఉందని ముందస్తుగా మరింత అప్రమత్తం అయ్యారు.ఈ సందర్భంగా వచ్చే పోయే వాహనాల ను తనిఖీలు నిర్వహించి అపరిచిత వ్యక్తుల సమాచారాన్ని రాబట్టారు. ఈ కార్యక్రమంలో సివిల్ పోలీసులు, టి జి ఎస్ పి సిబ్బంది పాల్గోన్నారు

# పశువుల బొలెరో వాహనం తనిఖీ

**ఎస్సై సిహెచ్ వెంకటేశ్వరరావు**






**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 03 ( పీపుల్స్ న్యూస్):**అధికారుల ఉత్తర్వుల మేరకు ఉదయం 5 గంటల సమయంలో ములుగు బస్ స్టాండ్ వద్ద వాహన తనిఖీలు చేయుచుండగా TS25T 7342 నెంబర్ గల బొలెరో గూడ్స్ వెహికల్ లో 5ఆవులు 3 ఎద్దులు 1 బర్రె మొత్తం 8 పశువులు బంధించి ఉన్నాయి ఇట్టి వెహికల్ లో గల డ్రైవర్ పశువులను తరలిస్తున్న వ్యక్తి తో సహా ఇద్దరు వ్యక్తులు ఉన్నారు అట్టి పశువులను గోశాలకు తరలించడం జరిగింది. పశువులను నిర్బంధంగా తరలిస్తున్న అట్టి ఇద్దరు వ్యక్తులపై చట్ట ప్రకారం కేసు నమోదు చేయడం జరిగింది. పై వాహన తనిఖీలలో ములుగు ఎస్ హెచ్ ఓ సిహెచ్ వెంకటేశ్వరరావు సిబ్బంది పాల్గొనడం జరిగింది

# వైభవంగా అభయాంజనేయ స్వామి ఆలయ తృతీయ వార్షిక మహోత్సవం

**ఫోటోరైటప్: 03 క్యూపీఆర్ 02లో....స్వామి వారికి పూజలు చేసిన బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 03, (పీపుల్స్ న్యూస్ ) :** చింతల్ డివిజన్ శ్రీసాయి నగర్‌లో అభయాంజనేయ స్వామి ఆలయ తృతీయ వార్షిక మహోత్సవం ఆదివారం అంగరంగా వైభవంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ కోరిన కోర్కెలు నెరవేరుస్తూ అభయాన్నిచ్చే దైవం ఆంజనేయ స్వామి అని, అంజనీ పుత్రుడి దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీసాయి నగర్ కాలనీ వాసులు కర్నెకంటి లక్ష్మణ్, కర్నెకంటి మల్లేష్, కళ్యాణ్ రావు పాటిల్, చిరంజీవి, బాలాజీ, సుబ్రమణ్యం, రమేష్ రెడ్డి, నాయకులు బసవ రాజు, కెపి.వెంకటేష్, శేఖర్ రావు, వరప్రసాద్, దేగ రాము, సాంబయ్య, మురళీ, శ్రీనివాస్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, సామ్రాట్, పంగ రాజు, మెహరున్నిసా బేగం తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు, జరిమాన తప్పదు

**ప్రమాదాల నివారణే లక్ష్యంగా ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు.**
**తరచుగా డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ రద్దుకు సిపార్సు.**
**జులై మాసంలో 456 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు - నిందితులకు శిక్ష విధించడంపై స్పెషల్ ఫోకస్**
**గడిచిన వారంలో (27 జూలై నుండి ఆగస్టు 2 వరకు) మద్యం సేవించి పట్టుబడిన వారిలో 17 మందికి 2 రోజుల జైలు శిక్షతో పాటు 2వేల రూపాయల జరిమానా**
**ములుగు జిల్లా ఎస్పీ శబరిష్.పి ఐపిఎస్.**



**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 03 ( పీపుల్స్ న్యూస్):**మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి జరిమానా జైలు శిక్ష తప్పవని ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి ఐపిఎస్ హెచ్చరించారు. ములుగు జిల్లా వ్యాప్తంగా గత నెల(జూలై)లో 456 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు తెలియచేశారు. ఇకపై కేసులు నమోదు చేయడం తో పాటు నిందితులకు శిక్ష విధించడంపై కూడా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలియచేశారు . గడిచిన వారంలో వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలలో మద్యం సేవించి వాహానాలు నడుపుతూ పట్టుబడిన 17 మంది మందుబాబులకు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించి కోర్ట్ ద్వారా అట్టి 17 మందికి 2 రోజుల జైలు శిక్షతో పాటు 2వేల రూపాయల జరిమానాలు విధించడం జరిగింది అని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణం అయితే అట్టి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని,జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని,తరచు డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని ఆ యొక్క లైసెన్స్ రద్దుకు సంబంధిత రవాణా శాఖ అధికారులకు సిఫారస్సు చేయడం జరుగుతుందన్నారు.

తాగి వాహనాలు నడపవద్దని తద్వారా జరిగే ప్రమాదాలను, కుటుంబ ఆర్థిక పరిస్థితులు చితికిపోయే అంశాలపై పోలీస్ శాఖ వారు కౌన్సిలింగ్ ద్వారా వివరించడం, పట్టుబడిన వారిని వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తూ కోర్టులో హాజరు చేయడం జరుగుతుంది అని అన్నారు. మద్యం సేవించి మొదటిసారి పట్టుబడిన, రెండవసారి పట్టుబడిన వారు సేవించిన మద్యం మోతాదులను బట్టి తప్పనిసరిగా శిక్షలు విధించబడతాయి అని తెలియజేశారు.రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించడంతో పాటు, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారి తల్లిదండ్రులు, వాహన యజమానులు బాధ్యులు అవుతారని హెచ్చరించారు. ట్రాఫిక్ నియంత్రణపైన, మద్యం తాగి వాహనాలు నడిపేవారిపైన కఠినంగా వ్యవహరించడమే కాకుండా వారికి నిరంతరం కౌన్సిలింగ్‌లు ఇవ్వడం, సూచనలు చేయడం జరుగుతుందన్నారు. అంతే కాక పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లి విద్యార్థులతో మమేకమై పాటించాల్సిన నియమాలు వివరించడం వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ పోలీస్ వారికి సహకరించాలని కోరారు.

# బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా స్నేహితుల దినోత్సవం

**-స్నేహానికి అంతరాలు ఉండవు.**
**కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫేసర్ రామచంద్రం.**
**-సమాజ సేవకులకు అవార్డుల ప్రదానం.**
**బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఫౌండర్ అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్.**








**హనుమకొండ జిల్లా ప్రతినిధి ఆగస్టు 03 ( పీపుల్స్ న్యూస్):** అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం సందర్భంగా బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సేవ చేసిన వారికి అవార్డుల ప్రధానోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. హనుమకొండ గోపాలపూర్ లోని వెలాసిటీ జూనియర్ కాలేజీ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేయూ రిజిస్ట్రార్ ప్రొఫేసర్ రామచంద్రం పాల్గొన్నారు. అనంతరం బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ రామచంద్రం వివిధ రంగాల్లో సేవ చేసి బెస్ట్ ఫ్రెండ్ ఫౌండేషన్ అవార్డు పొందినవారికి అవార్డు లు ప్రధానం చేశారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్థిక, సామాజిక అంతరాలు లేనిది స్నేహం అని చిన్నతనంలో తన చదువుకునే రోజుల్లో సైతం స్నేహితుల ఆర్థిక సాయంతోనే ఉన్నత విద్య ప్రవేశం పొందినట్లుగా గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ చేసిన కార్యక్రమాలు బాగున్నాయని కొనియాడారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ స్నేహం అంటేనే పరస్పర సహకారమని, పరోపకారం ఉద్దేశంతోనే బెస్ట్ ఫ్రెండ్ ఫౌండేషన్ స్థాపించినట్లుగా చెప్పారు. కొంతమందితో ప్రారంభమైన బెస్ట్ ఫ్రెండ్ ఫౌండేషన్ వేలాదిగా విస్తరించడం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవార్డులు ప్రధానోత్సవం చేసే స్థాయికి ఎదగడం సంతోషంగా ఉందని అన్నారు. వెలాసిటీ కళాశాల చైర్మన్ కొండల్ రెడ్డి, కొండ్రెడ్డి మల్లారెడ్డి మాట్లాడుతూ..సేవ చేయాలనే ఉద్దేశంతో బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ స్థాపించడం అభినందనీయమని అన్నారు. ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు చేయాలని అన్నారు . ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు దేవేందర్'ని అభినందించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో సమాజ సేవ చేసిన వారికి బెస్ట్ ఫ్రెండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి, సత్కరించారు.కార్యక్రమంలో బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఫౌండర్స్ పంతంగి భాస్కర్, వెలాసిటీ కరస్పాండెంట్ పొన్నం రాజు, బోనాల రమేష్, వి మధు, తాళ్ళ రవీందర్, పులి రంజిత్ గౌడ్, రాచమల్ల రాజేందర్, గోళ్ల నరేందర్, లోకుల రఘుపతి, ఏం పద్మ, టి.రజనీ, నళిని ప్రియ, వెలంగిని, సోమ నరసయ్య, శ్రీధర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, పులిపాక హరికృష్ణ, రాజు, అచ్చునూరి కిషన్, దుండిగల్ యాదగిరి,బోడ రంజిత్, ప్రభాకర్,గోనెల విజయేందర్, రాజకుమార్, నటరాజ్, నరేష్, వినోద్, రవి, చరణ్, రవికుమార్, సతీష్, మహమ్మద్ రజాక్, తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత

**బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**
**ఫోటోరైటప్: 03 క్యూపీఆర్ 03లో.... ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ను కలిసిన బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల నూతన సంక్షేమ సంఘం సభ్యులు**



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 03, (పీపుల్స్ న్యూస్ ) :** డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద మౌలిక వసతుల కల్పనకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించామని బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల నూతన సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద రేషన్ షాప్, అంగన్ వాడి సెంటర్ ఏర్పాటు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ నగరంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించామన్నారు. సమస్యలు లేని సముదాయంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అభివృద్ధి చేస్తామన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద రానున్న రోజుల్లో కూడా అన్ని రకాల వసతులను కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బాచుపల్లి 5వ బ్లాక్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఫర్జానా సలీమ్,4వ బ్లాక్ ప్రెసిడెంట్ వెంకట్ రావు, 2వ బ్లాక్ ప్రెసిడెంట్ లజరాస్, జనరల్ సెక్రటరీస్ రమేష్, షైక్ రఫీ, రాజు, ట్రెజరర్ సలీమ్, చిచ్చా, కృష?, వైస్ ప్రెసిడెంట్ గంట రాము, ప్రభాకర్, నాగరాజు, సూరిబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ హానీఫ్ భాయ్, నర్సింగ రావు, జాయింట్ సెక్రటరీ పఠాన్ బషీర్ బాషా, డి.రవి, గంగ, తాబాస్మా, యోగి బాబు, ఆర్గనైజర్స్, అనిల్, ఫిరోజ్, ఖాదిర్, హైమద్, వెంకట రమణ,రవి, వినయ్, సలహాదారులు ఎస్.కృష?, తయ్యాబ్ భాయ్, నర్సింహా గౌడ్, సర్దార్ భాయ్, జంగిర్ భి తదితరులు పాల్గొన్నారు.

# కొంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

**బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**
**ఫోటోరైటప్: 03 క్యూపీఆర్ 01లో.... కాలనీ లో మొక్కను నాటిన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 03, (పీపుల్స్ న్యూస్ ) :** కొంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి సినీ ప్లానెట్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన "శ్వేతా శుభం అపార్ట్మెంట్స్" ముఖద్వారం ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరై ప్రారంభించారు. ఈ సందరరేగా కార్యక్రమం శుభసూచకంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా మొక్కను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పనలో భాగంగా కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని కాలనీలలో భూగర్భడ్రైనేజీ, రోడ్డు, తాగునీటి సదుపాయాలను కల్పించామని అన్నారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న కొంపల్లి మున్సిపాలిటీలో ప్రణాళికబద్దంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, శ్వేతా శుభం సొసైటీ చైర్మన్ సృజన్ రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుమన్ గార్లపాటి, కోశాధికారి శివారెడ్డి , డైరెక్టర్లు, అపార్ట్మెంట్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కుచిపూడి నాట్యకళలో ప్రతిభను చాటిన గురువు కుమారి ప్రణవి తూమాటి శిష్యులకు ఘన సన్మానం

**కూకట్ పల్లి, ఆగస్టు 03, (పీపుల్స్ న్యూస్ ) :** కుచిపూడి నాట్యకళలో తన అపార ప్రతిభను చాటిన గురువు కుమారి ప్రణవి తూమాటి శిష్యులను ఆదివారం వేకానంద నగర్ అయ్యప్ప స్వామి దేవాలయ ఆవరణలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఘనంగా సత్కరించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ కుచిపూడి నాట్యకళలో తన అపార ప్రతిభను చాటుతూ, కేరళ రాష్ట్రంలోని కాలికట్‌లో నిర్వహించిన అఖిల భారత నృత్య పోటీలో బహుమతులు గెలుచుకున్న గురువు కుమారి ప్రణవి తూమాటి రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారన్నారు. ఈ వేడుకలో ఆమెకు శాస్త్రీయ నృత్యకళ సమ్మాన్ పురస్కారం లభించడమే కాకుండా, ఆమెను ఈ ఉత్సవం మొత్తంలో అత్యుత్తమంగా నిలిచిన టాప్ షార్క్ 3 లో ఒకరిగా కూడా ఎంపిక చేశారన్నారు. ఆమె శిష్యులు సీనియర్ విభాగంలో హర్షిత -- 2వ బహుమతి, జూనియర్ విభాగంలో శ్రీ విద్య -- 2వ బహుమతి, హిమవర్షిత -- 2వ బహుమతి, సబ్ జూనియర్ విభాగం 1వ బహుమతి విజేత, సహస్ర, సబ్ జూనియర్ విభాగం లో ప్రదీక్ష - 2వ బహుమతి సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇంచార్జ్ సుదర్శన్, ప్రధాన అర్చకులు యోగేశ్వర శర్మ ,నరేష్ శర్మ , రాజా , కేశవ శర్మ ఇతర విద్యార్థులు , తల్లిదండ్రులు తదితరులు, పాల్గొన్నారు.



## నా ఉద్యమ ప్రస్థానానికి సంబంధించి వారికి ఉన్న జ్ఞానానికి నా జోహార్లు : ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి



**హైదరాబాద్ :** నా ఉద్యమ ప్రస్థానానికి సంబంధించి వారికి ఉన్న జ్ఞానానికి నా జోహార్లు అని సూర్యాపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్‌కు బద్ధ శత్రువులుగా ఉన్న వాళ్ళు, బీఆర్ఎస్ పార్టీని ఖతం చేయాలని చూస్తున్న రేవంత్ రెడ్డి, రాధాకృష్ణ ఏం మాట్లాడుతున్నారో వారు అదే మాట్లాడుతున్నారు అని జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. కవిత ఉపయోగించిన పదాలను రేవంత్ రెడ్డి, రాధాకృష్ణ ఉపయోగించారు. వాళ్ళు ఉపయోగించిన పదాలను కవిత వల్లెవేస్తున్నారు. నల్గొండ జిల్లాలో 25 ఏళ్లల్లో జరిగిన ఉద్యమాలకు, గెలుపుకు నేను భాద్యత అయితే ఓటమికి నేను భాద్యుడను. పార్టీ అంతిమంగా ఫైనల్. వ్యక్తులుగా ఏదో చేస్తామని అంటే వారి భ్రమ. కొంతమంది ఏదో చేస్తామని ఊహించుకుంటున్నారు అని జగదీశ్ రెడ్డి తెలిపారు. నేను పార్టీకి సైనికుడిని. నేను కేసీఆర్‌ను ఈ మధ్య కాలంలో 50సార్లు కలిశాను. వారి గురించి చర్చ రాలేదని నేను చెప్పాను. వారి గురించి మాట్లాడటం వృధా అని చెప్పాను అంతే. కేసీఆర్‌తో బనకచర్ల, వ్యవసాయ రంగానికి సంబంధించిన అంశంపైనే చర్చించాము. కేసీఆర్ లేకపోతే ఎవరం లేము. అందులో ఎలాంటి సందేహం లేదు. నేను చావుతప్పి కన్నులొట్టబోయినట్లు గెలిచిన.. కానీ కొంతమంది గెలవలేదు కదా. కవితపై తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలు నా దృష్టికి రాలేదు. నేను చూడలేదు నేను చూసిఉంటే స్పందించేవాడిని అని జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు.

## మహాత్మ బసవేశ్వరుడి బోధనలు అనుసరణీయం

### మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్





**పటాన్ చెరువు, ఆగస్టు 03, (పీపుల్స్ న్యూస్ ) :** మహాత్మ బసవేశ్వరుడి బోధనలు అనుసరణీయమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం పటాన్ చెరు వీరశైవ లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో విశ్వశాంతి కోసం పటాన్ చెరు ఉమామహేశ్వర దేవాలయం నుంచి బొంతపల్లి వీరభద్రస్వామి దేవాలయానికి నిర్వహిస్తున్న పాదయాత్రకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా విశ్వశాంతికి వీరశైవ లింగాయత్ లు గత 18 సంవత్సరాలుగా పాదయాత్రను చేపట్టడం అభినందనీయమన్నారు. ఆ మహాత్ముడు చూపిన సన్మార్గంలో వీరశైవులు పయనిస్తూ లోక కళ్యాణం కోసం చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. సమాజంలో కుల, వర?, లింగ వివక్షతను వ్యతిరేకించి సమ సమాజం కోసం పోరాడిన అభ్యుదయ వాది మహాత్మా బసవేశ్వరునీ అడుగుజాడలలో నడుస్తూ ఆయన బోధించిన ప్రవచనాలను పాటిస్తూ వీరశైవ లింగాయత్ లు సమ సమాజ స్థాపనకు కృషి చేస్తున్నారని కొనియాడారు. సమాజ హితం కోసం పాటుపడే వీర శైవ లింగాయత్ లకు సంపూర? సహకారం అందిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ వీరశైవ లింగాయత్ ల అభివృద్ధి కోసం పనిచేస్తుందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే లింగాయత్ లను ఓసీ నుంచి బీసీ లకు మార్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. భవిష్యత్తులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో లింగాయత్ ల అభ్యున్నతికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లింగాయత్ సమాజ్ నాయకులు,పటాన్చెరువు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, ఐఎన్టీయూసి జిల్లా ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, నాయకులు జలిగారి ఎట్టయ్య, పట్లోళ్ల ఆదిత్య రెడ్డి, రవి, దేవరాజ్, సాయి, అశోక్, ప్రవీణ్, అనిల్, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## కాళేశ్వరం కమిషన్ నివేదికపై కీలక భేటీ ఎందుకంటే



**హైదరాబాద్, ఆగస్ట్ 03:** కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో అవకతకలపై జస్టిస్ పీసీ ఘోష్ అందించిన నివేదికపై తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధ్యక్షతన ఆదివారం సచివాలయంలో సమావేశమైంది. ఈ సమావేశానికి ముగ్గురు ఉన్నతాధికారుల కమిటీ హాజరైంది. తెలంగాణ కేబినెట్‌కు అందించాల్సిన కాళేశ్వరం నివేదికపై ఈ కమిటీ చర్చిస్తుంది. సోమవారం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన హైదరాబాద్‌లోని సచివాలయంలో కేబినెట్ సమావేశం కానుంది. ఈ సమావేశంలో కాళేశ్వరంపై ఈ కమిటీ అందించే నివేదికపై చర్చించనున్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం, సుందిళ్ల, మేడిగడ్డ బ్యారేజీలను నిర్మించారు. అయితే 2023 అక్టోబర్‌లో మేడిగడ్డ బ్యారేజీలోని పిల్లర్లు కుంగాయి. ఇంతలో అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం ఏర్పాటైంది. అనంతరం ఈ ప్రాజెక్ట్‌లో చోటు చేసుకున్న అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.దాదాపు 15 నెలల పాటు ఈ కమిషన్ విచారించింది. చివరకు జులై 31వ తేదీన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. తన నివేదికను నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు అందజేసింది. ఆగస్టు 1వ తేదీన పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు ఈ నివేదికను సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. ఈ నివేదికపై ముగ్గురు అధికారులతో ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అందులోభాగంగా ఈ కమిటీ ఈరోజు.. అంటే ఆదివారం సమావేశమైంది. ఈ కమిటీ ఇచ్చే నివేదికపై రేపు.. అంటే సోమవారం కేబినెట్ భేటీలో ఈ అంశంపై ఒక నిర్ణయం తీసుకునే అవకాశముందని తెలుస్తుంది.

## అందుకే పాదయాత్ర చేస్తున్నాం మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు



**నిజామాబాద్:** స్థానికల సంస్థల ఎన్నికలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సర్వే ఆధారంగా స్థానిక ఎన్నికల్లో గెలిచే వారికే సీట్లు ఇస్తామని స్పష్టం చేశారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు పదవులు ఇస్తామని ఉద్ఘాటించారు. కొత్త వారు వచ్చినా పాత నేతలకు పార్టీలో ప్రాధాన్యం ఉంటుందని చెప్పుకొచ్చారు. కార్యకర్తలను కాపాడు కునే బాధ్యత తమదని హామీ ఇచ్చారు. (ఆదివారం) నిజామా బాద్‌లో కాంగ్రెస్ ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ పాల్గొని మాట్లాడార.పాలనలో మహిళా సాధికారతకు ప్రాధాన్యం ఇస్తున్నామని మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు. బోధన్ షుగర్ ఫ్యాక్టరీపై అధ్యయనం జరుగుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆదేశాలతోనే పాదయాత్ర ఉంటుందని క్లారిటీ ఇచ్చారు. ఈ పాదయాత్రపై కొన్ని మీడియా సంస్థలు తప్పుడు రాతలు రాస్తున్నాయని మండిపడ్డారు. ప్రజలకు చేరువయ్యేందుకే పాదయాత్రలు చేస్తున్నామని ఉద్ఘాటించారు మహేష్ కుమార్ గౌడ్.మాజీ సీఎం కేసీఆర్ అప్పులు చేసి ఫామ్ హౌస్‌కు పరిమితమయ్యారని మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. బీఆర్ఎస్‌వి కుల రాజకీయాలని ఆక్షేపించారు. బనకచర్ల ప్రాజెక్టుపై మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు అబద్ధాలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నేతలు సోషల్ మీడియా ద్వారా ఎల్లో జర్నలిజం నడిపిస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్సీ కవిత ఏ పార్టీలో ఉన్నారో చెప్పాలని ప్రశ్నించారు. అధికారంలో ఉండగా ఏనాడైనా బీసీల గురించి కవిత మాట్లాడారా అని మహేష్ కుమార్ గౌడ్ నిలదీశారు.

## కర్షకుల కన్నెర్ర జాతీయ రహదారిపై కొడంగల్ భూ నిర్వాసితుల రాస్తారోకో



**నారాయణపేట :** కొడంగల్ ఎత్తిపోతల పథకం నిర్మాణంలో భాగ ంగా భూములు కోల్పోతున్న రైతులు ఆదివారం జాతీయ రహ దారిపై రాస్తారోకో చేశారు. భూములకు బేసిక్ ధర నిర్ణయి ంచేందుకు కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ కాట్రే పల్లి, ఎర్నాగానిపల్లి, కాచ్‌వార్ గ్రామాల రైతులు జాతీయ రహ దారిపై రాస్తారోకో నిర్వహించారు.ప్రభుత్వం తగిన నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ మక్తల్, ఊట్కూర్ మండల కేంద్రాల్లో రైతులు ప్రధాన రహదారులపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రైతుల నిరసనలో అఖిలపక్ష పార్టీల నాయకులు పాల్గొన్నారు. లగచర్ల రైతులకు ఇస్తున్న పరిహారమే నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల భూ నిర్వాసితులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గమైన కొడంగల్‌కు సాగునీరు అందించాలనే లక్ష్యంతో కాట్రేపల్లి నుంచి నారాయణపేట జిల్లాలోని కాన్కుర్తి గ్రామం వరకు ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టారని, ఎత్తిపోతల వల్ల భూముల కోల్పోతున్న రైతులకు, మార్కెట్ విలువ ప్రకారం పరిహారం చెల్లించిన తర్వాతనే, భూ సేకరణ చేపట్టాలని కోరారు.రైతుల ఇబ్బందులను పట్టించుకోకుండా, రైతులకు తెలియకుండానే రైతుల పొలాల్లోకి వచ్చి సర్వేలు చేయడం, రైతుల వద్ద అవార్డు కాపీలపై బలవంతంగా సంతకాలు చేయాలని ఇబ్బందులకు గురి చేయడం దారుణమని ఆరోపించారు. భూముల కోల్పోయే రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారంగా న్యాయమైన పరిహారం వస్తే తప్ప, భూములు ఇవ్వబోమని స్పష్టం చేశారు. రాస్తారోకో వల్ల ఇరువైపుల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.

## యూట్యూబ్‌లో పెట్టిన పాటలు కాజేస్తూ. రూ.10లక్షలు ఇవ్వాలంటూ బ్లాక్‌మెయిల్




**బంజారాహిల్స్, ఆగస్టు 3 :** యూట్యూబ్‌లోని పాటలను తస్కరించడంతో పాటు రూ.10 లక్షలు ఇవ్వాలంటూ బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతున్న వ్యక్తిపై బంజారాహిల్స్ పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. బంజారాహిల్స్ రోడ్ నెం 2లోని జవహర్ కాలనీలో నివాసం ఉంటున్న రమావత్ విజయ్‌కుమార్ అనే యువకుడు బంజారా, గిరిజన ప్రాంతాలకు చెందిన జానపద గీతాలు పాడుతూ యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేస్తుంటారు. అతడి యూట్యూబ్ చానెల్‌కు సుమారు 10 లక్షల మంది వ్యూయర్స్ ఉన్నారు.కాగా విజయ్‌కుమార్ యూట్యూబ్ చానెల్‌లో పెట్టిన సాంగ్స్‌ను మహారాష్ట్రకు చెందిన ఓ వ్యక్తి డౌన్‌లోడ్ చేసుకుని ఎలాంటి అనుమతులు లేకుండా తన యూట్యూబ్ చానెల్‌లో పోస్ట్ చేసుకుంటూ డబ్బులు దండుకుంటున్నాడు. దీంతో పాటు తనవే ఒరిజినల్ సాంగ్స్ అని, రమావత్ విజయ్‌కుమార్ పెట్టిన సాంగ్స్ తనవే అంటూ యూ ట్యూబ్ నిర్వాహకులకు తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారు. ఈ క్రమంలో మూడు పాటలను ఇదే విధంగా కాజేయడంతో పాటు యూట్యూబ్‌లో నుంచి బ్లాక్ చేయించాడు. దీంతో అతడి ఫోన్ నెంబర్‌ను తీసుకున్న విజయ్‌కుమార్ ఫోన్ చేయగా గుర్తుతెలియని వ్యక్తి దుర్భాషలాడాడు. తనకు రూ. 10 లక్షలు ఇస్తేనే పాటలు పెట్టకుండా ఉంటానని, విజయ్‌కుమార్ మీద యూట్యూబ్ నిర్వాహకులకు ఇచ్చిన ఫిర్యాదులు వెనక్కి తీసుకుంటాననంటూ బ్లాక్‌మెయిల్ చేశాడు. ఈ మేరకు బాధితుడు రమావత్ విజయ్‌కుమార్ బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా బీఎన్ఎస్ 308(2),352(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కాంట్రాక్టర్ల కోసమే కాళేశ్వరం నిర్మించారు
# కేసీఆర్‌పై మంత్రి వివేక్ ధ్వజం



**సిద్దిపేట జిల్లా:** కాళేశ్వరం ప్రాజెక్టు రిపోర్ట్ వచ్చిన తర్వాత అవినీతికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షిస్తామని మెదక్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వివేక్ వెంకట స్వామి హెచ్చరించారు. జస్టిస్ పీసీ గోష్ కాళేశ్వరం ప్రాజెక్టుపై రిపోర్ట్ ఇచ్చారని తెలి పారు. రాజశేఖర్ రెడ్డి హయాంలో తెలంగాణలో సాగునీటి కోసమని రూ.36 వేల కోట్లతో ప్రాణహిత చేవెళ్ల నిర్మించామని ఉద్ఘాటించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కమీషన్‌ల కోసమే ఈ ప్రాజెక్టును కాళేశ్వరంలో కలిపారని ఆరోపించారు మంత్రి వివేక్ వెంకట స్వామి.లక్ష కోట్లు ఖర్చు చేశారు కానీ ఇప్పటివరకు కాళేశ్వరం నుంచి 70 టీఎంసీల నీళు పంపు చేసిన నీళ్లు కూడా వృథా అయ్యాయని విమర్శించారు. ఇవాళ (ఆదివారం) గజ్వేల్‌లో రేషన్ కార్డుల పంపిణీ అనంతరం మీడియాతో మంత్రి వివేక్ వెంకట స్వామి మాట్లాడారు. కేవలం కాంట్రాక్టర్లను ధనికులు చేయడానికి మాత్రమే బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం నిర్మించిందని మంత్రి వివేక్ వెంకట స్వామి పేర్కొన్నారు. మల్లన్నసాగర్‌కు ఎల్లంపల్లి నుంచి నీరు వస్తున్నాయని వివరించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టును కాంగ్రెస్ హయాంలో నిర్మించామని గుర్తుచేశారు. తెలంగాణలో 15 లక్షల ఎకరాలకు ఎల్లంపల్లి నుంచి సాగు నీరు వచ్చేదని.. అలాంటి ఎల్లంపల్లి ప్రాజెక్టును కాళేశ్వరంలో కలిపారని చెప్పుకొచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు పంపింగ్ ఫెయిల్ అయిందని మండిపడ్డారు.వంద మీటర్లు పంపింగ్ చేయాలంటే రూ.4 వేల కోట్లు అవసరని వెల్లడించారు మంత్రి వివేక్ వెంకట స్వామి. ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం'ఒక్క రేషన్ కార్డు ద్వారా ఎంతమంది ఏ ఏ స్కీములు తీసుకున్నారో తెలుస్తుంది. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు ఇస్తామని ప్రకటించాం. కాంగ్రెస్‌ను ప్రజలు ఓట్లు వేసి గెలిపించారు. 10 వేల ఇళ్లు సిద్దిపేట జిల్లాకు అమలు అయ్యా యి. గజ్వేల్ నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకుంది. సిద్దిపేట జిల్లాలో 2 లక్షల మందికి 200 యూనిట్‌ల విద్యుత్ ఫ్రీగా ఇస్తు న్నాం, రూ. 12 వేల కోట్లతో సన్న బియ్యం ఇస్తున్నాం. రాజీవ్ ఆరోగ్య శ్రీ కింద 10 లక్షల వరకు పెంచాం. సుమారు రూ.9 వేల కోట్లతో సీఎం రిలీఫ్ ఫండ్ ఇస్తాం.సిద్దిపేట జిల్లాలో రూ.36 కోట్లతో స్కూళ్ల మరమ్మతు చేశాం. సిద్దిపేట జిల్లాలో 3967 నూతన రేషన్ కార్డులు అందజేస్తున్నాం. 88 వేల మంది రైతు లకు సుమారు రూ.100 కోట్లు రైతు భరోసా, మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చాం. సుమారు 41 వేల మందికి గ్యాస్ స్కీమ్ అమలు చేశాం' అని మంత్రి వివేక్ వెంకట స్వామి పేర్కొన్నారు.

## కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**బడంగ్‌పేట :** తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ ద్వారానే అభివృద్ధి జరుగుతుందని ప్రజలు నమ్మతున్నారన్నారని ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. కేసీఆర్ సహకారంతో బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి పెద్ద పీట వేశామని పేర్కొన్నారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సాయి నగర్ కాలనీలో సీసీ కెమెరాలనుఆమె ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానంగా, 24గంటలు నిఘా నేత్రంగా పనిచేస్తుందన్నారు. శాంతి భద్రతల విషయంలో సీసీ కెమెరాల పుటేజీల ఆధారంగా నిందితులను పట్టుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు.తీర్పులను వెలువరించడానికి పుటేజీలు కీలకంగా మారుతున్నాయన్నారు. ప్రతి కాలనీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ముంపు ప్రాంతాల సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలన్న లక్ష్యంతో ఎస్ఎన్‌డీపీ నాలాలను ఏర్పాటు చేశామని వివరించారు. మహేశ్వరం నియోజక వర్గం అభివృద్ధికి కేసీఆర్ నాడు అన్ని మున్సిపాలిటీలకు రెండు వందల కోట్లు కెటాయిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నిధులను రద్దు చేసిందని విమర్శించారు. రద్దు చేసిన నిధులను ఇవ్వాలని ప్రభుత్వానికి ఎన్ని సార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పెద్ద బావి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రామిడి రాంరెడ్డి, పెద్ద బావి ఆనంద్ రెడ్డి, లిక్కి కృష్ణారెడ్డి, కాలనీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ఏనుగు రామిరెడ్డి, గట్టు మైపాల్, సంతోష్ కుమార్, కర్రె బల్వంత్, శ్రీనివాస్, వెంకటేష్, యశ్వంత్, శంకర్, భాస్కర్ ఉన్నారు.

# కవిత గురించి మాట్లాడటం వృధా



**సూర్యాపేట:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకుమాజీ మంత్రి, బీఆర్ఎస్ సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తన ఉద్యమ ప్రస్థానానికి సంబంధించి కవితకు ఉన్న జ్ఞానానికి జోహార్లు అని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌కు బద్ధ శత్రువులుగా ఉన్న వాళ్లు, బీఆర్ఎస్‌ను ఖతం చేయాలని చూస్తున్న వారు ఏం మాట్లాడుతున్నారో.. కవిత అదే మాట్లా డుతున్నారని విమర్శించారు. కేసీఆర్ శత్రువులు ఉపయోగించిన పదాలను కవిత వల్లె వేస్తున్నారని ఆక్షేపించారు. (ఆదివారం) సూర్యాపేటలోని తన కార్యాలయంలో జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.నల్గొండ జిల్లాలో జరిగిన 25 ఏళ్లల్లో జరిగిన ఉద్యమాలకు, గెలుపునకు తాను బాధ్యత అయితే ఓటమికి తాను బాధ్యుడనని.. పార్టీ అంతిమంగా ఫైనల్ అని జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు. వ్యక్తులుగా ఏదో చేస్తామని అంటే వారి భ్రమ అని ఎద్దేవా చేశారు. కొంతమంది ఏదో చేస్తామని ఊహించుకుంటు న్నారని విమర్శించారు. తాను పార్టీకి సైనికుడునని ఉద్ఘాటి ంచారు. తాను కేసీఆర్‌ను ఈ మధ్య కాలంలో 50సార్లు కలిశానని గుర్తుచేశారు. కవిత గురించి మాట్లాడటం వృధా అని విమర్శించారు. కేసీఆర్‌తో బనకచర్ల, వ్యవసాయ రంగానికి సంబంధించిన అంశాలపైనే చర్చించామని క్లారిటీ ఇచ్చారు. కేసీఆర్ లేకపోతే ఎవరూ లేమని, అందులో ఎలాంటి సందేహం లేదని తేల్చిచెప్పారు. తాను చావు తప్పి కన్నులొట్ట బోయినట్లు ఎమ్మెల్యేగా గెలిచానని.. కవిత ఉపయోగించిన పదాలను రేవంత్ రెడ్డి, రాధాకృష్ణ ఉపయోగించారు. వాళ్ళు ఉపయోగించిన పదాలను కవిత వల్లెవేస్తున్నారు. నల్గొండ జిల్లాలో 25 ఏళ్లల్లో జరిగిన ఉద్యమాలకు, గెలుపుకు నేను భాద్యత అయితే ఓటమికి నేను భాద్యుడను. పార్టీ అంతిమంగా ఫైనల్. వ్యక్తులుగా ఏదో చేస్తామని అంటే వారి భ్రమ. కొంతమంది ఏదో చేస్తామని ఊహించుకుంటున్నారు అని జగదీశ్ రెడ్డి తెలిపారు.నేను పార్టీకి సైనికుడిని. నేను కేసీఆర్‌ను ఈ మధ్య కాలంలో 50సార్లు కలిశాను. వారి గురించి చర్చ రాలేదని నేను చెప్పాను. వారి గురించి మాట్లాడటం వృధా అని చెప్పాను అంతే. కేసీఆర్‌తో బనకచర్ల, వ్యవసాయ రంగానికి సంబంధించిన అంశంపైనే చర్చించాము. కేసీఆర్ లేకపోతే ఎవరం లేము. అందులో ఎలాంటి సందేహం లేదు. నేను చావుతప్పి కన్నులొట్టబోయినట్లు గెలిచిన.. కానీ కొంతమంది గెలవలేదు కదా. కవితపై తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలు నా దృష్టికి రాలేదు. నేను చూడలేదు నేను చూసిఉంటే స్పందించేవాడిని అని జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు.కానీ కొంతమంది గెలవలేదు కదా అని ప్రశ్నించారు. కవితపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలు తన దృష్టికి రాలేదని చెప్పుకొచ్చారు. తాను చూడలేదని, తాను చూసి ఉంటే స్పందించేవాడనని జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు.

# బల్లికురవ గ్రానైట్ క్వారీలో ప్రమాదం ఆరుగురు మృతి

**బాపట్ల:** జిల్లాలోని బల్లికురవ సమీపంలోని ఓ గ్రానైట్ క్వారీలో ప్రమాదం చోటు చేసుకుంది. క్వారీ అంచు విరిగిపడి ఆరుగురు వ్యక్తులు మృతిచెందారు. మృతులను ఒడిశా వాసులుగా గుర్తించారు. ప్రమాద సమయంలో క్వారీలో 16మంది పనిచేస్తున్నట్లు సమాచారం. వెంటనే అప్రమత్తమైన అధికారులు క్వారీలో సహాయక చర్యలు చేపట్టారు.బల్లికురవ సమీపంలోని గ్రానైట్ క్వారీల్లో ప్రమాదాలు జరగటం సర్వసాధారణం అయిపోయింది. క్వారీల్లో ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్న అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ క్వారీ ప్రమాదాలపై ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.ఈ ఘటనపై విచారణ జరపాలి: సీఎం చంద్రబాబుబల్లికురవ క్వారీ ప్రమాద ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. బాపట్ల జిల్లా బల్లికురవ క్వారీలో జరిగిన ప్రమాదంలో నలుగురు మృతి చెందడంతో పాటు మరి కొంత మంది కార్మికులు తీవ్రంగా గాయపడిన ఘటనపై సీఎం చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. క్వారీలో పనులు చేస్తున్న కార్మికులపై రాళ్లు పడటంతో ఆరుగురు కార్మికులు మృతి చెందారని అన్నారు. ప్రమాదంలో ఇంతమంది ప్రాణాలు కోల్పోవడంపై సీఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంపై అధికారులతో సీఎం మాట్లాడారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని, ఈ ఘటనపై విచారణ జరపాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.ఈ ఘటన తీవ్రంగా కలచివేసింది: మంత్రి నారా లోకేష్ బాపట్ల జిల్లా బల్లికురవ సమీపంలోని ఓ గ్రానైట్ క్వారీలో బండరాళ్లు పడి ఆరుగురు కార్మికులు దుర్మరణం పాలవడం



తనను తీవ్రంగా కలచివేసిందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. ప్రమాదంలో రోజువారీ కూలీలు మృతిచెందడం బాధాకరమని అన్నారు. గాయపడిన వారికి అవసరమైన వైద్యసాయం అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని మంత్రి నారా లోకేష్ తెలియజేశారు.క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి: మంత్రి కొలుసు పార్థసారథి బల్లికురవ క్వారీ ప్రమాదంపై జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొలుసు పార్థసారథి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి ఆదేశించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఫోన్ ద్వారా మాట్లాడారు. రెస్క్యూ చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. బాధిత కుటుంబాలను ఏపీ ప్రభుత్వం పూర్తిగా ఆదుకుంటుందని మంత్రి పార్థసారథి హామీ ఇచ్చారు. ఈ దుర్ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలంటూ కలెక్టర్‌కు సూచించామని అన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి కొలుసు పార్థసారథి హెచ్చరించారు. క్వారీ ప్రమాదంపై మంత్రుల దిగ్భ్రాంతిబాపట్ల జిల్లాలో గ్రానైట్ క్వారీ ప్రమాదంపై మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బల్లికురవ సమీపంలోని ఓ గ్రానైట్ క్వారీలో రాయిపడి ఆరుగురు కార్మికులు మృతి చెందడంపై మంత్రులు సత్యప్రసాద్, గొట్టిపాటి రవి కుమార్ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు మంత్రులు సానుభూతి తెలిపారు. గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని అధికారులను మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు.బాధ్యులపై కఠిన చర్యలు: మంత్రి కొల్లు రవీంద్ర..బల్లికురవ క్వారీ ప్రమాదంపై మంత్రి కొల్లు రవీంద్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనలో ఆరుగురు కార్మికులు మృతి చెందడం బాధాకరమని ఆవేదన చెందారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించి, ప్రమాదంపై తక్షణమే విచారణ జరిపించాలని అధికారులకు ఆదేశించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు.

# ఎల్వీ సుబ్రహ్మణ్యం వ్యాఖ్యలను ఖండించిన టీటీడీ చైర్మన్



**తిరుమల:** ఏఐ టెక్నాలజీని వినియోగించి భక్తులకు సులభతరంగా దర్శనం కల్పించడం సాధ్యం కాదంటూ మాజీ సీఎస్ ఎల్వీ సుబ్రహ్మణ్యం చేసిన వ్యాఖ్యలను టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ఖండించారు. ఏఐ టెక్నాలజీపై అవగాహన లేకుండా ఎల్వీ సుబ్రహ్మణ్యం వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. భక్తులకు సులభతరంగా దర్శనం కల్పించే అంశంపై అధ్యయనం చేసేందుకు గూగుల్, టీసీఎస్ సంస్థలు ముందుకు వచ్చాయని చెప్పుకొచ్చారు. ఆదివారంతిరుపతిలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు మీడియాతో మాట్లాడారు.ఈ సంస్థలు టీటీడీకి ఉచితంగా సేవలు అందిస్తున్నాయని బీఆర్ నాయుడు స్పష్టం చేశారు. దాతల సహాయంతో చేస్తున్న పనిని కూడా వృథా అనడాన్ని ఎల్వీ సుబ్రహ్మణ్యం విజ్ఞతికే వదిలేస్తున్నానని హితవు పలికారు. శ్రీవారి దర్శనం కోసం భక్తులు రోజుల తరబడి క్యూ లైనల్లో పడిగాపులు ఉండటం మంచిదా..? అని ప్రశ్నించారు. ప్రపంచం మొత్తం ఏఐ టెక్నాలజీని వినియోగిస్తోందని గుర్తుచేశారు. భక్తుల ఇబ్బందులు తొలగించడానికే ఏఐ టెక్నాలజీని వినియోగించాలని టీటీడీ బోర్డు తీర్మానం చేసిందని..ఇందులో ఎలాంటి తప్పు లేదని బీఆర్ నాయుడు పేర్కొన్నారు

# వైసీపీ నేతల అక్రమాలపై స్పీకర్ లేఖ



**అమరావతి:** మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు లేఖ రాశారు. గత వైసీపీ ప్రభుత్వంలో విశాఖలో అక్రమంగా భూములు దోచుకున్నారని ఆరోపించారు. విశాఖ భూ ఆక్రమణలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. మాజీ సైనికుల భూములకు ఎన్‌వోసీల జారీలో అక్రమాలపై జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ ఆరోపణలు చేశారు.విశాఖ భూ అక్రమాలపై ఆరోపిస్తూ .. అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు పేరు ప్రస్తావించడంతో అగ్గి రాజుకుంది. దీంతో భూములపై విచారణ జరపాలని అయ్యన్నపాత్రుడు విచారణకు ఆదేశించారు. మూర్తి ఆరోపణలపై ఎండాడ-2లో భూములకు ఎన్‌వోసీ పక్రియపై విచారణ కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో విశాఖ భూ ఆక్రమణలపై వీలైనంత తొందరగా సమగ్ర విచారణ జరిపించాలని లేఖలో రాసుకొచ్చారు.ఈ భూఆక్రమణలపై మంత్రి అనగాని సత్యప్రసాద్ కూడా గతంలో కీలక వ్యాఖ్యలు చేశారు.ఫ్రీ హోల్డ్ భూముల పేరుతో భారీగా అక్రమాలు చోటు చేసుకున్నాయని.. రాష్ట్రంలో వీటన్నింటిపై ప్రభుత్వం రీ వెరిఫికేషన్ చేపట్టిందన్నారు. గత సీఎం క్రిమినల్ మైండ్‌తో భూ అక్రమాలు జరిగాయని.. అవన్నీ వెలికి తీస్తామని స్పష్టం చేశారు. అన్ని వర్గాల ప్రజలకు ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఫ్రీ హోల్డ్ పేరిట గత ప్రభుత్వం భూములను దోచుకుందన్నారు సత్యప్రసాద్. అసైన్డ్ భూములు, చుక్కలు భూములపై రీ వెరిఫికేషన్ చేస్తున్నామని తెలిపారు. 22ఏ కింద ఉన్న భూములను 6 లక్షల ఎకరాలును గత ప్రభుత్వం తీసి అమ్ముకుందని వెల్లడించారు. వైసీపీ పాలనలో ఆ పార్టీ నేతలు సామాన్య వర్గాల అసైండ్ భూములను బెదిరించి లాక్కున్నారని అనగాని విమర్శించారు..

# మీ సహకారానికి కృతజ్ఞతలు: పవన్ కళ్యాణ్

**అమరావతి:**ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో దూసుకుపోవడానికి నిరంతర సహకారం అందిస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ, : కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ, సీఎం చంద్రబాబుకు నా హృదయ పూర్వక ధన్యవాదాలు అంటూ ఎక్స్ వేదికగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పోస్ట్ చేశారు. మదనపల్లె-పీలేరు, కర్నూలు-మండలెం జాతీయ రహదారుల ప్రారంభోత్సవం అనంతరం ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఎక్స్ వేదికగా చేసిన పోస్ట్ ద్వారా ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ, సీఎం చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కర్నూలు-మండలెం జాతీయ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో దూసుకుపోవడానికి నిరంతర



సహకారం అందిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఎక్స్ వేదికగా చేసిన పోస్ట్ లో ఇలా రాసుకొచ్చారు. మదనపల్లె-పీలేరు, కర్నూల ౧-మండలెం చాలా కాలంగా నిర్లక్ష్యానికి గుర య్యాయి. ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి పథ ంలో దూసుకుపోవడానికి కేంద్ర ప్రభుత్వం నిరంతరం వెన్నుదన్నుగా నిలుస్తోంది. ఈ 2 జాతీయ రహదారులు రాయలసీమ ప్రాంత పురోగతిని వేగవంతం చేయడంలో ఉపయోగపడతాయని ఆయన అన్నారు.

# కొడాలి నానిపై మరో కేసు నమోదు

**అమరావతి :** ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతిపక్ష నాయకులపై వరుసగా కేసులు నమోదు అవుతున్నాయి. ఇప్పటికే మద్యం, ఇసుక, బెదిరింపులు, దాడుల పేరిట వైసీపీకి చెందిన కీలక నాయకులను అరెస్టు చేసి జైలులో పెట్టిన విషయం తెలిసిందే. వైసీపీకి కీలక నాయకుడు, మాజీ మంత్రి కొడాలి నాని పై తాజాగా ఏపీ పోలీసులు మరో కేసును నమోదు చేశారు.ఈ కేసుకు సంబంధించిన 41 సీఆర్‌పీసీ నోటీసులను గుడివాడలోని కొడాని నాని ఇంటికి వెళ్లి ఆదివారం అందజేశారు. చంద్రబాబుతో పాటు ఆయన కుటుంబాన్ని కించపరిచేలా నాని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారని 2024లో విశాఖ వాసి అంజనాప్రియ ఫిర్యాదు చేసింది. పోలీసు శిక్షణ కేంద్రంలో కాకాణి గోవర్ధన్‌రెడ్డిని విచారిస్తున్నారు పోలీసులు. కాకాణిపై న్యాయవాది సమక్షంలో ప్రశ్నలను



సంధిస్తున్నారు.ఈ కేసుకు సంబంధించిన 41 సీఆర్‌పీసీ నోటీసులను గుడివాడలోని కొడాని నాని ఇంటికి వెళ్లి ఆదివారం అందజేశారు. రికార్డుల తారుమారు కేసులో 14వ నిందితుడిగా కాకాణి ఉన్నారు.ఈ కేసులో ప్రాథమిక ఆధారాల్లేవని, కేవలం రాజకీయ కక్షతో కాకాణిని నిందితుడిగా చేర్చారని, పోలీస్ కస్టడీ ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు.ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి శారదరెడ్డి రెండు రోజుల పోలీస్ కస్టడీకి అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఫిర్యాదును ఆదారంగా చేసుకుని విశాఖ మూడో టౌన్ పోలీసులు 353(2), 352, 351(4) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

# మాజీ మంత్రి కాకాణినీకి రెండు రోజుల పోలీసుల కస్టడీ



**నెల్లూరు:** మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. వెంకటాచలం తహసీల్దార్ కార్యాలయంలో భూ రికార్డులు తారు మారు చేశారని కాకాణిపై కేసు నమోదు అయ్యింది. ఈ కేసు విషయంలో (అదివారం) ఆయనను గుంటూరు సీఐడీ పోలీసులు కస్టడీకి తీసుకు న్నారు. కాకాణిని పోలీసులు విచారించున్నారు. నెల్లూరు పోలీసు శిక్షణ కేంద్రంలో కాకాణి గోవర్ధన్‌రెడ్డిని విచారిస్తున్నారు పోలీసులు. కాకాణిపై న్యాయవాది సమక్షంలో ప్రశ్నలను సంధిస్తున్నారు. రికార్డుల తారుమారు కేసులో 14వ నిందితుడిగా కాకాణి ఉన్నారు. వెంకటాచలం తహసీల్దార్ ఆఫీసులో ప్రభుత్వ భూముల రికార్డులను తారుమారు చేశారని వెంకటాచలం పోలీసులు కేసు నమోదు చేశారు.అవసరం లేదు...ఈ కేసులో కాకాణిని కస్టడీకి ఇవ్వాలని కోరుతూ.. గుంటూరు సీఐడీ పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై పోలీసులు తరఫున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపిస్తూ ఈ కేసులో కాకాణి పాత్ర ఉందని, విచారించడానికి ఏడు రోజులు కస్టడీ అవసరం ఉందన్నారు. కాకాణి తరఫు సీనియర్ న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. ఈ కేసులో ప్రాథమిక ఆధారాల్లేవని, కేవలం రాజకీయ కక్షతో కాకాణిని నిందితుడిగా చేర్చారని, పోలీస్ కస్టడీ ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు.ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి శారదరెడ్డి రెండు రోజుల పోలీస్ కస్టడీకి అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో కాకాణిని విచారణ నిమిత్తం నెల్లూరు జైలు నుంచి గుంటూరు సీఐడీ పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. ఇందులో భాగంగా కాకాణిని రెండు రోజులు విచారించనున్నారు.

# పెట్టుబడులపై జగన్ అండ్ కోవి అసత్య ప్రచారం మంత్రి సత్యకుమార్ ధ్వజం

**తిరుపతి:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో వచ్చిన పెట్టుబడులపై జగన్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్టుబడులపైన సాక్షి ఛానల్‌లోనే చర్చ పెడితే చర్చకు తాను సిద్ధమని సవాల్ విసిరారు. (ఆదివారం) తిరుపతిలో మంత్రి సత్యకుమార్ యాదవ్ పర్యటించారు. తిరుపతిలో పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో రూ.2.5లక్షల కోట్లు కేంద్ర ప్రభుత్వ సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయని, ప్రైవేట్ పరంగా రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. ఇలా పెట్టుబడులు పెడుతున్న సంస్థలకు తాము మళ్లీ ఏపీలో అధికారంలోకి వచ్చేస్తామని జగన్ అండ్ కో మెయిల్స్ చేయటం రాష్ట్రాన్ని దెబ్బతీయటానికి కాదా? అని ప్రశ్నించారు. ఏపీ మద్యం స్కాంలో ఎప్పుడు చూసినా జగన్ పక్కనే ఉన్న నేతలకు సంబంధించిన కోట్ల రూపాయలు బయట పడుతున్నాయని విమర్శించారు. వైసీపీ హయాంలో జరిగిన



స్కాముల్లో ఆ పార్టీ నేతలు, అనుచరులు దొరికినప్పుడు సంబంధం లేదని అంటున్నారని... కోర్టుల్లో ఏడ్చి, బయటకు వచ్చిన తర్వాత అరుస్తున్నారని.. అద్భుతంగా నటిస్తున్నారని ఎద్దేవా చేశారు మంత్రి సత్యకుమార్ యాదవ్.జగన్ కూడా జైలుకు వెళ్లాల్సి వస్తోందని తెలిసే... సానుభూతి పొందాలని వైసీపీ నేతలు చూస్తున్నారని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆరోపించారు. సొంత ఎంపీనే పోలీసులతో కొట్టించి, వీడియో కాల్‌లో చూసి జగన్ పైశాచిక ఆనందం పొందారని ధ్వజమెత్తారు. ఏపీ అసెంబ్లీ సమావేశాలకు జగన్ రావాలని... వారి పార్టీ నేతలు లాగా తాము అవహేళనగా మాట్లాడమని తెలిపారు. రప్పా రప్పా భాష మాట్లాడమని చెప్పుకొచ్చారు. జగన్ నిర్భయంగా అసెంబ్లీకి రావాలని.. అక్కడ నిజాలు చెప్పాలని సూచించారు. వైసీపీ ప్రభుత్వంలో ఇచ్చిన హామీలు, పెట్టుబడులు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, కూటమి ప్రభుత్వంలో ఇస్తున్న వాటిపై చర్చకు తా మసిద్ధంగాఉన్నామని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

# భయం, ఫ్రస్టేషన్‌తోనే దిగజారి మాట్లాడుతున్నారు జగన్ అండ్ కోపై మంత్రి పార్థసారథి ఫైర్

**అమరావతి:** జగన్ తన వ్యాఖ్యల ద్వారా సమాజానికి ఏం మెసేజ్ ఇవ్వాలనుకుంటున్నారని ఆంధ్రప్రదేశ్ మంత్రి కొలుసు పార్థసారథి ప్రశ్నల వర్షం కురిపించారు. రౌడీలు, గంజాయి స్మగ్లర్లు, బెట్టింగ్ రాయుళ్ల ఇళ్లకు జగన్ వెళ్లడం పరామర్శా? ఎలా అవుతోందని నిలదీశారు. ఇలాంటి పరామర్శలు వైసీపీ ఉనికిలో ఉందని చెప్పుకోవడానికే కదా అని మంత్రి కొలుసు పాంసారథి ప్రశ్నించారు.వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి సంచలన వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వం అందిస్తోన్న సంక్షేమ పథకాలను చూసి జగన్‌లో ఫ్రస్టేషన్ పెరిగిపోతోందని విమర్శించారు. భయం, ఫ్రస్టేషన్‌తోనే దిగజారి జగన్ అండ్ కో మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై నిన్న జగన్ చేసిన వ్యాఖ్యలు చూస్తే ఆయనలో భయం బయట పడుతోందని ఎద్దేవా చేశారు. తాను ముగ్గురు ముఖ్యమంత్రుల వద్ద పనిచేశానని.. జగన్ లాంటి రాజకీయం ఎప్పుడూ చూడలేదని విమర్శించారు. (ఆదివారం) అమరావతి వేదికగా మంత్రి కొలుసు పార్థసారథి మీడియాతో మాట్లాడారు. గతంలో గెలిచినా, ఓడినా నాయకులు ప్రజా సమస్యలపై



హుందాగా మాట్లాడేవారని.. వారు వ్యక్తిగత దూషణలను ప్రోత్సహించేవారు కాదని స్పష్టం చేశారు మంత్రి కొలుసు పార్థసారథి.జగన్ ఇందుకు పూర్తిగా విరుద్ధంగా వ్యవహారిస్తున్నారని మంత్రి కొలుసు పార్థసారథి మండిపడ్డారు. జగన్ తన వ్యాఖ్యల ద్వారా సమాజానికి ఏం మెసేజ్ ఇవ్వాలనుకుంటున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. రౌడీలు, గంజాయి స్మగ్లర్లు, బెట్టింగ్ రాయుళ్ల ఇళ్లకు జగన్ వెళ్లడం పరామర్శా? ఎలా అవుతోందని నిలదీశారు. ఇలాంటి పరామర్శలు జగన్ చేయడం అంటే వైసీపీ ఉనికిలో ఉందని చెప్పుకోవడానికే కదా? అని ప్రశ్నించారు. ప్రతివర్గాన్ని నిలబెట్టేలా కూటమి ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తోందని.. అందుకే రాజకీయ మనుగడకోసం జగన్ చీప్ పాలిటిక్స్ చేస్తున్నారని ధ్వజమెత్తారు మంత్రి కొలుసు పార్థసారథి.గతంలో కంటే రెట్టింపు సంక్షేమాన్ని తమ ప్రభుత్వం అందజేస్తోందని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. తమ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలే జగన్‌లో ఫ్రస్టేషన్‌కు కారణం కావచ్చని చెప్పుకొచ్చారు. ప్రజలను డైవర్ట్ చేసేందుకు డైవర్షన్ పాలిటిక్స్‌తో జగన్ గగ్గోలు పెడుతున్నారని విమర్శించారు. ఈ నెలతో రూ.40 వేల కోట్లు కేవలం పింఛన్లపై తమ ప్రభుత్వం ఖర్చు చేసిందని వెల్లడించారు. 204 అన్నా క్యాంటీన్లు తెరిచామని, అన్నదాతల అకౌంట్లలో రూ.3,200 కోట్లు జమ చేశామని తెలిపారు. ఆగస్టు 15వ తేదీ నుంచి ఉచిత బస్సు అమలు చేస్తున్నామని ప్రకటించారు. ఇప్పటి వరకు 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశాం, ఉచిత ఇసుకతో నిర్మాణ రంగాన్ని నిలబెట్టామని మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు.

# లిక్కర్ స్కాం నుంచి ఎవరూ తప్పించుకోలేరు మంత్రి టీజీ భరత్



**కర్నూలు:** మద్యం కేసులో మంత్రి టీజీ భరత్ కీలక వ్యాఖ్యలు చేశారు. నూటికి నూరు శాతం లిక్కర్ స్కాం జరిగిందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం కొత్త మద్యం పాలసీ ప్రవేశపెట్టి పెట్టి ప్రజలను నిలువునా దోచుకుందని దుయ్యబట్టారు. ప్రతి ఒక్కరూ చెల్లింపులు చేస్తున్నప్పటికీ.. జగన్ హయాంలో మద్యం షాపుల్లో కేవలం క్యాష్ మాత్రమే తీసుకోవడం ఇందుకు సాక్ష్యమని ఉదహరించారు. క్యాష్ ఇస్తేనే మద్యం అమ్మకాలు అంటూ భారీ ఎత్తున వైసీపీ ప్రభుత్వం దోపిడీకి పాల్పడిందని అన్నారు. మద్యం కుంభకోణంపై ఆ పార్టీ ప్రజలకు సమాధానం చెప్పాల్సిందేనని నిలదీశారు.సీరియస్ యాక్షన్ తీసుకుంటాం.. టీజీ భరత్లిక్కర్ స్కాంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరిపై సీరియస్ యాక్షన్ ఉంటుందని మంత్రి టీజీ భరత్ వ్యాఖ్యానించారు. ఈ రోజు కాకపోయినా.. రేపో.. ఎల్లుండో నిందితులకు శిక్ష తప్పదని.. ఎవరూ తప్పించుకోలేరని స్పష్టం చేశారు. కేసీఆర్ కూతురు కవితనే లిక్కర్ స్కాం ఆరోపణలతో జైలుకు వెళ్లివచ్చారని ఉదహరించారు. మహిళలను అసభ్య పదజాలంతో మాట్లాడే వాళ్ళను లోపలేస్తే..వైసీపీ వాళ్ళు పరామర్శలకు వెళ్తున్నారని మండిపడ్డారు.ఒక పక్క రేపే ఎన్నికలు జరుగుతాయనే రీతిలో వైసీపీ నేతలు హడావుడి చేస్తుంటే.. మరో పక్క ఆ పార్టీ అధినేత జగన్ రెడ్డి రేపే సీఎం అవుతున్నట్లు ఊహా లోకంలో విహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి మంచి జరగకూడదు.. పెట్టుబడులు రాకూడదు.. ప్రజలు సంతోషంగా ఉండకూడదనేదే వైసీపీ పార్టీ కోరుకుంటోందని మంత్రి టీజీ భరత్ ఆరోపించారు

## తేజస్వి యాదవ్‌కు ఎన్నికల కమిషన్ నోటీసు



**న్యూఢిల్లీ:** బిహార్ ఎన్నికల జాబితా నుంచి తన పేరు తొలగించారంటూ ప్రకటించిన ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ కు ఎన్నికల కమిషన్ ఆదివారంనాడు నోటీసు జారీ చేసింది. తేజస్వి తన వాదనను నిరూపించుకోవాలని ఆ నోటీసులో కోరింది. శనివారంనాడు మీడియా సమావేశంలో ఆర్జేడీ నేత చూపించిన ఓటర్ ఐడీ అధికారికంగా జారీ చేసినది కాదని తెలిపింది.ఓటరు లిస్ట్‌లో తన పేరు చేర్చలేదని యాదవ్ చేసిన ఆరోపణలను ఈసీ తోసిపుచ్చింది. నిజానికి ఆయన పేరు సీరియల్ నెంబర్ 416లో పోలింగ్ స్టేషన్ 204లో ఉందని తెలిపింది. పోలింగ్ బూత్ పాట్నాలోని బిహార్ యానిమల్ సైన్సెస్ యూనివర్శిటీ లైబ్రరీలో ఉందని, నెంబర్0456228 అని పేర్కొంది.కాగా, పాట్నా జిల్లా అడ్మినిస్ట్రేషన్ ఆదివారంనాడు రాసిన లేఖను కూడా ఈసీ ప్రస్తావించింది. ప్రెస్ కాన్ఫరెన్స్‌లో తేజస్వి చూపించిన ఓటర్ ఐడీ 916120పై ప్రాథమిక విచారణ జరుపగా అది అధికారికంగా జారీ చేసిన కార్డు కాదని అధికారులు అభిప్రాయపడినట్టు తెలిపింది. ఆ దృష్ట్యా తేజస్వి మీడియా సమావేశంలో చూపించిన ఐడీ కార్డు, ఒరిజినల్ కార్డుతో సహా వివరాలు అందజేయాలని, తద్వారా విచారణ నిర్వహిస్తామని ఈసీ ఆ నోటీసులో పేర్కొంది. కాగా, ఈ వివాదానికి సంబంధించి తేజస్విపై బీజేపీ విమర్శలు గుప్పించింది. రెండు ఓటర్ల కార్డులు కలిగి ఉండటం ద్వారా తేజస్వి నేరానికి పాల్పడ్డారని ఆరోపించింది. 2020 పోల్ అఫిడవిటిట్‌లో తేజస్వి చూపించిన ఓటర్ ఐడీ, శనివారంనాడు చూపించిన ఓటర్ ఐడీ ఒకటి కాదని బీజేపీ జాతీయ ప్రతినిధి సంబిత్ పాత్ర మీడియాకు తెలిపారు.

## కృష్ణుడ్ని సీఎం ప్రార్థించినప్పుడల్లా భారీగా వర్షాలు వరదలపై బీజేపీ మంత్రి వ్యాఖ్యలు



**జైపూర్:** భారీ వర్షాలు, వరదల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులపై బీజేపీ మంత్రి వింతగా వివరణ ఇచ్చారు. కృష్ణుడ్ని సీఎం ప్రార్థించినప్పుడల్లా భారీ వర్షాలు కురుస్తున్నాయని తెలిపారు. ఆ తర్వాత శాంతించాలని వరుణ దేవుడ్ని కోరుతున్నారని అన్నారు. దీంతో ఆ బీజేపీ మంత్రిపై విమర్శలు వెల్లువెత్తాయి. బీజేపీ పాలిత రాజస్థాన్‌లో ఈ సంఘటన జరిగింది. ఆ రాష్ట్రంలో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో బార్మర్ జిల్లాలోని బలోత్రా ప్రాంతం జలమయమైంది. పరిశ్రమల నుంచి వచ్చే కలుషిత నీరు కూడా ఇళ్లు, పొలాల్లోకి చేరుతుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.కాగా, రాజస్థాన్ పరిశ్రమలు, వాణిజ్య శాఖ సహాయ మంత్రి కేకే విష్ణోయ్ శనివారం ఈ ప్రాంతాన్ని సందర్శించారు. దీంతో ప్రజలు ఎదుర్కొంటున్న వరద, కలుషిత నీటి కష్టాల గురించి మీడియా ఆయనను ప్రశ్నించింది. దీనికి ఆయన వింతగా సమాధానం ఇచ్చారు. 'బీజేపీ ప్రభుత్వం ఏర్పడినప్పుడు మనం మాట్లాడుతున్న బార్మర్-బలోత్రా జిల్లాలో ఇంద్రుడు చాలా ఉదారంగా ఉంటాడు. మన ముఖ్యమంత్రి భరత్‌పూర్‌లో శ్రీకృష్ణుడిని ప్రార్థించినప్పుడల్లా, ఇక్కడ భారీ వర్షాలు కురుస్తాయి. ప్రజలు తమ జీవితాలను కొనసాగిం చగలిగేలా వర్షాన్ని తగ్గించమని ముఖ్యమంత్రి ఇంద్రుడిని అభ్యర్థించాల్సి వస్తుంది' అని అన్నారు. మరోవైపు మంత్రి విష్ణోయ్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ మండిపడింది. మానవుల వల్ల జరిగే సంక్షోభానికి దేవుళ్లపై బాధ్యతను నెట్టడం హాస్యాస్పదమని కాంగ్రెస్ ఎమ్మెల్యే హరీష్ చౌదరి విమర్శించారు. అసలు సమస్యను పక్కదారి పట్టించడమే కాకుండా, ప్రభుత్వం దానిని పరిష్కరించలేదని, దేవుడికి ప్రార్థనలు మాత్రమే సహాయపడతాయని మంత్రి అనడం విడ్డూరంగా ఉందన్నారు.

## 4న ఆటోలు బంద్ ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలు ప్రభుత్వ హత్యలే




**హిమాయత్‌నగర్, ఆగస్టు 3 :** ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలేనని తెలంగాణ ఆటో డ్రైవర్స్ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మహ్మద్ అమానుల్లాఖాన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజాహిద్ హష్మి అన్నారు. ఉచిత బస్సు ప్రయాణంకు బదులు సంపూర్ణ మద్యపాన నిషేదం విధించడంతో పాటు ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల14న ఒక రోజు జరిగే ఆటో బంద్‌లో ఆటో డ్రైవర్లు అధిక సంఖ్లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.ఆదివారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం అనాలోచితంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిం చడం వల్ల ఆటో డ్రైవర్లు ఉపాధి కోల్పోయి వారి కుటుంబాలను పోషించులేక ఆత్మ హత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్లకు జీవన భృతి ఇవ్వడంతో పాటు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రోడ్డు ప్రమాదాలు, హత్యలు, నేరాలు, మహిళలు, యువతులపై వేధింపులు, దాడులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. కొందరు డీలర్లు, ఆటో ఫైనాన్షియర్లు కుమ్మక్కై కొత్త ఆటోలను అధిక ధరలకు విక్రయిం్తన్నారని, ఆటో బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడే వారిపై పి.డి.యాక్ట్ చట్టం కింద కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలన్నారు. ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఏడాదికి రూ.12000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆటో జేఏసీ నేతలు మహ్మద్ లతీఫ్, షరీఫ్, యాహియా, సలీం, షేక్ అమీర్ పాల్గొన్నారు.

## ఎన్నికల సంఘంపై తీవ్ర ఆరోపణలు చేసిన మాజీ కేంద్రమంత్రి చిదంబరం



**న్యూఢిల్లీ:** కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి పీ చిదంబరం తీవ్ర ఆరోపణలు చేశారు. బిహార్ ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియకు సంబంధించి ఆయన విమర్శలు గుప్పించారు. రాష్ట్రాల ఎన్నికల నిర్మాణం, ఓటరు సరళిని మార్చేందుకు ఈసీ ప్రయత్నిస్తోందని.. ఇది అధి కార దుర్వినియోగంగా ఆరోపించారు. దీన్ని రాజకీయంగా, చట్టబద్ధంగా వ్యతిరేకించాలన్నారు. బిహార్‌లో 65లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కునే కోల్పోయే ప్రమాదం ఉందని.. తమి ళనాడులో 6.5లక్షల మంది ఓటర్లు పెరుగడం ఆందోళనరమైన చర్యని, చట్టవిరుద్ధమని సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు.ప్రజలు శాశ్వతంగా వలస వచ్చారని చెప్పడం వలన కార్మికులను అవమానించడమేనని.. తమిళనాడు ప్రజలు ప్రతి నిధులను ఎన్నుకునే హక్కులో ప్రత్యక్ష జోక్యమన్నారు. ఛత్‌పూజ వంటి పండుగల సమయాల్లో వసల కార్మికులు తమ సొంత రాష్ట్రానికి తిరిగి రాగలిగినప్పుడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో తిరిగి రాలేరా? అన్న ప్రశ్నను ఆయన లేవనెత్తారు. చిదంబరం ఎన్నికల కమిషన్‌పై ఆరోపణలు చేస్తూ.. శాశ్వత, చట్టబద్ధమైన నివాసం ఉంటేనే ఏ వ్యక్తినైనా ఓటరు జాబితాలో చేర్చవచ్చ న్నారు. వలస కార్మికుల నివాసం బీహార్, వారి సొంత రాష్ట్రంలో ఉంటే, వారిని తమిళనాడులో ఓటర్లుగా ఎలా చేర్చగలరని ప్రశ్నించారు. ఎన్నికల కమిషన్ ఉద్దేశపూర్వకంగా రాష్ట్రాల ఎన్నికల గుర్తింపు, మోడల్‌ను మార్చడానికి ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. ఈ మొత్తం అంశంపై ప్రతిపక్షం పార్లమెంటులో నిరసన తెలుపుతోందని.. దానిపై చర్చకు డిమాండ్ చేస్తోందన్నారు. ఎన్నికల కమిషన్ ఈ ప్రవర్తన ప్రజాస్వామ్యానికి ముప్పు అని దీన్ని విస్మరించ లేమన్నారు. రాజకీయంగా, చట్టపరమైన రంగాల్లో పోరాడాలని ఆయన దీనిని విస్మరించలేము. ఈ పోరాటం రాజకీయంగా, చట్టపరంగా పోరాడాలన్నారు. ప్రతి భారతదేశ పౌరుడికి శాశ్వత నివాసం ఉన్న ఏ రాష్ట్రంలోనైనా నివసించడానికి, పని చేయడానికి హక్కు ఉందని, స్పష్టంగా సరైందేనన్నారు. బీహార్ ప్రస్తుత ఓటర్ల జాబితాలో పేర్లు ఉన్న లక్షల మంది వ్యక్తులు రాష్ట్రం నుంచి శాశ్వతంగా వలస వెళ్లారని, కావున వారిని మినహాయించాలని ఈసీ ఎలా నిర్ణయానికి వచ్చింది అని ప్రశ్నించారు. ఒక వ్యక్తి ఒక రాష్ట్రం నుంచి శాశ్వతంగా వలస వెళ్లారనే నిర్ధారణకు రాక ముందే, ప్రతి కేసుపై సమగ్ర విచారణ నిర్వహించకూడదా? ఓటుహక్కు తొలగింపు అనేది తీవ్రమైన సమస్యని.. అందుకే సుప్రీంకోర్టు ఆయా పిటిషన్లను విచారిస్తోందన్నారు. చిదంబరం సోషల్ మీడియా పోస్ట్‌ను తమిళనాడు సీఎం కార్యాలయాన్ని ట్యాగ్ చేశారు. అయితే, తమిళనాడు ఓటరు జాబితాలో వలస కార్మికులను చేర్చడంపై అధికార డీఎంకేతో పాటు ప్రాంతీయ పార్టీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

## కుమార్తె, ఇద్దరు అబ్బాయిలతో కలిసి భర్తను హత్య చేసిన భార్య



**గౌహతి:** ఒక మహిళ, ఆమె కుమార్తెకు ఇద్దరు అబ్బాయిలతో సంబంధం ఉన్నది. ఈ నేపథ్యంలో వారంతా కలిసి మహిళ భర్తను హత్య చేశారు. గుండెపోటు వల్ల చనిపో యినట్లు నమ్మించేందుకు ప్రయత్నించారు. అయితే మృతదేహం పై గాయాలు ఉండటంతో హత్యగా నిర్ధారణ అయ్యింది. అస్సాంలోని దిబ్రుగఢ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. జూలై 25న లాహౌన్ గావ్‌లోని బోర్బరువా ప్రాంతానికి చెందిన ఉత్తమ్ గొగోయ్ గుండెపోటుతో మరణించినట్లు అతడి సోదరుడికి సమాచారం అందింది. దీంతో అతడు వెంటనే ఆ ఇంటికి వెళ్లాడు.కాగా, మరణించిన ఉత్తమ్ చెవిపై గాయం ఉండటాన్ని సోదరుడు గమనించాడు. గుండెపోటుతో చనిపోతే చెవి ఎలా తెగుతుందని ప్రశ్నించాడు. అయితే తమ ఇంట్లో దోపిడీ జరిగిందని, దొంగల దాడిలో ఉత్తమ్ మరణించినట్లు అతడి భార్య బాబీ సోనోవాల్, కూతురు మాటమార్చారు. దీంతో అనుమానించిన మృతుడి సోదరుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.మరోవైపు పోలీసులు ఆ ఇంటికి చేరుకున్నారు. ఉత్తమ్ మృతదేహానికి పోస్ట్‌మార్టం నిర్వహించారు. దాడి వల్ల అతడు మరణించినట్లు రిపోర్ట్‌లో తేలింది. ఈ నేపథ్యంలో మృతుడి భార్య బాబీ, 9వ తరగతి చదువుతున్న ఆమె కుమార్తెను అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు.కాగా, తన బాయ్ ఫ్రెండ్స్‌తో కలిసి తండ్రిని హత్య చేసినట్లు మృతుడి కుమార్తె పోలీసుల ముందు అంగీకరించింది. ఈ నేపథ్యంలో ఇద్దరు అబ్బాయిలను కూడా అదుపులోకి తీసుకున్నారు. కుమార్తెతో పాటు ఆమె తల్లి బాబీతో కూడా ఆ అబ్బాయిలకు సంబంధం ఉన్నట్లు పోలీసులు తెలుసుకున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

## ప్రియుడితో కలిసి భర్తను చంపిన మహిళ



**న్యూఢిల్లీ:** ఒక మహిళ తన ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసింది. మృతదేహాన్ని కాలువలో పడేశారు. ఆ తర్వాత భర్త కనిపించడంలేదని పోలీసులకు ఫిర్యాదు చేసింది. అయితే ఏడాది తర్వాత అసలు విషయం బయటపడింది. దేశ రాజధాని ఢిల్లీలోని అలీపూర్‌లో నివసించే 42 ఏళ్ల ప్రీతమ్ ప్రకాష్ నేరస్తుడు. అతడిపై పదికి పైగా కేసులు నమోదయ్యాయి. 34 ఏళ్ల సోనియాను 20 సంవత్సరాల కిందట ప్రేమ వివాహం చేసుకున్నాడు. 16 ఏళ్ల కుమారుడితోపాటు ఇద్దరు కుమార్తెలు వారికి ఉన్నారు.కాగా, నాలుగు కేసుల్లో నేరస్తుడు, క్యాబ్ డ్రైవర్ అయిన 28 ఏళ్ల రోహిత్‌తో సోనియాకు వివాహేతర సంబంధం ఏర్పడింది. ఈ నేపథ్యంలో భర్త వేధింపులు, అతడి నేర ప్రవర్తన భరించలేక హత్య చేయాలని వారిద్దరూ ప్లాన్ వేశారు. 2024 జూలై 5న హర్యానాలోని సోనిపట్‌లో సోదరి ఇంట్లో ఉన్న సోనియాను ఢిల్లీకి తెచ్చేందుకు ప్రీతమ్ అక్కడకు వెళ్లాడు. ఈ సందర్భంగా వారిద్దరి మధ్య గొడవ జరుగడంతో అక్కడి నుంచి వెళ్లిపోయాడు. ఈ నేపథ్యంలో తన భర్తను హత్య చేయాలని సోదరి మరిది విజయ్‌కు రూ.50,000 ఇచ్చింది.మరోవైపు కొంతసేపటి తర్వాత ప్రీతమ్ మళ్లీ అక్కడకు వచ్చాడు. తనతో రావాలని భార్యను బతిమాలాడు. దీంతో సోదరి ఇంట్లో ఉండమని చెప్పింది. ఆ రాత్రి టెర్రస్‌పై సోనియా నిద్రించింది. ఇంట్లో నిద్రించిన ప్రీతమ్‌ను విజయ్ హత్య చేశాడు. సమీపంలోని కాలువలో మృతదేహాన్ని పడేశాడు. ఈ వీడియోను సోనియాకు పంపాడు. ఆ తర్వాత దానిని డిలీట్ చేశాడు.కాగా, ప్రీతమ్ హత్య తర్వాత సోనియా ఢిల్లీ చేరుకున్నది. 2024 జూలై 20న భర్త కనిపించడంలేదని పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే అతడి గురించి ఏమీ తెలియలేదు. కొన్ని రోజుల తర్వాత ప్రీతమ్ ఆటోను రూ.4.5 లక్షలకు సోనియా అమ్మేసింది. అలాగే భర్త మొబైల్ ఫోన్‌ను ప్రియుడు రోహిత్‌కు ఇచ్చింది. అయితే కొంతకాలం పాటు అతడు దానిని వినియోగించలేదు.మరోవైపు కాలువలో గుర్తు తెలియని మృతదేహాన్ని హర్యానా పోలీసులు గుర్తించారు. అయితే అది ఎవరితో అన్నది తెలియలేదు. ఇటీవల ప్రీతమ్ మొబైల్ ఫోన్‌ను సోనిపట్‌లో వినియోగిస్తున్నట్లు తాజాగా ఢిల్లీ పోలీసులు గుర్తించారు. దీంతో ట్రేస్ చేసి రోహిత్‌ను అరెస్ట్ చేశారు.కాగా, తనతో వివాహేతర సంబంధం వల్ల భర్త ప్రీతమ్‌ను సోనియా హత్య చేయించిందని రోహిత్ తెలిపాడు. దీని కోసం విజయ్‌కు ఆమె డబ్బులు ఇచ్చిందని చెప్పాడు. దీంతో సోనియాను పోలీసులు అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న విజయ్ కోసం వెతుకుతున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. హత్య జరిగిన ఏడాది తర్వాత ఈ కేసును ఛేధించినట్లు వెల్లడించారు.

## పోలీస్ అధికారి ఇంట్లోకి వరద నీరు.



**లక్నో:** పోలీస్ అధికారి ఇంట్లోకి వరద నీరు ప్రవేశించింది. దీంతో చేసేదేమీ లేక ఆ నీటిలో పవిత్ర స్నానమాచరించారు. అలాగే పూజలు చేసి గంగా హారతి ఇచ్చారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది బీజేపీ పాలిత ఉత్తరప్రదేశ్‌లో ఈ సంఘటన జరిగింది. భారీ వర్షాలకు ప్రయాగ్‌రాజ్‌లోని గంగా, యమున నదులు పొంగి ప్రవహించాయి. దీంతో అనేక లోతట్టు ప్రాంతాలు మునిగిపోయాయి. పలు ఇళ్లను వరద నీరు ముంచెత్తింది.కాగా, సబ్ ఇన్‌స్పెక్టర్ చంద్రదీప్ నిషాద్ ఇంట్లోకి కూడా వరద నీరు ప్రవేశించింది. దీంతో ఆయన వినూత్నంగా స్పందించారు. తన ఇంటి వద్దకు వచ్చిన గంగా ప్రవాహానికి పూలు, పాలు అర్పించి పూజలు చేశారు. ఆ తర్వాత నడుం లోతున ఇంట్లోకి చేరిన నీటిలో పవిత్ర స్నానమాచరించారు. అలాగే గంగా హారతి ఇచ్చారు.మరోవైపు పోలీస్ అధికారి చంద్రదీప్ నిషాద్ ఈ వీడియో క్లిప్స్‌ను తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. దీంతో సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో నెటిజన్లు భిన్నంగా స్పందించారు. కొంతమంది ఆయన భక్తిని ప్రశంసించగా, మరికొందరు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంపై మండిపడ్డారు. 'ఈ గంగా తల్లి ఒక పేద వ్యక్తి ఇంటికి వస్తే మొత్తం ఇంటిని నాశనం చేస్తుంది. ఇది చాలా బాధాకరం' అని ఒకరు వ్యాఖ్యానించారు. 'ఇలాంటి నిస్సహాయత, అవినీతితో జీవించడాన్ని మన భారతీయులు నేర్చుకుంటారు. రాబోయే 5,000 సంవత్సరాలలో కూడా పరిస్థితి ఏమీ మారదు' అని మరొకరు విమర్శించారు.

## తదుపరి ఉపరాష్ట్రపతి ఎవరనే ప్రశ్నకు శశిథరూర్ ఏంచెప్పారంటే



**న్యూఢిల్లీ:** పహల్గాం ఉగ్రదాడిని ప్రపంచదేశాల్లో ఎండగట్టేందుకు అఖిల పక్ష ప్రతినిధి బృందాన్ని పంపాలని మోదీ ప్రభుత్వం అనుకున్నప్పుడు శశిథరూర్‌ను కేంద్రం ఎంపిక చేసింది. పార్టీని సంప్రదించకుండా శశిథరూర్‌ను ఎంపిక చేయడంపై కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తం చేసింది.జగదీప్ ధన్‌ఖడ్ ఇటీవల రాజీనామా చేయడంతో ఉప రాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది. ఇందుకు సంబంధించిన షెడ్యూల్ ఇటీవల విడుదలైంది. దీంతో తదుపరి ఉప రాష్ట్రపతి ఎవరవుతునారనే ఆసక్తి కరమైన చర్చ జరుగుతోంది. పలువురి పేర్లు సైతం వినపడుతున్నాయి. సంఖ్యా పరంగా బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే నామినేటెడ్ అభ్యర్థికే విజయావకాశాలు బలంగా ఉన్నాయని, అయితే ఈ ప్రక్రియలో విపక్షాలను అధికార పార్టీ సంప్రదించే అవకాశాలు ఉండొచ్చని వినిపిస్తోంది.దీనిపై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్‌ను మీడియా ఆదివారంనాడు ప్రశ్నించినప్పుడు ఫలితం అందరికీ తెలిసినదేనని, అధికార బీజేపీ సారథ్యంలోని ఎన్డీయేకే అనుకూలంగానే ఫలితం రావచ్చని ఆయన సమాధానమిచ్చారు. 'అధికార పార్టీ నామినేట్ చేసిన వ్యక్తికే ఉప రాష్ట్రపతి పదవి దక్కుతుందని అందరికీ తెలిసిన విషయమే. సభ్యుల లెక్కలు మనకు తెలిసినవే' అని అన్నారు. విపక్షాలను సంప్రదించే అవకాశాలపై అడిగినప్పుడు, అదెవరు చెప్పగలరు? సంప్రదిస్తారనే ఆశిస్తున్నామని చెప్పారు.శశిథరూర్ కాంగ్రెస్ పార్టీకి దూరమవుతూ బీజేపీకి దగ్గరవుతున్నారనే ప్రచారం కొద్దికాలంగా జరుగుతోంది. అందుకు బలంచేకూర్చే ఆసక్తికర పరిణామాలు కూడా చోటుచేసుకున్నాయి. పహల్గాం ఉగ్రదాడిని ప్రపంచదేశాల్లో ఎండగట్టేందుకు అఖిల పక్ష ప్రతినిధి బృందాన్ని పంపాలని మోదీ ప్రభుత్వం అనుకున్నప్పుడు శశిథరూర్‌ను కేంద్రం ఎంపిక చేసింది. పార్టీని సంప్రదించకుండా శశిథరూర్‌ను ఎంపిక చేయడంపై కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. శశిథరూర్ సైతం యుఎస్ పర్యటనలోనూ, ఇతర దేశాల్లో పర్యటన జరిపిన సమయాల్లోనూ మోదీ సమర్థతను ప్రశంసించారు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు శశిథరూర్ గ్లోబల్ డిప్లొమేట్‌గా, కాంగ్రెస్ సారథ్యంలోని యూపీఏ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. అయితే, గత వారంలో ఆపరేషన్ సిందూర్‌పై పార్లమెంటులో చర్చ జరిగినప్పుడు కాంగ్రెస్ తరఫు వక్తగా శశిథరూర్‌ను పార్టీ దూరంగా ఉంచింది.కాగా, ఉపరాష్ట్రపతి ఎన్నిక రాష్ట్రపతి ఎన్నికలా ఉండదని, రాష్ట్రపతి ఎన్నిక ప్రక్రియలో రాష్ట్ర అసెంబ్లీలు కూడా పాల్గొంటాయని, ఉపరాష్ట్రపతిని మాత్రం కేవలం పార్లమెంటు సభ్యులే ఎన్నుకుంటారని శశిథరూర్ వివరించారు. సంఖ్యాపరంగా ఎన్డీయేకు గెలుపు అంచులోనే ఉందని, అయినప్పటికీ ఈ ప్రక్రియలో భాగంగా విపక్షాలను సంప్రదించే అవకాశాలు ఉండొచ్చని తాను ఆశిస్తున్నానని చెప్పారు.సెప్టెంబర్ 9న ఎన్నికఉపరాష్ట్రపతి ఎన్నిక సెప్టెంబర్ 9న జరుగనుంది. కాంగ్రెస్ సారథ్యంలోని విపక్షం ఉమ్మడి అభ్యర్థిని బరిలోకి దింపే అవకాశం ఉంది. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే సైతం ఉమ్మడి అభ్యర్థిని పోటీకి దింపనుంది. ఎన్నిక అనివార్యమైతే సెప్టెంబర్ 9వ తేదీ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ పోలింగ్ నిర్వహిస్తారు. అదే రోజు ఫలితాలు ప్రకటిస్తారు. రాజ్యసభ, లోక్‌సభ ఎంపీలు ఓటింగ్‌లో పాల్గొంటారు. రాజ్యసభ నామినేటెడ్ సభ్యులకు సైతం ఓటు వేసే అర్హత ఉంటుంది. ఆ ప్రకారం రాజ్యసభకు ఎన్నికైన 233 మంది, 12 మంది నామినేటెడ్ సభ్యులు, లోక్‌సభలోని 543 మంది సభ్యులు ఓటింగ్‌లో పాల్గొంటారు.

## పటాన్చెరు నియోజకవర్గం భారతి నగర్ డివిజన్ పరిధిలోని బొంబాయి కాలనీలో శ్రావణ మాసం సందర్భంగా ఘనంగా నిర్వహించిన పోచమ్మ మరియు ఎల్లమ్మ బోనాల ఉత్సవాల







**పటాన్ చేరు :** పటాన్చెరు నియోజకవర్గం భారతి నగర్ డివిజన్ పరిధి లోని బొంబాయి కాలనీ లో శ్రావణ మాసం సందర్భంగా ఘనంగా నిర్వహించిన పోచమ్మ మరియు ఎల్లమ్మ బోనాల ఉత్సవాలలో శాసన సభ మాజీ ప్రోటెం చైర్మన్ భూపాల్ రెడ్డి గారు, పటాన్ చేరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి గారు, భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి గారు, రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య గారు, పటాన్చెరు మాజీ జడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు నరసింహ, విజయ్ గౌడ్, సతీష్, సామ్యూల్, వినయ్ కుమార్, శ్రీకాంత్, నరేష్ తదితరులు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఉత్సవాలకు స్థానికులు పెద్దఎత్తున హాజరై భక్తిశ్రద్ధలతో దేవతలకు బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు జగన్నాథ రెడ్డి,విష్ణు వర్ధన్ రెడ్డి,మహేందర్ రెడ్డి,వెంకట్ రెడ్డి,మహేష్,జానీ మరియు బి.ఆర్.ఎస్ మహిళా సర్కిల్ ప్రెసిడెంట్ రాణి యాదవ్ ,శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల హక్కులను కాలరాస్తున్న కూటమి ప్రభుత్వం

**నియంతల మారిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్... ఏఐఎస్ఎఫ్**



**ఆస్పరి :** ఆస్పరి లోని అంబేద్కర్ సర్కిల్ నందు అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో కూటమి నాయకులు చేస్తున్న అవినీతిని విద్యార్థి సంఘాలు బయటకు పెడుతారని అనే భయంతోనే ప్రభుత్వ పాఠశాలలలోకి ఆర్గనైజేషన్ అనుమతి ఇవ్వకూడదని,ప్రభుత్వ పాఠశాలలకు విరాళాలు ఇచ్చేవారు అనుమతి తీసుకోవాలని, ఎలాంటి సన్మానాలు చేయకూడదని,నిన్నటి రోజున రాష్ట్ర ప్రభుత్వం జారిచేసిన ఉత్తరాలను అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆస్పరి మండల సమితిగాగా ఖండిస్తున్నాం, గతంలో ఎన్నికల రాకముందుకు అదే ప్రభుత్వ పాఠశాలలో చుట్టూ తిరిగి విద్యార్థి తల్లిదండ్రులు మభ్యపెట్టి ఎన్నికలలో గెలిచిన విధానాన్ని మర్చిపోవద్దని వారు కూటమి ప్రభుత్వానికి గుర్తు చేశారు,ఈ ఉత్తరాలను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం తీసుకుని నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే విద్యార్థులను కలుపుకొని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చలో నారా లోకేష్ ఇంటిని ముట్టడిస్తాం తెలియజేస్తున్నాం..ద

## బండారు శ్రావణి జన్మదిన సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రెడ్లు పంపిణీ చేసిన.టిడిపి నాయకులు కాయల రమణ యాదవ్




**అనంతపురం :**అనంతపురం జిల్లా ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో శింగనమల శాసన సభ్యురాలు బండారు శ్రావణి శ్రీ జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కటింగ్ చేయడం జరిగింది. అనంతరం అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో రోగులకు బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సేవకురాలు నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణి సుఖ సంతోషాలతో ఆయుష్షు ఆరోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని దేవుని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ప్రజల కోసం నిత్యం సమస్యల మీద పోరాడుతున్న ఎమ్మెల్యే మరెన్నో ఉన్నత పదవులు పొందాలని కోరుకుంటున్నామన్నారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కాయల రమణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు బెల్లులు. మరియు వాహనాన్ని స్వాధీనం చేస్తున్న టీ నర్సాపురం పోలీసులు



**ఏలూరు జిల్లా**

:కేసులో నిందితుల అరెస్ట్ చేసిన టి నరసాపురం ఎస్ఐ జయ బాబు టీ నర్సాపురం మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన భూక్య భాస్కరరావు కు చెందిన 14 పొగాకు బేల్లు గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి గురి చేసిన ఘటనపై, తేదీ: 28.07.2025 నాడు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేసినాడు.ఈ మేరకు టీ నర్సాపురం పోలీస్ స్టేషన్ లో సి ఆర్ నెంబర్ 89/2025 గా కేసు నమోదు చేసి, ఎస్ఐ జయబాబు దర్యాప్తు చేసినారు టెక్నికల్ ఆధారాలను ఆధారంగా 4 నిందితులను గుర్తించి,వారి నుండి దొంగిలించిన పొగాకు బేల్లు మరియు నేరానికి ఉపయోగించిన అశోక్ లేలాండ్ వాహనాన్ని స్వాధీనం చేసుకొని, నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించారు.ఈ సందర్భంగా టీ నర్సాపురం ఎస్సై జయబాబు గారు మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, దొంగతనాలు, రౌడీయిజం లాంటి సంఘటనల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,ప్రజలు పోలీసులకు సహకరించాలనీ, శాంతి భద్రతలు కాపాడటానికి ప్రజలు సమష్టిగా ముందుకు వచ్చే సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా టీ నర్సాపురం ఎస్ఐ జయ బాబు గారి తెలియ చేసినారు

# అమెరికా ప్రతిష్టను మసకబార్చుతున్న 'ట్రంప్ టారీఫ్ వార్'

అమెరికా ట్రంప్ ఆధిపత్య ఆరాటంతో దాదాపు 70 దేశాల దిగుమతులపై అధిక సుంకాలు విధిస్తున్నట్లు రోజుకో ప్రకటన చేస్తూ, మతి భ్రమించినట్లు అవాకులు చెవాకులు విసురుతున్నారు. అమెరికా చేపట్టే ప్రతి చర్య తన స్వార్థపూరిత ధోరణిని రుజువు చేస్తున్నది. "మా ఇంటికి వస్తే ఏం తెస్తావు, మీ ఇంటికి వస్తే ఏం పెడతావు" అన్న చందంగా ఉన్నది నేటి అమెరికా డొనాల్డ్ ట్రంప్ ప్రవర్తన. ఇతర దేశాల నుంచి జరిగే దిగుమతులకు ఆ దేశం విధించే పన్నులను "టారీఫ్స్" లేదా "సుంకాలు"గా పేర్కొంటారు. విదేశీ వస్తువులు అమెరికాలో ప్రవేశించడానికి ఆ దేశం విధించే పన్నుల శాతాన్ని బట్టి ఇరుదేశాల మధ్య వస్తు వాణిజ్యాలు జరుగుతాయి. ఒక దేశ దిగుమతులపై 10 శాతం పన్ను విధించిన సందర్భంలో ప్రతి $ 10డాలర్లకు $ 1 డాలర్ పన్నును దిగుమతి చేసుకున్న కంపెనీ లేదా సంస్థ కట్టాల్సి ఉండడంతో ఆ వస్తువుకు ధర $ 11 డాలర్లుగా నిర్ణయించడం జరుగుతుంది.

**నామమాత్రంగా, నిస్సహాయంగా నిలుస్తున్న ఐరాస, డబ్ల్యూటిఓ:**

డొనాల్డ్ ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన క్షణం నుంచి ఆయన మాటలు, కదలికలు, నిర్ణయాలు తీవ్ర సంచనాలుగా, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష్టను దిగజార్చే విధంగా ఉంటున్నాయి. నేడు అమెరికా చేస్తున్న "సుంకాల యుద్ధం" లేదా "టారీఫ్ వార్" ప్రారంభం ఒక "అమెరికా విమోచన దినం" లేదా "లిబరేషన్ డే" అంటూ 100 రోజుల ట్రంప్ పాలన సందర్భంగా పిచ్చిపిచ్చి ప్రకటనలు చేస్తున్నారు. ప్రపంచ వాణిజ్య సంస్థ" లేదా "వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూటిఓ)"ను నామమాత్రపు సంస్థగా కొట్టిపారేస్తూ, అంతర్జాతీయంగా పరువు తీసుకుంటున్నారు. ప్రపంచ వాణిజ్య అడ్డంకులను అధిగమిస్తూ ఎగుమతులు-దిగుమతులకు ఊతం ఇస్తూ, సుస్థిర అంతర్జాత వాణిజ్య విపణి స్వేచ్ఛను పరిరక్షించాలనే సదుద్దేశంతో 1995లో వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేయబడింది. ఇటీవల జెనీవాలో జరిగిన డబ్ల్యూటిఓ 30వ సమావేశం జరగడం, పలు అంతర్జాతీయ వాణిజ్య అంశాలను చర్చించడం జరిగిన విషయం మనకు తెలుసు. డబ్ల్యూటిఓ సంస్థ "చైనా పక్షపాతి"గా పని చేస్తున్నదని ట్రంప్ కూతలు కూస్తున్నారు. నేడు కొనసాగుతున్న ఇజ్రాయిల్-గాజా యుద్ధం, ఉక్రెయిన్-రష్యా భీకర పోరాటం నేపథ్యంలో ఐక్యరాజ్యసమితితో పాటు ప్రపంచ వాణిజ్య సంస్థ కూడా నామమాత్రంగా, క్రియాశీలత కొరవడిన పేపర్ టైగర్స్ వలె నిస్సహాయంగా నిలుస్తున్నాయి.

**విమర్శలకు దారితీస్తున్న ట్రంప్ సుంకాల యుద్ధం:**

అమెరికా డిక్షనరీలో అత్యంత ఇష్టమైన పదం "సుంకం" లేదా "టారీఫ్" అంటున్నారు షార్ట్ టెంపర్ ట్రంప్. పలు దేశాల దిగుమతులపై 10 శాతం సుంకాలు విధించడమే కాకుండా ఇండియా లాంటి దేశాలపై "రెసిప్రోకల్ టారీఫ్" లేదా "పరస్పర సహకార సుంకాలు" విధిస్తున్నది. రష్యా నుంచి రక్షణ సామాగ్రి,ముడి చమురులతో పాటు ఇతర దిగుమతులు చేసుకోవడాన్ని ఆపి వేయాలని అమెరికా ఇండియాకు సూచిస్తూ, వినని యెడల రెసిప్రోకల్ టారీఫ్స్ విధిస్తామని బెదిరిస్తున్నారు. "అమెరికాను సంపన్న దేశంగా తిరిగి నిలుపుతా" అంటూ వివిధ దేశాలపై (10 నుంచి 41 శాతం వరకు) సుంకాల కత్తులు దూస్తున్నారు. తాజాగా ఇండియా దిగుమతులపై 25 శాతం రెసిప్రోకల్ టారీఫ్ విధించినట్లు ట్రంప్ ప్రకటన చేయడంతో పాటు పాకిస్థాన్ దిగుమతులపై గతంలో విధించిన 29 శాతం సుంకాన్ని 19 శాతం వరకు తగ్గిస్తున్నట్లు తెలిపారు.ఇదే సందర్భంగా 01 ఆగష్టు 2025 నుంచి "హాటెస్ట్ కంట్రీలు" అయిన కెనడాపై 35 శాతం, బ్రెజిల్‌పై 50 శాతం, స్విస్జర్లాండ్‌పై 39 శాతం వరకు సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు.

**"మాకు లాభం - మీకు నష్టం" అంటూ అమెరికా నిర్ణయాలు:**

డొనాల్డ్ ట్రంప్‌కు ఇష్టమైన నినాదంగా "సుంకాలతో అమెరికాను అత్యున్నత, సంపన్న దేశం"గా నిలుపుతానంటూ మతిభ్రమించినట్లు ప్రకటనలు కుమ్మరిస్తున్నారు. ఇతర దేశాల రక్తాన్ని పీల్చి తాను సంపన్న దేశంగా నిలవాలని అమెరికా కలలు కంటున్నది. అగ్రరాజ్యం పోకడలు అడుక్కుతినే బిచ్చగాళ్ల వలె, సుంకాల హెచ్చరికల రూపంలో దేశాలను తన ఆధీనంలోకి తెచ్చుకునే చావు తెలివిని ప్రదర్శిస్తున్నట్లు కనిపిస్తున్నది. తాను చేస్తున్న సుంకాల యుద్ధంతో అమెరికాలో ఉత్పత్తుల పెరుగుదల, ఉద్యోగ కల్పన, వాణిజ్య లోటు భర్తీ, పెట్టుబడులు పెంచుకోవడానికి ఉపయుక్తంగా ఉంటాయంటా ట్రంప్ అతి గర్వంగా ప్రకటనలు కుమ్మరిస్తున్నారు. సంపన్న అగ్రరాజ్యంగా అమెరికా నిత్యం స్వార్థమే పరమావధిగా పావులు కదపడం కొత్తేమీ కాదు. అమెరికా తీసుకునే ప్రతి నిర్ణయం తనకు విజయాన్ని, పరాయి దేశానికి నష్టాన్ని కలిగించే విధంగా "విన్ - లూజ్ (యూఎస్ విజయం. - పొరుగు దేశ అపజయం)" మంత్రాన్ని జపిస్తున్నది. ఒక అగ్రరాజ్యంగా లోక కళ్యాణానికి ఉపయుక్తంగా విన్ - విన్ (అమెరికాకు లాభం - పొరుగు దేశానికి లాభం) పరిస్థితులను కల్పించాల్సి ఉన్న తరుణంలో "విన్ - లూజ్ "నిర్ణయాలను అతి తెలివిగా ప్రయోగిస్తున్నది.

**ప్రపంచ నాయకుడిగా ట్రంప్‌కు 44 శాతం అమోదం, 50 శాతం అసమ్మతి:**

అమెరికా నేడు అన్ని దేశాలను వినియోగదారుడిగా వ్యాపార దృష్టితో చూస్తున్నది. తన ప్రయోజనాలే ఊపిరిగా, అల్పాదాయ దేశాల నుంచి సహితం లాభం పొందడానికి సిద్ధంగా ఉన్నది. ప్రపంచ దేశాల నుంచి రక్తాన్ని పీల్చే జలగ వలె అమెరికా అవతరించింది. అంతర్జాతీయ విపణిలో చులకనై పోతున్నది. మానవత్వాన్ని,ప్రపంచ శాంతిని మరిచి తన లాభమే బ్రహ్మాస్త్రంగా పావులు కదుపుతున్నది. ట్రంప్ ప్రకటించిన సుంకాల అస్త్రం తనకే కీడును చేయనుందని కూడా నిపుణులు అంచనా వేస్తున్నారు. అందవల్లనే కాబోలు ఇటీవల ప్రకటించిన ప్రపంచ ప్రజాదరణ కలిగిన నాయకుల జాబితాలో ట్రంప్ 8వ స్థానంలో నిలుస్తూ, 44 శాతం ప్రజల ఆమోదాన్ని 50 శాతం అసమ్మతిని మూటగట్టుకున్నారు. అనగా, ఒకవేళ నేడు అమెరికాలో ఎన్నికలే జరిగితే ట్రంప్ ఓటమి ఖాయమని తెలుస్తున్నది.నేడు అమెరికా చేస్తున్న సుంకాల యుద్ధంతో ప్రపంచ దేశాలన్నీ వ్యతిరేకం కావడం, అమెరికాను ఏకాకిని చేయడం జరిగే అవకాశాలు కూడా లేకపోలేదని నమ్మే ప్రజల సంఖ్య పెరుగుతోంది.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# వివక్ష విష వలయంలో సింగిల్ వర్కింగ్ మహిళలు

**(04 ఆగస్టు "సింగిల్ వర్కింగ్ వూమెన్స్ దినం" సందర్భంగా)**

మహిళలు అంటేనే మగమహారాజులకు చులకన. పురుషాధిక్య సమాజంలో మహిళ నేటికీ ద్వితీయ శ్రేణి పౌరురాలే. బాలికలు, యువతులు, మహిళల పట్ల మృగాళ్ల చూపులు నేటికీ ముళ్ల వలె గుచ్చుకుంటున్నాయి. లైంగిక హింసలు జరుగుతూనే ఉన్నాయి. వివిధ ఉద్యోగ ఉపాధులు, పలు రకాల పనులు చేసుకుంటున్న మహిళలకు భద్రత కరువు అవుతున్నది. పని ప్రదేశంలో వివక్ష కోరలు విప్పుతున్నారు. కాలక్రమంలో క్రమంగా సమాజ దృక్కోణం మారుతోంది. నేటి విద్యాధికులైన మహిళలకు కొంత ఆదరణ పెరుగుతోంది. నేటి డిజిటల్ యుగంలో వర్కింగ్ వూమెన్స్ లేదా పని చేస్తున్న మహిళలు పలు రకాల సమస్యలకు లోనవుతున్నారని పలు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. తమ తమ ఉద్యోగ ఉపాధుల్లో ఉన్న సింగిల్ వర్కింగ్ మహిళల వేదనలు వర్ణనాతీతం. పురుషులు లేదా వివాహిత మహిళలతో ధీటుగా లేదా మెరుగైన సేవలు చేస్తున్న ఒంటరి మహిళల సమస్యలు మరింత జటిలంగా ఉన్నాయి.

**సింగిల్ వర్కింగ్ వుమెన్స్ దినం-2025 :**

వివాహం కాని లేదా చేసుకోని మహిళలు, వితంతువులు పనుల చేసుకుంటున్న వారిని "సింగిల్ వర్కింగ్ వుమెన్స్" లేదా "పనులు చేసుకుంటున్న ఒంటరి మహిళలు" అని పిలుస్తున్నాం. పలు వర్కింగ్ నూనెని తమ కుటుంబ భారాలను మోస్తూ వృత్తిలో సహితం రాణిస్తున్నారు. ఇలాంటి సింగిల్ వర్కింగ్ వూమెన్స్ పట్ల సమాజం పలు అపోహలను కలిగి వారిని కించపరచడం జరుగుతోంది." బార్బారా పైనే" అను వ్యక్తి చొరవతో సింగిల్ వర్కింగ్ వుమెన్స్ సమస్యల పట్ల అవగాహన కలిగిస్తూ, వారికి ప్రోత్సహించడానికి లేదా అభినందించడానికి ప్రతి ఏట 04 ఆగస్టు రోజున "సింగిల్ వర్కింగ్ వుమెన్స్ దినం" పాటించడం జరుగుతోంది. సింగిల్ వర్కింగ్ వుమెన్స్ చేస్తున్న కృషి, నమోదు చేసుకుంటున్న విజయాలు, బలాలు, ఎపిక్, సృజన, ధైర్యం, ఆత్మవిశ్వాసం లాంటివి గుర్తించకుండా లింగ వివక్ష చీరడం సోచనీయం. వృత్తిలో నిబద్ధత, కుటుంబ భారం మోయడం, వ్యక్తిగత జీవితాన్ని గడపడంలో సమతుల్యతను చూపడం ఒక ప్రశంసనీయ అనుభవం.

**భారత్‌లో సింగిల్ వర్కింగ్ వుమెన్స్ సమస్యలు:**

సింగిల్ వర్కింగ్ వుమెన్స్ సమస్యలు భారతంలో అధికంగానే ఉన్నాయి. సామాజిక దురభిప్రాయాలు, భద్రత చిక్కులు, వృత్తితో పాటు కుటుంబ వ్యక్తిగత పనుల మధ్య సమతుల్యత లోపించడం, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు, చిన్నచూపు చూడడం, అతి తక్కువ వేతనాలు ఇవ్వడం,వివాహం కాలేదని ఎగతాళిగా చూడటం,ఆర్థిక అభద్రత, విజేతలైన సింగిల్ వర్కింగ్ వుమెన్స్‌కు తగిన గుర్తింపు ఇవ్వకపోవడం,సమాజ నిరాదరణకు గురవడం, పనిలో పదోన్నతులు కల్పించకపోవడం లాంటి పలు సమాళ్లను నేటి భారత ఒంటరి మహిళలు ఎదుర్కొంటున్నారు.ఈ విధమైన వివక్షలను ఎదుర్కొంటున్న సింగిల్ వర్కింగ్ వుమెన్స్ మానసిక ఒత్తిడి, ఆందోళన లాంటి అనారోగ్యాలకు దగ్గర అవుతున్నారు. వ్యక్తిగత విషయాలు,కుటుంబ సభ్యుల సమస్యలు, వృత్తిలో వేధింపులు లాంటివి పెరగడంతో సింగిల్ వర్కింగ్ వుమెన్స్ బతుకులు దుర్భరంగా మారుతున్నాయి. ఇలాంటి సింగిల్ వర్కింగ్ వుమెన్స్ పట్ల పౌర సమాజం తగిన విధంగా ఆదరిం చడం,వారి సేవలను కొనియాడడం, వారికి అవసర చేయూతను ఇవ్వడం జరగాలి. సింగిల్ వర్కింగ్ వుమెన్స్ పిల్లలకు తగిన అవకాశాలు కల్పించడం కొనసాగాలి. సింగిల్ వర్కింగ్ వుమెన్స్ పట్ల మానవ దృక్కోణం మారాలి, వారికి అండగా పౌర సమాజం నిలవాలి.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# ప్రశ్నించే విద్యార్థి గొంతుకను ఉరితాడు వేస్తున్న కూటమి (NDA) ప్రభుత్వం

**విద్యార్థుల సమస్యలపై విద్యార్థి సంఘల నాయకులు పోరాటాలు చేయకూడదా?**
**ప్రభుత్వ ఉత్తర్వులు ప్రజాస్వామ్య విరుద్ధం..**
**పాఠశాలల్లో విద్యార్థి సంఘాల ప్రవేశాన్ని నిషేధించిన ప్రభుత్వ ఉత్తర్వులను దగ్ధం చేసిన గుంతకల్లు ఏఐఎస్ఎఫ్ నాయకులు.**
**ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు తప్పవని హెచ్చరిక**
**ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్**





**గుంటకల్ :**గుంతకల్లు టౌన్ :::::అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గుంతకల్ పట్టణంలో ఉన్నటువంటి అజంత సర్కిల్ నందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్ మాట్లాడుతూ విద్యాసంస్థలలో విద్యార్థి సంఘాల నాయకులను అనుమతి లేదు అని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది . దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి అదేవిదంగా విద్యార్థుల సమస్యల పరిష్కారానికి విద్యార్థుల హక్కుల కోసం విద్యారంగంలో ఉన్న అన్యాయాలపై పోరాటాలు చేస్తున్న విద్యార్థి సంఘాలను అణువుదొక్కే విధంగా ఈ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది ఈ విద్యార్థి సంఘాలు రాజకీయం కోసం కాదని, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి, హక్కుల కోసం, విద్యా రంగంలో ఉన్న అన్యాయాలపై పోరాటాలు నిర్వహిస్తాయని. ఈ పద్ధతిలో విద్యార్థి సంఘాలపై నిషేధం విధించడం ప్రధానంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ , కార్పొరేట్ పాఠశాలలన్నీ కూటమి ప్రభుత్వ నాయకులవేనని శ్రీ చైతన్య నారాయణ భాష్యం ఈ పాఠశాలల ఫీజుల దోపిడీని పుస్తకాలను అధిక ధరలు అమ్మకోవడానికీ, విద్యను వ్యాపారం చేసుకోవడానికి వారు మేలుకోసమే ఉత్తర్వులని అన్నారు.. విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు, ప్రజా జీవితంపై అవగాహన, హక్కులు మరియు బాధ్యతలను విద్యార్థి సంఘాలు తెలియచేస్తాయయి ఈ ఉత్తర్వులు విద్యార్థి హక్కులపై దాడిగా భావిస్తూ, తక్షణమే వెనక్కి తీసుకోవాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన విద్యార్థి ఉద్యమాలు చెప్పడతామని హెచ్చరించారు ఈ నిర్ణయం ప్రభుత్వ నియంతృత్వ ధోరణిని ప్రతిబింబిస్తోందని, ఇది విద్యార్థుల అభివృద్ధికి పూర్తిగా విరుద్ధమని పేర్కొన్నారు. "విద్యార్థి సంఘాలను అణచివేయడమే లక్ష్యంగా ఉన్న ఈ ఉత్తర్వులు ఆమోదయోగ్యమయ్యే ప్రకారం లేవని. అన్ని ప్రజాస్వామ్యవాద శక్తులు ఈ దుర్నీతికి వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధం కావాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు రోహిత్ పట్టణ సహాయ కార్యదర్శి ఫర్హన్ ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు శంకరప్ప ప్రవీణ్ రంజిత్ నాయక్ వంశీ మల్లీఖర్జున ప్రవీణ్ నాయక్ రియాజ్ పండు అంజి అనిల్ మోహన్ తదితరులు పాల్గొన్నారు

# సమస్యను పరిష్కరించిన టి.డి.పి. నాయకులు, జె.సి.అభిమానులు





**యాడికి :**సుపరిపాలనలో తొలి అడుగు పర్యటన లో యాడికి లాలప్ప కాలనీలో వచ్చిన స్పీడ్ బ్రేకర్ల సమస్యలను పరిష్కారం చేసిన జె.సి.అభిమానులు మరియు టిడిపి నాయకులు.. గత సోమవారం సుపరి పాలనలో తొలి అడుగులో భాగంగా లాలెప్ప కాలనీలో టిడిపి నాయకులు మరియు జె.సి. అభిమానులు పర్యటించినప్పుడు ఆ కాలనీలో కొద్దిమంది స్పీడ్ బ్రేకర్ల సమస్య ఉందని ఎదురెదురు సందులో ఉన్న పిల్లలు వచ్చినప్పుడు వెహికల్స్ నుంచి మోటార్ వాహనాల నుండి సమస్యలు ఎదురవుతున్నాయని, యాక్సిడెంట్లు అవుతున్నాయని కాబట్టి ఆ కాలనీలో మూడు చోట్ల స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరగా, తక్షణమే స్పందించిన జె.సి. అభిమాని విశ్వం మన గౌరవ ఎమ్మెల్యే శ్రీ జె.సి. అస్మిత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు మూడు చోట్ల స్పీడ్ బ్రేకర్లను వేయించడం జరిగినది.. దీనిపట్ల కాలనీవాసులు శ్రీధర్, కిషోర్, గురు, విజయ్, నాగేంద్ర, కుండా లక్ష్మి నారాయణ, మధు, శివ హర్షం వ్యక్తం చేస్తూ, ఎన్నో సార్లు అధికారులకు అర్జీలు ఇచ్చినా సమస్య తీరలేదని,సమస్య ను చెప్పిన వారంలోపే తీర్చిన జె.సి. అభిమానులకు, టీ.డీ.పీ. నాయకులకు కృతజ్ఞతలు తెలియ జేశారు..అలాగే ఆ కాలనీలో ఉన్న కాలువను శుభ్రం చేసి, చిన్న చిన్న సమస్య లను పరిష్కరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ వెలిగండ్ల ఆదినారాయణ, బీ.సీ. సెల్ మండల కన్వీనర్ తిరంపురం నీలకంఠ,రామచంద్ర,సుభాన్,గుండా నారాయణస్వామి, వెంకట స్వామి, గన్నే రమేష్,పోలా రామాంజినేయులు, క్లస్టర్ ఇంచార్జ్ మాయకుంట్ల నారాయణస్వామి, పూల తోట రవి, రహమతుల్లా,చాంద్ బాషా, తిరుమలేష్, శివ, చందు,కరీం, మేకల రామాంజి, రమణ, లల్లూ,గిల్లి పాల్గొన్నారు

## రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు



**అల్లూరి జిల్లా :** గ్రామస్థాయిలో ఎవరైనా రైతులకు ఆధార లోపాలు వలన కానీ, మ్యుటేషన్ వలన కానీ అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు పడకపోతే రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు. డబ్బులు పడని రైతులు వెంటనే ఆధార్ సీడింగ్ చేయించుకోవాలని, తహసిల్దార్ కార్యాలయంలో మోటిషన్లు సరి చేయించుకోవాలని సూచించారు. అనంతరం గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులకు ఫిర్యాదు చేయాలని రైతులను కోరారు.

## డబ్బులు రాలేదా?... ఇలా చేయండి.



**అల్లూరు జిల్లా :** ఏపీ: అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం నిన్న రైతులకు రూ,5000 జమ చేసింది. ఈ నగదు కొందరి ఖాతాల్లో జమ కాలేదు. అలాంటి రైతులంతా కారణాలు తెలుసుకొని, సమస్యలు పరిష్కరించుకుంటే నిధులు జమ చేస్తామని వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీలో తెలిపారు. ఇవాల్టి నుంచి రైతులంతా రైతు సేవ కేంద్రాలలో అర్జీలు పెట్టుకుని, ఎన్ పి సి ఐ యాక్టివ్ లేని వారు, బ్యాంకులకు వెళ్లి సరి చేసుకోవాలని, ఈ కేవైసీ పూర్తి చేయాలని సూచించారు.

## పుట్లూరు మండలం వ్యాప్తంగా మంచినీటి సమస్య తీర్చండి ఎమ్మెల్యే కి కుందు శ్రీనివాస్ రెడ్డి విన్నపం



**అనంతపురం :** బిజెపిశింగనమల నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ శింగనమల నియోజకవర్గం, అసెంబ్లి కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో నిట్టురు నుండి పుట్లూరు వయా గరుగుచింతల పల్లి,కోమటి కుంట్ల,గోపరాజు పల్లి,బాలాపురము, చింతలపల్లి త్రాగు నీటి పైపు లైన్లు పరిశీలించడం జరిగింది. అక్కడ ఉన్న పైపు లైన్ల గుండా తాగు నీరు ప్రవహించడం లేదు.ఇది పుట్లూరు మండలములో నిట్టూర్ నుండి పుట్లూరు వస్తున్న నీరు గోపరాజు పల్లి కి నాలుగు రోజుల కొకసారి వస్తున్నాయి.అక్కడ నుండి బలపురం, చింత లపల్లి,పుట్లూరు త్రాగు నీరు చేరడం లేదు. ఈ త్రాగు నీరు లేక ప్రజలు అందరూ చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని ఆర్ డబ్ల్యూ ఎస్ డిపార్టుమెంటు వారికి,మరియు శింగనమల నియోజకవర్గం ఎంఎల్ఏ బండారు శ్రావణి కి వెంటనే ఈ సమస్యను తీర్చాలని,పత్రిక ముకంగా భారతీయ జనతా పార్టీ నాయకులు తెలియజేయడం జరుగుతున్నది. కార్యక్రమంలో బిజెపి నాయకులు మధుసూదన్ రెడ్డి, ధనాంజనేయులు, రామ శేఖర్ రెడ్డి, రాధాకృష్ణ, శ్రీరాములు, రామచంద్రారెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## రీకాలింగ్ మ్యానిఫెస్టో చంద్రబాబు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి సర్పంచ్ సాకే రామాంజనేయులు




**అనంతపురం :** నార్పల మండలం దుర్గం, శిద్ధరాచర్ల, గొల్లపల్లి, బండ్లపల్లి గ్రామాలలో జరిగే రీకాల్ చంద్రబాబు స్ మ్యానిఫెస్టో గుర్తుకు చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్ఆర్సిపి జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి సాకే రామాంజనేయులు పత్రికా విలేకరుల సమావేశంలో తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సింగనమల సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ ఆదేశాల మేరకు మండల కన్వీనర్ ఖాదర్ వలీ ఖాన్ ఆధ్వర్యంలోఈ కార్యక్రమం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి హాజరవుతున్నారు కావున ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు జడ్పిటిసి సర్పంచులుఎంపీటీసీలు వైయస్సార్సీపి అనుబంధ విభాగాల నాయకులు కార్యకర్తలు బూతు కన్వీనర్లు బూత్ కమిటీ సభ్యులు వైఎస్ఆర్సిపి పార్టీ సానుభూతిపరులు మండల స్థాయి నాయకులు గ్రామస్థాయి నాయకులు అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరడం జరిగింది

## ఏలూరు: ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు: మంత్రి పార్థసారథి




**ఏలూరు జిల్లా :** ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పనులే జగన్ ఫ్రస్ట్రేషన్కి కారణమని మంత్రి పార్థసారథి అన్నారు.ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పింఛన్లకు రూ.40 వేల కోట్లు, తల్లికి వందనానికి రూ.10 వేల కోట్లు ఖర్చు చేసాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం. రైతుల ఖాతాల్లో రూ.3200 కోట్లు జమ చేశాం. 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశాం. ఇవన్నీ సంక్షేమమే కాదా అని ప్రశ్నించారు.

## అల్లూరి: గొండోలు వద్ద యాక్సిడెంట్ ఒకరు మృతి



**అడ్డతీగల : 04:** అడ్డతీగల మండలం గుం డోలు గ్రామం వద్ద ఆదివా రం యాక్సిడెంట్ జరిగింది. మోటార్ సైకిల్ పై వెళుతున్న ఇద్దరు వ్యక్తులు రోడ్డుమీద నుంచున్న బేలం రామ య్యమ్మ 53. సంవత్సరాలు. అనే మహిళను ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో బేలం రామయ్యమ్మ అక్కడకు అక్కడే మరణించిందని స్థానికులు తెలిపారు. మృతదేహాన్ని అడ్డతీగల ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అడ్డతీగల ఎస్సై వినోద్ కుమార్ మీడియాకు తెలిపారు.

## యుద్ధ ప్రాతిపదికన తాగునీటి పైప్ లైన్ మరమ్మతులు మరమ్మత్తు పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే పరిటాల సునీత





**అనంతపురం :** ప్రజలు, వాహనదారులు ఈ అసౌకర్యాన్ని అర్థం చేసుకోవాలని ఎమ్మెల్యే సునీతకోరారు అనంతపురం నగరంలోని ఆర్డీటీ స్టేడియం వద్ద తాగునీటి పైప్ లైన పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేశారు. ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు ఆర్.డబ్ల్యూఎస్, నేషనల్ హైవే, పోలీసు, మండల పరిషత్ అధికారులు, సిబ్బంది రెండు రోజుల పాటు శ్రమించి ఈ పనులను పూర్తి చేశారు. అనంతపురం రూరల్ పరిధిలోని చియ్యేడు, ఆకుతోటపల్లి, ఎస్కేయూనివర్శిటీ, ఇటుకలపల్లి,చిన్నకుంట,కృష్ణంరెడ్డిపల్లి గ్రామాలకు సీపీడబ్ల్యూఎస్ స్కీమ్ ద్వారా నీరు సరఫరా అవుతోంది. అయితే ఆర్డీటీ స్టేడియం వద్ద ఈ తాగునీటి పైప్ లైన్ పగిలింది. విషయం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులను అప్రమత్తం చేశారు. ముందుగా గ్రామస్థులకు తాగునీటి సరఫరాకు అంతరాయం ఉంటుందని సమాచారం అందించారు. వెంటనే అధికార యంత్రాంగాన్ని మొత్తం రంగంలోకి దింపారు. పైప్ లైన్ పనులు భారీ యంత్రాలతో చేయాల్సి ఉండటం.. అందునా బెంగళూరు, చెన్నై హైవేల మార్గం కావడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఉంటుందని భావించారు. అందరికీ ముందస్తు సమాచారం అందించి గత నెల 26న అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి వెళ్లి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. వారం రోజుల లోపు ట్రాఫిక్ సమస్య లేకుండా మరమ్మతు పనులు చేపట్టాలని ఆదేశించారు. శనివారం సాయంత్రం 7గంటల నుంచి పనులు ప్రారంభించారు. అనంతపురం నగరం నుంచి పంగల్ రోడ్డు వైపు, పంగల్ రోడ్డు నుంచి అనంతపురం నగరం వైపు వాహనాలు రాకుండా ట్రాఫిక్ మళ్లించారు. వాహనాలన్నీ రాప్తాడు మీదుగా అనంతపురం వచ్చేలా చూశారు. శనివారం సాయంత్రం 7గంటల నుంచి తెల్లవారుజామున 2గంటల లోపు ఒక దశ మరమ్మతులను పూర్తి చేశారు. అప్పటి నుంచి కృష్ణంరెడ్డి పల్లి, చియ్యేడుకు నీరు పంపింగ్ ప్రారంభించారు.ఆ తర్వాత మరమ్మతులను ఆపకుండా కొనసాగిస్తూ ఆదివారం మధ్యాహ్నం 2గంటలకు పూర్తి చేశారు. అప్పుడు ఆకుతోటపల్లి, చిన్నపల్లి, ఎస్కేయూనివర్శిటీకి, ఇటుకలపల్లికి నీరు పంపింగ్ ప్రారంభించారు. ఈ పనులను రెండు రోజుల పాటు ఎమ్మెల్యే పర్యవేక్షిస్తున్నారు. ఆదివారం సాయంత్రం స్వయంగా అక్కడికి వెళ్లి పైప్ లైన్ ను పరిశీలించారు. అన్ని గ్రామాలకు నీరు సక్రమంగా సరఫరా అవుతోందా లేదా అన్నది ఆరా తీశారు. భవిష్యత్ లో పైప్ లైన్ భద్రత గురించి అధికారులను ఆరా తీశారు. మరోసారి ఇలాంటివి జరగకుండా చూసుకోవాలన్నారు. ఎక్కడ ఇబ్బంది వచ్చే అవకాశం ఉందని తెలిసినా ముందస్తుగానే పనులు చేపట్టాలన్నారు. రెండు రోజుల పాటు ప్రజలకు, వాహన దారులకు కొంత వరకు అసౌకర్యం ఏర్పడిందని.మరమ్మతు పనుల దృష్ట్యా వారు కూడా అర్థం చేసుకోవాలని కోరారు.

## 20 ఇయర్స్ జైలు ప్లానింగ్ అంటే హత్యలు చేస్తావాఅలాంటి ఆలోచనలు మానుకో ప్రకాష్ రెడ్డి జాగ్రత్తగా ఉండు పరిటాల సునీత హెచ్చరిక



**అనంతపురం :** 20 ఇయర్స్ జైలు ప్లానింగ్ అంటే అత్యలు చేస్తావా అలాంటి ఆలోచనలు మానుకో ప్రకాష్ రెడ్డి జాగ్రత్తగా ఉండు చరిత్రను వక్రీకరించి రెచ్చగొడుతున్నావ్. పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారునీలాగా మీ అధినేతకు, మీ ఛానల్ కు విలువలు విశ్వసనీయతలు లేవుమహిళల్ని కించపరిచిన వారికి పరామర్శలా.జగన్ పై సునీత మండిపడ్డారు 20సంవత్సరాల పాటు జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానంటూ ప్రకాష్ రెడ్డి బహిరంగంగా మాట్లాడుతున్నారంటే.మళ్లీ హత్యలు చేసేందుకు సిద్ధమైనట్టు కనిపిస్తోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి చేసిన వ్యాఖ్యల మీద ఆమె తీవ్రంగా స్పందించారు. తన క్యాంప్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ 20ఏళ్లు జైలులో ఉండాలంటే హత్యలు చేసే వెళ్లాలి.అలాంటి ఆలోచనలు ఏమైనా ఉంటే మానుకొని జాగ్రత్తగా ఉండు ప్రకాష్ రెడ్డి అంటూ హెచ్చరించారు. మేము నీలాగా ఆలోచిస్తే.నువ్వు ఇంత స్వేచ్ఛగా మాట్లాడగలుగుతావా అని ప్రశ్నించారు. గతంలో జరిగిన చరిత్రను వక్రీకరిస్తూ... మీ పార్టీ నాయకులు, కార్యకర్తలను రెచ్చగొడుతున్నావంటూ మండిపడ్డారు. పరిటాల రవి తన ప్రాంతానికి ఏం చేశారు.. ప్రజలకు ఎలాంటి పరిస్థితుల్లో అండగా నిలిచారన్నది ఎవర్నడిగినా చెబుతారన్నారు. నువ్వు చేసిన పాపాలు పండాయని జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు.మా ప్రభుత్వంలో అంతా చట్ట ప్రకారం ఉంటుంది కాబట్టే.నీ జైలు బాటకు కాస్త సమయం పడుతోందన్నారు. మేము నీలా అధికారాన్ని అడ్డం పెట్టుకుని.. దౌర్జన్యాలు, దోపిడీలు చేయలేదన్నారు. నన్ను చూసి ప్రజలు, టీడీపీ నాయకులు భయపడటం లేదని.తప్పు చేసి నీలాగా తప్పించుకుని తిరుగుతున్న వారే భయపడుతున్నారన్నారు. తప్పులు చేసి, దౌర్జన్యాలు, బెదిరింపులకు పాల్పడే వారికి ఎప్పటికీ నేను నా కుమారుడు సింహాస్వప్నమేనని.ఇందులో ఎలాంటి మార్పు ఉండదన్నారు. అది మాకు పరిటాల రవి నుంచి వారసత్వంగా వచ్చిందన్నారు. మేము ఎవర్నైనా బెదిరించి ఉంటే చూపించాలని సవాల్ విసిరారు. రైతుల గురించి ప్రేమ ఒలకబోస్తున్న నువ్వు ఐదేళ్లలో ఎందుకు పేరూరు ప్రాజెక్టు విషయంలో ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదని నిలదీశారు. రాక్రీట్ సంస్థ ద్వారా పేదలు, ప్రభుత్వ సొమ్ము దోపిడీ చేసి.ఇప్పుడు తగుదనమ్మా అంటూ బయలుదేరావని విమర్శలు చేశారు. ఇప్పటికైనా హత్యా రాజకీయాలు, రెచ్చగొట్టే చర్యలు మానుకుని.ప్రజలకు ఏం చేస్తున్నామన్న దానిపై మాట్లాడితే బాగుంటుందని సునీత హితవు పలికారు.మహిళల్ని కించపరిచిన వారికి పరామర్శలా.మాట్లాడితే విలువలు విశ్వసనీయత అనే జగన్ రెడ్డి ఒక మహిళా ఎమ్మెల్యేను సభ్య సమాజం తలదించుకునేలా ఒక వ్యక్తి మాట్లాడితే.అతన్ని పరామర్శించేందుకు నెల్లూరు జిల్లాకు వెళ్లారని ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డిని ఎందుకు పరామర్శించేందుకు వెళ్లావో సూటిగా సమాధానం చెప్పగలవా అంటూ నిలదీశారు. పైగా అక్కడికి వెళ్లి నిస్సిగ్గుగా ప్రభుత్వంపై నిందలు వేసిన జగన్ రెడ్డి తీరు చూసిన మహిళలు అసహ్యించుకున్నారన్నారు. మహిళలను గౌరవించలేని వైసీపీ పార్టీని చూసి ప్రజలు ఛీదరించుకుంటున్నారని.ఒక్క సారి ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. ఆస్తి కోసం తల్లి, చెల్లి మీద వేసిన కేసులో విజయం సాధించిన వీరుడు లా కనీసం మానవత్వం లేకుండా ప్రచారం చేసుకుంటున్న నీకు విలువలు, విశ్వసనీయత ఉన్నాయా అని నిలదీశారు. సాక్షి పత్రికలో వస్తున్న వార్తలు చూస్తుంటే జనం అసహ్యించుకుంటున్నారని.ఇది విలువలు గురించి మాట్లాడే భారతి రెడ్డికి తెలుసా అని ప్రశ్నించారు. బంగారుపాళ్యంలో రైతుల కష్టం మామిడి కాయలు దొంగలించి, తొక్కించిందే చాలక మద్దతు ధర లేక రైతులు పారబోశారంటూ తప్పుడు ప్రచారం చేశారన్నారు. పరిశ్రమలకు భూములు కేటాయించినా, ఉచితంగా ఇసుక సరఫరా చేస్తున్నా, మద్యం కుంభకోణంలో వైసీపీ నాయకులు అడ్డంగా నోట్ల కట్టలతో దొరికినా, అరాచకాలతో ఐదేళ్లు వైసీపీ నేతలు పేట్రేగిపోయినా ఒక్క రోజైనా మీ పత్రికలో వార్త వచ్చిందా అంటూ నిలదీశారు. అసలు జగన్ రెడ్డి మొదలుకొని ఆ పార్టీకి సంబంధించిన కరపత్రిక సాక్షి వరకు ఆ పార్టీలో వారికి ఎవరికీ విలువలు, విశ్వసనీయత లేవని సునీత అన్నారు

## ప్రభుత్వ విద్యార్థుల సమస్యలు బయటకు రానీయకుండా అణగదొక్కెందుకేనా జీవో జారీ







**అనంతపురం :** రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఎన్డీఏ ప్రభుత్వం,విద్యార్థుల సమస్యలు అనగదొక్కెం దుకు కొత్త జీవోప్రభుత్వ ఉత్తర్వులు ప్రజాస్వామ్య విరుద్ధం .విద్యార్థులను రాజకీయాలకు దూరం చేసేందుకే ప్రభుత్వం కొత్త జీవోప్రస్తుతం ఉన్న రాజకీయ నాయకులు చాలావరకు తమ బాల్యంలో విద్యార్థి నాయకులుగా పనిచేశారు మరిచిపోయారే మోపాఠశాలల్లో విద్యార్థి సంఘాల ప్రవేశాన్ని నిషేధించిన ప్రభుత్వ ఉత్తర్వులను అంబేద్కర్ విగ్రహం దగ్ధం చేసిన ఏఐఎస్ఎఫ్ నాయకులు.ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు తప్పవని హెచ్చరికఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి విద్యార్థుల హక్కులను హరించేలా పాఠశాలల్లో విద్యార్థి సంఘాలు మరియు ఇతర రాజకీయ పార్టీలు ప్రవేశించకుండా నిషేధిస్తూ ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన ఉత్తర్వులను అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి హనుమంతు రాయుడు కుల్లాయిస్వామి తీవ్రంగా ఖండించారు. అనంతపురం నగరంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట ఉత్తర్వులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా హనుమంతరాయుడు కుల్లాయిస్వామి మాట్లాడుతూ, "విద్యార్థి సంఘాలు రాజకీయం కోసం కాదని, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి, హక్కుల కోసం, విద్యారంగంలో ఉన్న అన్యాయాలపై పోరాటాలు నిర్వహిస్తాయని పేర్కొన్నారు.ఈ పద్ధతిలో విద్యార్థి సంఘాలపై నిషేధం విధించడం ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కే చర్య అని ఆరోపించారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థుల సమస్యలు బయటకు రానీయకుండా అనగదొక్కెందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ జీవో తీసుకువచ్చిందని మండిపడ్డారు. ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులకు పెడుతున్న ఆహారం నాణ్యంగా ఉందా ప్రతి సబ్జెక్టులకు టీచర్లు ఉన్నారా వాష్రూమ్స్ టాయిలెట్స్ సరిగా ఉన్నాయా టీచర్స్ విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారా, కేజీబీవీ గురుకుల మోడల్ స్కూల్ లో విద్యార్థులకు న్యాయమైన ఆహారం దొరుకుతా ఉందా,, ఇలాంటి అంశాల పైన విద్యార్థి సంఘాల నాయకులు సమస్యలు సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తారు ఆ సమస్యలు తెలుసుకోకుండా ఉండడానికి ఈ జీవో తీసుకువచ్చి అవినీతి అక్రమాలను పెంచి పోషిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం పైన మండిపడ్డారు. విద్యార్థి సంఘాల నాయకుల పోరాట ఫలితంగా రాష్ట్రంలో నేడు చాలా ప్రభుత్వ విద్యాసంస్థలు ప్రభుత్వ హాస్టల్లో ప్రభుత్వ గురుకుల కేజీబీవీ మోడల్ స్కూల్లో ఏర్పాటు చేశారంటే విద్యార్థి సంఘాల నాయకులు చేసిన పోరాటమే అని పేర్కొన్నారు. నేడు ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్న చాలామంది ప్రజాప్రతినిధులు గతంలో తమ బాల్యంలో విద్యార్థి నాయకులుగా పనిచేసే విద్యార్థుల సమస్యల కోసం పోరాటం చేసిన విషయాన్ని మీరు మర్చిపోయారా అని ప్రశ్నించారు.విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు, ప్రజా జీవితంపై అవగాహన, హక్కులు మరియు బాధ్యతలను విద్యార్థి సంఘాలు తెలియచేస్తాయని పేర్కొన్నారు.ఈ ఉత్తర్వులు విద్యార్థి హక్కులపై దాడిగా భావిస్తూ, తక్షణమే వెనక్కి తీసుకోవాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన విద్యార్థి ఉద్యమాలు చెప్పడతామని హెచ్చరించారు.ఈ నిర్ణయం ప్రభుత్వ నియంతృత్వ ధోరణిని ప్రతిబింబిస్తోందని, ఇది విద్యార్థుల అభివృద్ధికి పూర్తిగా విరుద్ధమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ జీవో ఎవరికోసం ఎవరి బాగో కోసం తీసుకువచ్చారు తెలపాలని డిమాండ్ చేశారు.తక్షణమే రాష్ట్రప్రభుత్వం పునరాలోచించుకొని ఈ జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఈ జీవో రద్దు చేసే వరకు పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు మంజునాథ్ నగర కోశాధికారి నాని సహాయ కార్యదర్శి సమీర్ నాయకులు తరుణ్ కార్తీక్ యశ్వంత్ అక్బర్ సురేష్ యశ్వంత్ ఉమేష్ భీమేష్ తదితరులు పాల్గొన్నారు

## బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షుడు చంద్రచర్ల హారి ని ఘనంగా సన్మానించిన రిజర్వేషన్ పరిరక్షణ సమితి




**అనంతపురం :** అనంతపురం జిల్లా కేంద్రంలోని లలిత కళాపరిషత్ నందు జరిగిన కుల జనగణన సమగ్రంగా త్వరితగా పూర్తి చేయాలని, చట్టసభల్లో బీసీలకు 44 శాతం రిజర్వేషన్ కల్పించాలని రిజర్వేషన్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో బహుజన ప్రజాప్రతినిధుల ఆత్మీయ కార్యక్రమంలో నన్ను నా సేవలను గుర్తించి సన్మానించిన ఆర్ ఈ ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు పోతుల నాగరాజు కి, సీనియర్ ఉద్యమ నేత పోతుల సురేష్ కి,బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ కి, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ నాయకులందరికీ కృతజ్ఞత అభినందనలు తెలియజేస్తున్నాను.

# తల్లిపాల వారోత్సవాలు:శిశువుల ఆరోగ్యం అభివృద్ధి కీలకం..

**తల్లిపాలను ప్రోత్సహిద్దాంబీ ఉద్యోగం చేసే తల్లులకు మద్దతిద్దాం... సూపర్వైజర్ విష్ణువర్ధని అంగన్వాడీ టీచర్లు గీతా వాణి,టి.లక్ష్మీదేవి...**






**గార్లదిన్నె :**గార్లదిన్నె మండలంలోని ఇల్లూరు గ్రామంలో ఆగస్టు ఒకటో తారీకు నుండి ఏడవ తారీఖు వరకు నిర్వహించే తల్లిపాల వారోత్సవాలను,ఇల్లూరు గ్రామంలో నిర్వహిస్తూ తల్లిపాల గురించి గర్భవతులకు,ఉద్యోగం చేసే మహిళలకు,మరియు ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో భాగంగా నవజాత శిశువుల ఆరోగ్యం,సరైన ఎదుగుదల కోసం తల్లిపాలు ఎంతో ముఖ్య మో ప్రజలకు తెలియాలని లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ లో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ప్రతి సంవత్సరం ఆగస్టు 1 తేదీ నుంచి 7 తారీఖు వరకు నిర్వహించే వారోత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం,ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాయని, అలాగే రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (%జూష్ట్రష%)అంగన్వాడి కేంద్రాలలో ప్రభుత్వ ఆసుపత్రులలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ శిబిరాల్లో ఆరోగ్య కార్యకర్తలు ,ఆశ వర్కర్లు,వైద్యులు తల్లిపాలు ఇవ్వడం వల్ల శిశువుకు,తల్లికి కలిగే లాభాలను వివరిస్తున్నారని, శిక్షణ మద్దతు కొత్తగా తల్లి అయిన గర్భిణీలకు తల్లిపాలు ఇవ్వడంపై సరైన పద్ధతులు తెలియజేస్తున్నామని. ఈ సందర్భంగా తల్లిపాలు ఇవ్వడం ద్వారా శిశువు మరణాలను తగ్గించడంలో తల్లిపాలు కీలక పాత్ర పోషిస్తాయని,అందుకే ప్రభుత్వం ఈ అంశంపై అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, తల్లిపాలలో ఉండే పోషకాలు శిశువుల రోగ నిరోధక శక్తిని పెంచి,అనేక వ్యాధుల నుంచి రక్షిస్తాయని, కనీసం ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని,ఇతర ఆహారపదార్థాలు, ప్రారంభించాలని, సూపర్వైజర్ విష్ణువర్ధని,అంగన్వాడి కార్యకర్తలు, గీతావాణి, తూర్పుంటి లక్ష్మీదేవి, సూచించారు,అలాగే ఈ సమావేశంలో క్రింద ఇచ్చిన విషయాల గురించి చర్చించారు:- 1. మూడు నెలల తర్వాత లో గర్భవతి నమోదు చేయించుకోవాలి స్కానర్ చేయాలి 2.ప్రతినెల పిల్లల బరువులు ఎత్తులు తీయాలి 3.పుట్టిన బిడ్డకు అరగంటలోపే తల్లిపాలు త్రాగించాలి. బిడ్డకు ముర్రుపాలు వ్యాధి నిరోధక టీకాను వేయించాలి.పిల్లలపై ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని తెలియజేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కమ్యూనిస్టులతోనే సాధ్యం

**ఎర్రజెండాలతోఎరుపెక్కిన తాడిపత్రి**









**తాడిపత్రి :**ఎన్నికల హామీలు అమలులో కూటమి ప్రభుత్వం విఫలం.అనంతపురం జిల్లా, తాడిపత్రి: ప్రజా సమస్యల పరిష్కారం కమ్యూనిస్టులతోనే సాధ్యమని సిపిఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్ సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, తాడిపత్రి నియోజకవర్గ ఇంచార్జ్ రాజారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని బుగ్గ రామలింగేశ్వర స్వామి వద్ద ఉన్న రజక ఫంక్షన్ హాల్లో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి.రంగయ్య ఆధ్వర్యంలో 16వ నియోజకవర్గ మహాసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్ సిపిఐ సీనియర్ నాయకులు పెద్దవడుగూరు సూర్యనారాయణ రెడ్డి సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాజారెడ్డి సిపిఐ తాడిపత్రి నియోజకవర్గ సహాయ కార్యదర్శి వెంకట్ రాముడు యాదవ్ పాల్గొన్నారు. మొదటగా పోలీస్ స్టేషన్ సర్కిల్ నుండి రజక ఫంక్షన్ హాల్ వరకు ఎర్రజెండాలు చేత పట్టుకుని ర్యాలీ నిర్వహించారు. అనంతరం నియోజకవర్గ మహాసభలు నియోజకవర్గ కార్యదర్శి టి. రంగయ్య అధ్యక్షతన మొదలయ్యాయి. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తూ, దేశంలో ప్రతి సంస్థలను కార్పొరేట్లకు అప్పజెప్పి, కార్పొరేట్లకు కొమ్ము కాస్తోందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోనికి రాక మునుపు విద్యుత్ చార్జీలు జగన్ ప్రభుత్వం పెంచుతూ పోతుందని, తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచం, స్మార్ట్ మీటర్లు బిగించమని ఆనాడు చెప్పాడు. తీరా అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారం వేస్తున్నారన్నారు. అలాగే జగన్ ప్రభుత్వం పేదలకు ఒక సెంటు స్థలం ఇచ్చాడు. ఆ స్థలము పేదలకు సరిపోదని తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పట్టణంలో రెండు సెంట్లు గ్రామాలలో మూడు సెంట్లు ఇస్తామని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెప్పాడు. కానీ చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్న నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వలేదని విమర్శించారు. అంతేకాకుండా ఎన్నికలలో చంద్రబాబు నాయుడు దాదాపు 76 హామీలు ప్రజలకు ఇచ్చాడు. ఇప్పుడు ఏదో నాలుగు సంక్షేమ పథకాల అమలు చేశాడు. కానీ ఎన్నికల హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఏది ఏమైనప్పటికీ కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చ వరకు ప్రజల పక్షాన ఉండి పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ సిపిఐ పెద్దపప్పూరు మండల కార్యదర్శి చింతా పురుషోత్తం సిపిఐ మండల కార్యదర్శి నాగరంగయ్య సిపిఐ యాడికి కార్యదర్శి మహమ్మద్ రఫీ రైతు సంఘం నాయకులు వీటి. రామాంజనేయులు, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

# BC లకు చట్ట సభ లలో 44 రిజర్వేషన్ల సాధన కోసం ఉద్యమం

**బహుజన ప్రజాప్రతినిధుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం లో నాయకులు పిలుపు.. బహుజనుల ప్రజాప్రతినిధుల ఆత్మీయ సన్మాన కార్యక్రమము విజయవంతం.**




**అనంతపురం :**రిజర్వేషన్ల పరిరక్షణ సమితి (ఆర్ పి ఎస్) మరియు రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఆర్ ఇ ఎఫ్)రిజర్వేషన్ల పరిరక్షణ సమితి (ఆర్ పి ఎస్) మరియు రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్( ఆర్ ఈ ఎఫ్) ఆధ్వర్యంలో ఆగస్టు 3 వ తేదీన బహుజన ప్రజాప్రతినిధుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం జయప్రదం అయినది. కార్యక్రమంలో భాగంగా ఆర్ పి ఎస్ మరియు ఆర్ ఇ ఎఫ్ వ్యవస్థాపకులు డాక్టర్ పోతుల నాగరాజు ఆధ్వర్యంలో అనంతపురం పట్టణములో లలిత కళాపరిషత్ నందు ఆర్ ఇ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ నారాయణ నాయక్ అధ్యక్షతన కార్యక్రమం విజయవంతమైన ది నిర్వహించడం జరిగింది.వివిధ పార్టీలో బి సి ల రిజర్వేషన్ల పైన జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాలలో వాటా కోసం మీరు కృషి చేయాలని, పార్లమెంట్ లో బి సి లకు 44% శాతం రిజర్వేషన్ల అమలు కోసం కేంద్ర క్యాబినెట్ లో తీర్మానం చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి బీసీవై పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్, వి వరప్రసాద్ మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ పులివెందుల పోతుల సురేష్ ఎమ్మెల్సీ, నాటక అకాడమీ మాజీ చైర్మన్ చామలూరు హరిత 93 బిసి కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు మాకిరెడ్డి భాస్కర్ గణేష్ బాబు అక్బర్ బాషా మైనార్టీ సెల్ కి పిసిసి కర్ణాటక, ప్రశాంత్ సింహ కర్ణాటక యూత్ కాంగ్రెస్ పి వెంకటేశ్వర్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కళాకారులు వరంగల్ శ్రీనివాస్ ఆర్ పి ఎస్ జాతీయ ఉపాధ్యక్షులు చింతల మోహన్ గారు ముఖ్య అతిథులుగా విచ్చేశార ఈ కార్యక్రమంలో ఆర్ ఇ ఎఫ్ జాతీయ కన్వీనర్ జి నాగభూషణం జిల్లా అధ్యక్షులు టి రాజా రమేష్ ఆర్ పి ఎస్ జాతీయ సమన్వయకర్త శేష పని విశ్వవిద్యాలయాల రాష్ట్ర కన్వీనర్ సి చింతన్న జాతీయ ప్రధాన కార్యదర్శి చిరుతల విటల్ గౌడ్ ఎక్కలూరు పుల్లయ్య బాలరాజు రవిశంకర్ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వివేక్ యాదవ్ నాగ మధు యాదవ్ ఎస్ ఎస్ టి అధ్యక్షులు కటిక జయరాం ఏ ఐ బి ఎస్ పి బికేస్ ఆనంద్, శ్రీరాములు వాల్మీకి నారాయణస్వామి ఎన్ ఎస్ యు ఐ శ్రీనివాస్ యాదవ్ బీసీ ఎంప్లాయిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతా చంద్రమోహన్ చింతా నాగరాజు సమాజ్ వాద్ పార్టీ బాబా ఫక్రుద్దీన్ ఆర్ ఇ ఎఫ్ రాష్ట్ర కో కన్వీనర్లు టి హరి కిషోర్ వర్మ జి శ్రీనివాసులు ఎం ఓబులేసు పామన్న యాదవ్ బి నారాయణప్ప మావిటి శ్రీరాములు ఉమాశంకర్ శంకర్ గౌడ్ డాక్టర్ సుంకన్న రమేష్ పెరుగు పెరుగు పెరుగు శివకృష్ణ చంద్ర చర్ల హరి కడప జిల్లా కన్వీనర్ దేరంగుల ప్రశాంత్, వరప్రసాద్ ఆర్ ఈ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ రాఘవేంద్రరావు అదనపు ప్రధాన కార్యదర్శి ఆర్ మహేష్ నాయక్ బి సి సంక్షేమ సంగం జిల్లా అధ్యక్షులు చక్రధర్ యాదవ్, ఆర్ పి ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వశాంతి కోసం పాదయాత్ర చేపట్టడం అభినందనీయం

**- 18వ వీరశైవ లింగాయత్ సమాజం పాదయాత్ర ను ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**





**పటాన్ చెరు :**విశ్వశాంతి కోసం వీరశైవ సమాజం ఆధ్వర్యంలో పటాన్ చెరు నుండి బొంతపల్లి వీరభద్ర స్వామి దేవస్థానం వరకు ప్రతి సంవత్సరం పాదయాత్ర చేపట్టడం అభినందనీయమని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు వీరశైవ సమాజం ఆధ్వర్యంలో పటాన్ చెరు పట్టణంలోని ఉమామహేశ్వర దేవాలయం నుండి బొంతపల్లి వీరభద్ర స్వామి దేవాలయం వరకు చేపట్టిన 18వ మహా పాదయాత్రను ఆదివారం ఉదయం పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ... 12వ శతాబ్దంలో అభ్యుదయ సమాజం కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మా బసవేశ్వరుడి స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు చేపట్టడం సంతోష కరమన్నారు. 18 సంవత్సరాలుగా ఏకధాటిగా పాదయాత్ర చేపట్టడం అభినందనీయమన్నారు. నియోజకవర్గంలోని వీరశైవుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, సమాజం ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# వీరశైవ లింగాయత్ మహా పాదయాత్రలో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్





**పటాన్ చెరు :**శ్రావణ మాసం పురస్కరించుకొని ఆదివారం పటాన్‌చెరు పట్టణంలోని జెపి కాలనీ శ్రీ ఉమామహేశ్వర దేవాలయం నుండి బొంతపల్లి శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం వరకు వీరశైవ లింగాయత్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన 18వ మహా పాదయాత్ర ఘనంగా ప్రారంభమైంది. ఈ పాదయాత్రలో భాగంగా పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ వద్ద పాదయాత్ర బృందాన్ని ఆత్మీయంగా కలిసి, పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పాదయాత్రలో పాల్గొన్నారు. భక్తి, ఆధ్యాత్మికత, సమాజ సేవకు మార్గదర్శకంగా నిలిచే ఈ పాదయాత్రలో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందని కాట శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

# బసవేశ్వరుడీ బోధనలు అనుసరణీయం

**- ఆ మహనీయుడు చూపిన సన్మార్గంలో నడుస్తున్న వీర శైవులు**
**- వీరశైవుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం**
**- లింగాయత్ లను బీసీలోకి మార్చింది కాంగ్రెస్**
**- విశ్వశాంతి కోసం 18వ సారి పాదయాత్ర చేపట్టడం అభినందనీయం**
**- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నీలం మధు ముదిరాజ్**



**పటాన్ చెరు :**మహాత్మ బసవేశ్వరుడి బోధనలు అనుసరణీయ మని ఆ మహాత్ముడు చూపిన సన్మార్గంలో వీరశైవులు పయనిస్తూ లోక కళ్యాణం కోసం చేస్తున్న కృషి ప్రశంసనీయమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం పటాన్ చెరు వీరశైవ లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో విశ్వశాంతి కోసం పటాన్ చెరు ఉమామహేశ్వర దేవాలయం నుంచి బొంతపల్లి వీరభద్రస్వామి దేవాలయానికి నిర్వహిస్తున్న పాదయాత్రకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా విశ్వశాంతికి వీరశైవ లింగాయత్ లు గత 18 సంవత్సరాలుగా పాదయాత్రను చేపట్టడం అభినందనీయమన్నారు. సమాజంలో కుల, వర్ణ, లింగ వివక్షతను వ్యతిరేకించి సమ సమాజం కోసం పోరాడిన అభ్యుదయ వాది మహాత్మా బసవేశ్వరునీ అడుగుజాడలలో నడుస్తూ ఆయన బోధించిన ప్రవచనాలను పాటిస్తూ వీరశైవ లింగాయత్ లు సమ సమాజ స్థాపనకు కృషి చేస్తున్నారని కొనియాడారు. సమాజ హితం కోసం పాటుపడే వీర శైవ లింగాయత్ లకు సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ వీరశైవ లింగాయత్ ల అభివృద్ధి కోసం పనిచేస్తుందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే లింగాయత్ లను ఓసీ నుంచి బీసీ లకు మార్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. భవిష్యత్తులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో లింగాయత్ ల అభ్యున్నతికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లింగాయత్ సమాజ్ నాయకులు, పటాన్ చెరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, ఐఎన్టీయూసీ జిల్లా ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, నాయకులు జలిగారి ఎట్టయ్య, పట్లోళ్ల ఆదిత్య రెడ్డి, రవి, దేవరాజ్, సాయి, అశోక్, ప్రవీణ్, అనిల్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణశాస్త్రంలో డాక్టర్ అర్షద్ హుస్సేన్ మాలిక్ కు పీహెచ్ డీ



**పటాన్ చెరు :**హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, లైఫ్ సైన్సెస్ విభాగం పరిశోధక విద్యార్థి అర్షద్ హుస్సేన్ మాలిక్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తీవ్రమైన తుఫాను ఉప్పెన ప్రాంతంలో సహజ ప్రమాదాలకు తీరప్రాంత దుర్బలత్వాన్ని అంచనా వేయడం: రిమోట్ సెన్సింగ్, భౌగోళిక సమాచార వ్యవస్థ (జీఐఎస్) అనువర్తనాలను ఉపయోగించడం'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లైఫ్ సైన్సెస్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రంధి ఉమాదేవి ఈ విషయాన్ని వెల్లడించారు. జమ్మూ కాశ్మీర్ లోని అనంత్ నాగ్ కు చెందిన డాక్టర్ అర్షద్ తన పరిశోధన ద్వారా ఆంధ్రప్రదేశ్ లోని పర్యావరణ ప్రమాద నిర్వహణ, స్థిరత్వానికి గణనీయమైన కృషి చేశారన్నారు. తీర ప్రాంత ప్రమాద తగ్గింపు, నిర్వహణ కోసం విలువైన నిర్ణయ-మద్దతు సాధనాన్ని అభివృద్ధి చేసినట్టు తెలిపారు. ఈ అధ్యయనం దుర్బల తీర ప్రాంత నివాసాలను గుర్తించి భూ వినియోగ ప్రణాళిక, విపత్తు సంసిద్ధత, కమ్యూనిటీ స్థితిస్థాపక వ్యూహాలకు అంతర్దృష్టులను అందించిందన్నారు. ఈ పరిశోధన కృష్ణా నది వెంబడి నదీ కోత, వృద్ధిని అధ్యయనం చేయడానికి అధునాతన జియోఇన్ఫర్మేటిక్స్ పద్ధతులను కూడా ఉపయోగించి, బాపట్ల, ఉమ్మడి కృష్ణా జిల్లాలో వరదలు, సారవంతమైన భూమిని కోల్పోయే ప్రమాదాలను కలిగించే జల మార్గ నమూనాలలో గణనీయమైన మార్పులను సూచించినట్టు తెలిపారు. అదనంగా, భూగర్భ జలం లభించే మండలాలను మ్యాప్ చేశారని, స్థిరమైన నీటి వనరుల నిర్వహణ కోసం కార్యాచరణ డేటాను అందించినట్టు వెల్లడించారు. ఈ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు పేర్కొన్నారు.

# నాన్ వెజ్ తినలేని వారికి వరం ఈ గింజలు.. తరచూ తింటే ఎన్నో లాభాలు..!

మనం ఆరోగ్యంగా ఉండాలంటే కేవలం వ్యాయామం చేయడం మాత్రమే కాదు, ఆరోగ్యకరమైన ఆహారాలను కూడా తినాల్సి ఉంటుంది. కొందరు వ్యాయామం అయితే చేస్తారు కానీ అనారోగ్యకరమైన ఆహారాలను తింటారు. దీంతో వ్యాయామం చేసిన ఫలితం దక్కదు. కనుక ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారం కూడా ముఖ్యమే అని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇక అలాంటి ఆరోగ్యకరమైన శక్తినిచ్చే ఆహారాల్లో రాజ్మా గింజలు కూడా ఒకటి. ఇవి చిక్కుడు జాతికి చెందినవి. చూసేందుకు ముదురు గోధుమ రంగులో అచ్చం కిడ్నీల్లాగే ఉంటాయి. అందుకనే ఈ గింజలను కిడ్నీ బీన్స్ అని కూడా అంటారు. రాజ్మా గింజలను ఉత్తరాది వారు ఎక్కువగా తింటారు. వీటిల్లో అనేక పోషకాలు ఉంటాయి. ఈ గింజలను తినడం వల్ల శక్తి లభించడమే కాదు, పోషకాలను కూడా పొందవచ్చు. అలాగే పలు వ్యాధులను నయం చేసుకోవచ్చు. రాజ్మాను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.అధికంగా ప్రోటీన్లు..రాజ్మా గింజల్లో వృక్ష సంబంధ ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా నాన్ వెజ్ తినలేని వారు ఈ గింజలను తింటే ప్రోటీన్లు అధికంగా లభిస్తాయి. దీని వల్ల శరీర కణజాలం మరమ్మత్తులకు గురవుతుంది. కండరాలు నిర్మాణమవుతాయి. కణాలు ఆరోగ్యంగా ఉంటాయి. ఒక కప్పు రాజ్మా గింజలను తింటే చాలు మనకు రోజుకు కావల్సిన ప్రోటీన్లు మొత్తం లభిస్తాయి. అందువల్ల నాన్ వెజ్ తినలేని వారికి రాజ్మా గింజలు ఉత్తమ ఆహారం అని చెప్పవచ్చు. అలాగే శారీరక శ్రమ చేసేవారు, వ్యాయామం అధికంగా చేసే వారు సైతం ఈ గింజలను తినవచ్చు. దీంతో కోల్పోయిన శక్తిని తిరిగి పొందవచ్చు. కండరాలు నిర్మాణమవుతాయి. మళ్లీ ఉత్సాహంగా పనిచేసేందుకు కావల్సిన శక్తి లభిస్తుంది. చురుగ్గా ఉంటారు. రోజంతా శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. నీరసం, అలసట ఉండవు. బద్దకం పోతుంది. బలహీనంగా ఉన్నవారు రాజ్మాను ఆహారంలో భాగం చేసుకుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది.మలబద్దకానికి చెక్..ఈ గింజలను తింటే ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది సహజసిద్ధమైన లాక్సేటివ్‌గా పనిచేస్తుంది. దీంతో పేగుల్లో మలం కదలికలు సులభతరం అవుతాయి. మలబద్దకం తగ్గుతుంది. ఈ గింజలు ప్రీ బయోటిక్ ఆహారంగా కూడా పనిచేస్తాయి. వీటిని తింటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీని వల్ల తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి తగ్గుతుంది. ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సులభంగా శోషించుకుంటుంది. రోగ నిరోధక వ్యవస్థ సైతం పటిష్టంగా మారుతుంది. రోగాలు, ఇన్‌ఫెక్షన్లు త్వరగా తగ్గుతాయి. ముఖ్యంగా సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యలు తగ్గుతాయి. జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు.షుగర్ ఉన్నవారికి..రాజ్మా గింజల గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల ఈ గింజలను తింటే రక్తంలో షుగర్ లెవల్స్ నెమ్మదిగా పెరుగుతాయి. పైగా ఈ గింజల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. కనుక షుగర్ లెవల్స్‌ను తగ్గేందుకు దోహదం చేస్తుంది. రాజ్మాను తింటే శరీరం ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ కంట్రోల్ అవుతుంది. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. ఈ గింజల్లో ఫైబర్, పొటాషియం, మెగ్నిషియం అధికంగా ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి.

## పర్సనల్ లోన్ పై హిడెన్ ఛార్జీల బాదుడు ఎక్కువైందా?

### ఈ టిప్స్‌తో తగ్గించుకోండిలా!

వ్యక్తిగత రుణాల కోసం నిత్యం ఎంతోమంది బ్యాంకులు,ఎన్‌బీఎఫ్‌సీలకు దరఖాస్తు చేస్తుంటారు. అయితే ఆ రుణం మంజూరు క్రమంలో విధించే ఛార్జీలను చాలామంది పెద్దగా పట్టించుకోరు. ఆర్థిక అవసరాన్ని తీర్చుకునే తొందరలో అదనపు ఛార్జీల బాదుడును రుణగ్రహీతలు గుర్తించకుండానే వదిలేస్తారు. దీనివల్ల వడ్డీ, వివిధ రకాల ఛార్జీలన్నీ కలిసి రుణభారం అమాంతం పెరిగిపోతుంది.వ్యక్తిగత రుణాలతో పాటు వసూలు చేసే అంతర్గత రుసుముల ( హిడెన్ ఛార్జీలు) గురించి,వాటి బారిన పడకుండా తప్పించుకునే మార్గాల గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.

**చేతికి అందే సరికి!**

వైద్య ఖర్చులు, చదువుల ఫీజులు, ప్రయాణ వ్యయం,ఇంటి పునర్నిర్మాణం ఇలా ఏ ఖర్చు వచ్చినా వ్యక్తిగత రుణం కోసం జనం అప్లై చేస్తుంటారు. దరఖాస్తుదారుడు తీసుకునే రుణానికి,చేతికి అందే లోన్ అమౌంటుకు అస్సలు పొంతన ఉండదు. రుణాన్ని నెలవారీగా తిరిగి చెల్లించే క్రమంలో వివిధ రకాల ఛార్జీలు అందులో అదనంగా కలుస్తుంటాయి. దరఖాస్తుదారులు రుణాన్ని త్వరగా మంజూరు చేయించుకోవడంపై పెట్టే శ్రద్ధను,అదనపు ఛార్జీల నుంచి తప్పించుకోవడంపై పెట్టడం లేదు. ఫలితంగా వాటిని మౌనంగా భరించాల్సి వస్తోంది.




**హిడెన్ ఛార్జీలివీ!**

వ్యక్తిగత రుణంపై నిర్ణీత వడ్డీరేటును వసూలు చేస్తారు. ఇది బ్యాంకు లేదా ఎన్‌బీఎఫ్‌సీని బట్టి మారిపోతుంటుంది.వడ్డీ మినహా చాలా రకాల ఛార్జీలను లోన్‌పై విధిస్తుంటారు. ఈ జాబితాలో ప్రాసెసింగ్ ఫీజు, ప్రీ పేమెంట్ ఫీజు, లేట్ పేమెంట్ ఛార్జీలు ఉంటాయి.

**ప్రాసెసింగ్ ఫీజు :** రుణ మొత్తంలో కొంత భాగాన్ని ప్రాసెసింగ్ ఫీజుగా వసూలు చేస్తారు. రుణ మంజూరు ప్రక్రియను నిర్వహించినందుకు ఈ ఛార్జీని తీసుకుంటారు.

**ప్రీ పేమెంట్ ఫీజు :** రుణ వ్యవధి పూర్తి కావడానికి ముందే మీరు రుణం మొత్తాన్ని తిరిగి చెల్లిస్తే ప్రీ పేమెంట్ ఫీజును వసూలు చేస్తారు.

**లేట్ పేమెంట్ ఛార్జీ :** లోన్ పేమెంట్లు సకాలంలో జరగనప్పుడు లేట్ పేమెంట్ ఛార్జీని విధిస్తారు.

**డాక్యుమెంటేషన్ ఛార్జీలు :** రుణ ఒప్పందానికి సంబంధించిన పత్రాలను తయారు చేసినందుకు ఈ ఛార్జీలు వసూలు చేస్తారు.

**బీమా ప్రీమియంలు :** రుణం మంజూరు చేసే క్రమంలో కొన్ని బ్యాంకులు,ఎన్‌బీఎఫ్‌సీలు తప్పకుండా బీమా పాలసీ తీసుకోవాలనే షరతు విధిస్తుంటాయి.ఆ బీమా పాలసీకి సంబంధించిన వన్ టైమ్ ప్రీమియంను మీ రుణ మొత్తం నుంచి తగ్గిస్తారు.

**రుణం రద్దు ఛార్జీలు :** రుణం మంజూరయ్యాక, దాన్ని రద్దు చేయాలని భావించే వారిపై రుణం రద్దు ఛార్జీలు విధిస్తారు.

**హిడెన్ ఛార్జీల నుంచి ఇలా తప్పించుకోండి!**

ప్రాసెసింగ్ ఫీజును కొంతమేర తగ్గించమని బ్యాంకు లేదా ఎన్‌బీఎఫ్‌సీ అధికారులను కోరండి.లోన్ మొత్తాన్ని గడువు కంటే ముందే తిరిగి చెల్లిస్తే, విధించే ఛార్జీల గురించి ఆరా తీయండి.ఎలాంటి ఛార్జీలు లేకుండా లోన్ ప్రీ పేమెంట్ సదుపాయాన్ని కల్పించమని, ఆ విషయాన్ని రుణ ఒప్పందంలో చేర్చమని కోరండి.రుణంపై విధించే వివిధ ఛార్జీల వివరాలు రుణ ఒప్పందంలో ఉంటాయి. వాటిని మీరు చదవండి. అర్థం కాని వాటి గురించి అడిగి తెలుసుకోండి.అదనపు ఛార్జీలపై సందేహాలన్నీ తీరిన తర్వాతే రుణ ఒప్పందంపై సంతకాలు చేయండి.వ్యక్తిగత రుణం కోసం ఒకే బ్యాంకు లేదా ఎన్‌బీఎఫ్‌సీపై ఆధారపడకండి.కనీసం రెండు, మూడు ఆర్థిక సంస్థలను సంప్రదించండి.అన్ని ఛార్జీలూ పోను చేతికి వీలైనంత ఎక్కువ రుణ మొత్తాన్ని అందించే బ్యాంకు లేదా ఎన్‌బీఎఫ్‌సీని మాత్రమే ఎంచుకోండి. లోన్‌లు అతిగా తీసుకోవడం మంచిది కాదు. ఆదాయ స్థాయిని మించిన రేంజులో రుణాలు తీసుకోకూడదు.

## మీరు నూనె ఎలా పెడుతున్నారు? రాత్రంతా పెట్టి వదిలేస్తున్నారా?

### ఈ తప్పులు చేస్తున్నారా?

జుట్టు ఆరోగ్యం కోసం మనలో చాలా మంది కొబ్బరి నూనెను పెడుతుంటారు. కురులకు మనం అందించే పోషణ అంటే కొబ్బరి నూనె పెట్టడమే.అయితే, ఇది వెంట్రుకలకు పోషకాలు అందివ్వడమే కాకుండామెరిసేలానూ చేస్తాయని నిపుణులు అంటున్నారు.కానీ,నూనె పెట్టే విషయంలో పొరపాట్లు చేయకూడదని చెబుతున్నారు.ఈ నేపథ్యంలోనే అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

ముఖ్యంగా పొడిబారిన కురులకు నూనె దివ్యౌషధంలా పని చేస్తుందని అంటున్నారు. అలాగని జిడ్డు తల ఉన్నవారూ పెడతానంటే కుదరదని సూచిస్తున్నారు.ఇది మాడుమీద చర్మరంధ్రాలు మూసుకుపోయేలా చేసి చుండ్రు, దురద,ఇన్‌ఫెక్షన్లకు దారితీస్తుందని వివరిస్తున్నారు.కాబట్టి,ఇలాంటి వాళ్లు దూరంగా ఉండాలని లేదా లైట్‌వెయిట్ ఆయిల్‌ని తక్కువ మొత్తంలో అయినా పెట్టుకోవాలని సలహా ఇస్తున్నారు. మీది జిడ్డు తల కాకపోయినా అతిగా నూనె పెట్టొద్దని.. అదీ ఇన్‌ఫెక్షన్లకు దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు. పైగా దాన్ని వదిలించడానికి ఎక్కువ షాంపూ కావాలని.. ఫలితంగా తిరిగి రసాయనాలను కురులకు అందిస్తున్నట్లే అవుతుందని వివరిస్తున్నారు.

నూనె పెట్టడం అంటే తలంతా పూయడమే



కాదని మసాజ్ కూడా చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. అప్పుడే ప్రక్రియంతా పూర్తయినట్టు అవుతుందని తెలిపారు. ఇలా చేయడం విశ్రాంతిని కలిగించడంతోపాటు రక్తప్రసరణ బాగా జరిగి, కురులు పెరిగేలానూ చేస్తాయని వెల్లడిస్తున్నారు. అలాగని అదే పనిగా చేసినా నష్టమే చేస్తుందని5-10 నిమిషాల్లోపు మసాజ్ చేసుకుంటే సరిపోతుందని వివరిస్తున్నారు.

మనలో చాలా మంది నూనె పెట్టుకుని అలానే వదిలేస్తుంటారు.మీరు ఎంతసేపు ఉంచుకుంటున్నారు? నూనె మందంగా ఉంటుందని.. దీనిని పెట్టేసుకుని షాంపూతో కడుక్కోవడం వల్ల ప్రయోజనం ఉండదని సూచిస్తున్నారు. కనీసం గంటసేపు నూనెను ఉంచుకోవాలని.. అప్పుడే పోషకాలు కురులకు అందుతాయని అంటున్నారు.అలాగని రాత్రంతా వదిలేయడమూ మంచిది కాదని ఇలా ఉంచడం వల్ల దుమ్ము, సూక్ష్మజీవులు చేరే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఇంకా చుండ్రు, కురులు రాలడానికీ దారితీయొచ్చని వివరిస్తున్నారు. కాబట్టి నూనెను 2 గంటలకు మించి ఉంచుకోకపోవడమే మేలని నిపుణులు సలహా ఇస్తున్నారు.

ఇంకా చాలామంది నూనె పెట్టగానే దువ్వుతుంటారు. ఇలా చేయడం ప్రమాదకరమని.. నూనె పెట్టాక వెంట్రుకల మొదళ్లు బలహీనపడతాయని చెబుతున్నారు. ఈ సమయంలో దువ్వడం, చిక్కులు తీయడం వంటివి చేస్తే కురులు రాలడానికి కారణమవుతాయని అంటున్నారు. వీలైతే వేళ్లతో మృదువుగా చిక్కులు తీసుకోవాలని సూచిస్తున్నారు.ఇంకా,జడనీ మరీ బిగుతుగా వేసుకోవద్దని.. వదులుగానే వేసుకోవాలని సలహా ఇస్తున్నారు.

కొబ్బరి నూనె చల్లగా పెట్టకూడదని నిపుణులు అంటున్నారు. చల్లని నూనె మాడులోకి ఇంకదని వేడిచేస్తేనే పోషకాలు కుదుళ్ల వరకూ వెళతాయని వివరిస్తున్నారు.అలాగని నూనెను మంగనీయొద్దని గోరువెచ్చగా చేస్తే చాలని సూచిస్తున్నారు.మీకు చుండ్రు సమస్య ఉంటే నూనెకు పూర్తిగా దూరంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. నూనెకు బదులుగా మాడుకీ, కురులకీ తేమను అందించే హెయిర్ మాస్క్‌లు వేసుకోవడం మంచిదని సలహా ఇస్తున్నారు.

## వండిన కూర ఫ్రిజ్‌లో రెండు రోజులు ఉంచినా - పచ్చి మాంసం స్టోర్ చేసినా జరిగేది ఇదే!

కూలింగ్ ఫ్రిజ్ రాకముందు జనాలు దాదాపుగా ఆరోగ్యకరమైన భోజనాన్నే తినేవారు. ఏరోజు కూరలు ఆరోజే తినేవారు. మహా కాదంటే.. రాత్రి వండిన కూర తెల్లారి పొద్దున ఆరగించేవారు.కానీ,రిఫ్రిజిరేటర్ వచ్చిన తర్వాత పరిస్థితి మారిపోయింది.రోజుల తరబడి కూరలు ఫ్రిజ్‌లో పెట్టి తినడం అలవాటుగా మారిపోయింది. కానీ, ఇలా చేయడం వల్ల తీవ్ర ఆరోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం.

కాయగూరలు, ఆకు కూరలు, పండ్లు, మాంసం ఇలా ఏదైనా సరే, తీసుకెళ్లి ఫ్రిజ్‌లో కుక్కేయడం దాదాపుగా అందరికీ అలవాటు. కానీ, దీనివల్ల ఉపయోగం కన్నా నష్టమే ఎక్కువ అంటున్నారు నిపుణులు. ఎక్కువ రోజులు ఫ్రిజ్?లో ఉంచితే వాటిలోని పోషకాలు తగ్గిపోతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఇక పాలు, చీజ్ వంటి హై-ప్రొటీన్ పదార్థాలు త్వరగా ఇన్ఫెక్ట్ అయ్యే ఛాన్స్ ఉందని చెబుతున్నారు.వాటిపై త్వరగా బ్యాక్టీరియా చేరే అవకాశం ఉందని అంటున్నారు. అందువల్ల వాటిని



వెంటనే ఉపయోగించాలని సూచిస్తున్నారు.

వండిన అన్నం, ఇంకా పాస్తా, దుంపలు వంటి వాటిని ఫ్రిజ్‌లో పెట్టకపోవడమే మంచిదని సూచిస్తున్నారు. ఒకవేళ అన్నం ఫ్రిజ్‌లో ఉంచితే 24 గంటల్లోపు తినేయాలని యూకేకు చెందిన "నేషనల్ హెల్త్ సర్వీస్" సూచించింది.

ఇక, మిగిలిన కూరల గురించి కీలక సూచనలు చేస్తున్నారు. వీలైనంత వరకు తాజాగా తినేయడమే మంచిదని చెబుతున్నారు.ఒకవేళ మిగిలితే ఆ కూరలను ఫ్రిజ్‌లో పెట్టుకొని మర్నాడు తింటే పరవాలేదని అంటున్నారు.కానీ,మూడు రోజులు ఫ్రిజ్‌లో నిల్వ ఉంచితే ఆహారం దెబ్బ తింటుందని, విషతుల్యమవుతుందని హెచ్చరించింది.

సలాడ్స్, మసాలా కూరల్లో ఈ పరిస్థితి మరింత తీవ్రంగా ఉంటుందని, ఫుడ్ పాయిజనింగ్‌తో ప్రమాదకరంగా మారే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

చాలా సార్లు పచ్చి మాంసం ఫ్రిజ్‌లో స్టోర్ చేస్తుంటారు.ఎక్కువగా ఉన్నప్పుడు కాస్త వండేసి,మిగిలింది దాచి పెడుతుంటారు.ఇంకా చేపలు,రొయ్యలు కూడా ఫ్రిజ్‌లో స్టోర్ చేస్తుంటారు. వీటిని ఎక్కువ రోజులు నిల్వ ఉంచడం వల్ల ఫుడ్ పాయిజన్ అయ్యే ప్రమాదం ఉంటుందని హెచ్చరిస్తున్నారు.చాలా మంది మహిళలు చేసే మరొక పని కూరగాయలు కట్ చేసి ఫ్రిజ్‌లో ఉంచడం! ఉదయాన్నే పని ఈజీ అవుతుందనే ఉద్దేశంతో ముందు రోజే కూరగాయలు కోసుకొని, ఆ ముక్కలను ఫ్రిజ్‌లో ఉంచుతుంటారు. ఇలా చేయడం వల్ల వాటిపై బ్యాక్టీరియా చేరుతుందని చెబుతున్నారు.కూరగాయలు, మాంసం,క్రీలను ఇలా ఎక్కువ సమయం ఫ్రిజ్‌లో ఉంచడం వల్ల లాభం కన్నా,నష్టమే ఎక్కువని నిపుణులు చెబుతున్నారు.అందువల్ల సాధ్యమైనంత త్వరగా వాడేయాలని సూచిస్తున్నారు.

## చెప్పులు లేకుండా నడిస్తే ఎన్ని లాభాలో తెలుసా?

### బేర్‌ఫుట్‌తో సూపర్ బెనిఫిట్స్ సొంతం!

ఒకప్పుడు చాలా మంది చెప్పులు లేకుండానే బయట తిరిగేవారు.కానీ ఇప్పుడు పాదరక్షలు వేసుకోకుండా అడుగు బయట్ట పెట్టడం లేదు మనలో చాలా మంది. ఇంకా కొందరు అయితే, ఇంట్లో ఉన్నప్పుడు కూడా చెప్పులు వేసుకునే నడుస్తున్నారు.కానీ చెప్పులు లేకుండా నడవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని మీకు తెలుసా?ఇలా పాదరక్షలు లేకుండా నడవటాన్ని గ్రౌండింగ్,ఎర్తింగ్ అని కూడా పిలుస్తుంటారు.దీని వల్ల శరీర ఆరోగ్యంతో పాటు మానసిక ఆర్యోగ్యంపైనా సానుకూల ప్రభావం ఉంటుందని నిపుణులు వెల్లడిస్తున్నారు.ఈ నేపథ్యంలోనే అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

చెప్పులు లేకుండా నడవడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుందని నిపుణులు అంటున్నారు. ఫలితంగా కాళ్లు, పాదాల్లో తలెత్తిన వాపు తగ్గడంతో పాటు వెరికోసిస్ వెయిన్స్ లాంటి సమస్యలు రాకుండా ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా రక్త పోటు సైతం అదుపులో ఉంటుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇంకా శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపడంలోనూ ఈ ప్రక్రియ సాయపడుతుందని వెల్లడిస్తున్నారు. అంతేకాకుండా అధిక



రక్తపోటు, ఒత్తిడిని దూరం చేసి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుందని అంటున్నారు.

**హాయిగా నిద్రపోతారు:** చెప్పులు లేకుండా నడవడం వల్ల రాత్రి పూట హాయిగా నిద్ర పడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇలా నడవడం వల్ల ఒత్తిడికి సంబంధించిన కార్టిసాల్ హార్మోన్ స్థాయుల్ని అదుపు చేస్తుందని అంటున్నారు. ఫలితంగా ఒత్తిడి తగ్గి సుఖంగా నిద్రపోతారని వివరిస్తున్నారు.

**ఇమ్యూనిటీ పెరుగుతుంది:** చెప్పులు లేకుండా నడవడం వల్ల నొప్పులు తగ్గుతాయని నిపుణులు అంటున్నారు.భూమి ఉపరితలంలో ఫ్రీ ఎలక్ట్రాన్ల సరఫరా ఉంటుందని.. మనం చెప్పుల్లేకుండా నడిచినప్పుడు ఇవి శరీరంలోకి ప్రవేశిస్తాయని తెలిపారు. తర్వాత శరీరంలో హానికరమైన, ఇన్‌ఫ్లమేషన్‌కు కారణమైన ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరిస్తాయని వెల్లడిస్తున్నారు. ఫలితంగా ఈ గ్రౌండింగ్ ప్రక్రియ ద్వారా ఇన్‌ఫ్లమేషన్‌ను గణనీయంగా తగ్గించుకోవచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి.దీని వల్ల దీర్ఘకాలిక నొప్పులు తగ్గడమే కాకుండా రోగనిరోధక ప్రతిస్పందన సైతం పెరుగుతుందని పేర్కొన్నారు.

**హార్మోన్ల ఆరోగ్యం మెరుగు:** ఉదయాన్నే కాసేపు చెప్పుల్లేకుండా నడవడం వల్ల హార్మోన్ల ఆరోగ్యం మెరుగుపడుతుందని నిపుణులు అంటున్నారు. 2018లో Journal of Environmental and Public Healthలో ప్రచురితమైన The Effects of Grounding on the Human Body:A Systematic Reviewఅనే అధ్యయనంలోనూ ఈ విషయం వెల్లడైంది.ముఖ్యంగా ఈ ప్రక్రియ ఒత్తిడి హార్మోన్ కార్టిసాల్‌పై సానుకూల ప్రభావం చూపి జీవ గడియారాన్ని ప్రేరేపిస్తుందని వెల్లడిస్తున్నారు.ఫలితంగాహార్మోన్ల పనితీరు మెరుగుపడడమే కాకుండా రక్తంలో చక్కెర స్థాయులు అదుపులోకి వస్తాయని తెలిపారు. ముఖ్యంగా సూర్యుడి నుంచి వచ్చే విటమిన్ డీ అందుతుందని తెలిపారు.చక్కని శరీరాకృతి: చెప్పులు లేకుండా నడవడం వల్ల పాదాలు, కాళ్ల ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు.

## అన్నం వండేటప్పుడు ఈ తప్పులు చేస్తున్నారా?

### చాలా బెనిఫిట్స్ మిస్ అయినట్లే!

మనలో చాలా మంది అన్నం వండడం చాలా సులభమని అనుకుంటారు.కానీ,వండుతున్నప్పుడు ఏ చిన్న పొరపాటు జరిగినా అన్నం తినలేని విధంగా మారిపోతుంది.బియ్యంతో మీరు బిర్యానీ చేసినా,పులావ్ చేసినా, బగారా రైస్ చేసినా చివరకు అన్నం వండినా అది పర్ఫెక్ట్‌గా రావాలంటే కొన్ని చిట్కాలు తప్పక పాటించాల్సిందేనని నిపుణులు అంటున్నారు.ఈ జాగ్రత్తలు పాటించి వండితే అన్నం ఆరోగ్యకరంగా, రుచిగా ఉంటుందని చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

**నీటి పరిమాణం:** అన్నం వండే సమయంలో నీటి పరిమాణం చాలా ముఖ్యమైనది. నీళ్లు కొంచెం ఎక్కువైతే అన్నం గుజ్జుగుజ్జుగా తక్కువైతే గింజలు గింజలుగా మారుతుంది. అందుకే నీరు సరిపడా ఉండేలా చూసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇందుకు మీరు చేయాల్సిందల్లా ఒక కప్పు బియ్యానికి రెండు కప్పులు లేదా ఒకటిన్నర కప్పుల నీరు పోస్తే అన్నం చక్కగా ఉంటుందని అంటున్నారు.

**నానబెట్టకుండా వండటం:** ఈ మధ్య కాలంలో చాలా మంది బియ్యం నానబెట్టకుండానే అన్నం వండేస్తున్నారు. అయితే, అన్నం రుచిగా,



ఆరోగ్యకరంగా ఉండాలంటే మాత్రం బియ్యం నానడం చాలా ముఖ్యమని చెబుతున్నారు. ముఖ్యంగా బిర్యానీ వంటి మసాలాలతో కలిపి వండుతున్నప్పుడు బియ్యం ఎంత బాగా నానితే అంత చక్కగా ఉంటుందని.. అలాగే అన్నం త్వరగా కూడా ఉడుకుతుందని అంటున్నారు.

**ఉప్పు వేయకుండా వండటం:** మనలో చాలా మంది ఉప్పు వేయకుండానే అన్నం వండేస్తుంటారు. అయితే, ఉప్పు వేసి వండటం వల్ల అన్నం మంచిగా ఉడకడమే కాకుండా రుచిగా కూడా ఉంటుందట.

**ఎక్కువ మంట మీద వండటం:** సమయం లేదనో ఆకలి వేస్తుందనో అన్నాన్ని త్వరగా అయ్యేందుకు హై ఫ్లేంలో పెట్టి వండేస్తుంటారు. అయితే, ఆరోగ్యకరంగా, రుచిగా ఉండాలంటే బియ్యాన్ని ఎక్కువ సేపు ఉడికించాలని చెబుతున్నారు. ఎక్కువ మంట మీద ఉడికించడం వల్ల బియ్యం పోషకాలను కోల్పోయే అవకాశాలు ఉన్నాయని వివరిస్తున్నారు.

**వండిన వెంటనే తినడం:** అన్నం వండిన వెంటనే తినకూడదని నిపుణులు అంటున్నారు. ఇలా తినడం మంచి అలవాటు కాదని చెబుతున్నారు. స్టవ్ ఆఫ్ చేసిన తర్వాత కాసేపు అలా వదిలేస్తే అన్నం మరింత రుచిగా, చక్కటి అవుతుందని తెలిపారు.

**పదే పదే కలపడం:** అన్నం వండుతున్న సమయంలో చాలా మంది మధ్యలో పదే పదే కలుపుతుంటారు. కానీ మెతుకు పగలకుండా అన్నం మంచిగా ఉండాలంటే వండేటప్పుడు ఎక్కువ సార్లు కలపకూడదని సూచిస్తున్నారు. ఇలా తరచూ కలపడం వల్ల మెతుకులు విరిగి అన్నం మెత్తగా మారుతుందని అంటున్నారు.

**శుభ్రంగా కడగడం:** ఇంకా మీరు వండుతున్న బియ్యం ఎలాంటిదైనా, ఎంత ఖరీదైంది అయినా సరే వండేముందు తప్పకుండా కడగాలని సూచిస్తున్నారు. వండే ముందు రెండు లేదా మూడు సార్లు కడగడం వల్ల బియ్యం శుభ్రం అవ్వడమే కాకుండా చక్కగా ఉడుకుతుందని వివరిస్తున్నారు.

## శివుడిని నిస్వార్థంగా పూజించిన గొల్లవానికి శివుడు ఏం చేశాడు?

శివ భక్తుడిని చూసిన గొల్లవానికి సైతం శివయ్యను పూజించుకోవాలన్న ఆశ కలిగింది. ఆ విషయాన్నే శివ భక్తుడికి చెప్పి అనుమతి కోరాడు. దీనికి మహా భక్తుడు సైతం అంగీకరించాడు. దీనికి కారణం లేకపోలేదు. అతన్ని గమనించిన శివ భక్తునికి ఆ గొల్లవాని మొహంలో అమాయకత్వం తప్ప అసూయ అహంకారం కనిపించలేదు. చదువు లేకున్నా మాటలో సంస్కారం ఉంది. పేదవాడు అయినా కూడా శుభ్రంగా ఉతికిన వస్త్రాలు ధరించాడు. పైగా శివ నామ స్మరణతో పువ్వులు తెస్తాను అంటున్నాడుజ ఇస్తున్నది శివయ్యకే కదా అని చాలా సంతోషంగా అంగీకరించాడు.



శివుడే వరం ఇచ్చినట్టుగా పొంగిపోయిన గొల్లవాడు.. ప్రతి రోజు శివ నామ స్మరణ చేస్తూ పూలను తెచ్చి ఇవ్వడం నిత్యకృత్యంగా చేసుకున్నాడు. పూజ జరిగే సమయంలో కిటికీలో నుంచి చూసి శివ నామ స్మరణ చేస్తూ పొంగిపోయే వాడు. ఆ తరువాత కొంత కాలానికి ఇరువురికి కైవల్య ప్రాప్తి కలిగింది. శివ భక్తుడి కోసం శివ గణాలు వచ్చారు. ఆ గొల్లవాని కోసం శివుడు పూల పల్లకిని పంపించాడు. అది గమనించిన శివభక్తునికి గొల్లవాని కోసం పల్లకి ఎందుకొచ్చిందని అడిగాడు. అతను నిత్యం శివనామ స్మరణ చేస్తూ శివ పూజ కోసం పూలు తెచ్చి భక్తిగా సమర్పించేవాడు. అతను తెచ్చిన పూలు శివుని పాదాల చెంతకు చేరేవి. అందుకే శివయ్య పూల పల్లకి పంపాడని శిగణాలు చెప్పారు. శివ గణాలతో వెళ్లిన శివ భక్తుని కన్నా ముందే పుష్ప పల్లకీలో ఆ గొల్లవాడు శివుని సన్నిధి చేరుకున్నాడు.

## ఈ పాలతో వంటలే కాకుండా అందాన్ని పెంచుకోవచ్చట!

### మీరు ట్రై చేయండిలా!

మనం వంటకాల తయారీలో వాడే కొబ్బరి పాలు సౌందర్య సంరక్షణలో కూడా ఉపయోగపడతాయని నిపుణులు చెబుతున్నారు. వీటిని రోజూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలు పొందవచ్చని పరిశోధనలు చెబుతున్నాయి.ముఖ్యంగా ఇందులోని విటమిన్ ఎ, సి, క్యాల్షియం, ఐరన్, సహజ ప్రొటీన్స్ లాంటి ఎన్నో పోషకాలు ఉండటం వల్ల వీటిని చర్మ, కురుల సంరక్షణకు ఉపయోగించవచ్చని అంటున్నారు. ఈ నేపథ్యంలోనే అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

**చర్మానికీ:** కొబ్బరి పాలలోని ఫ్యాటీ యాసిడ్లు చర్మానికి తేమనందించి నిగనిగలాడేలా చేస్తాయని నిపుణులు అంటున్నారు.ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు,కాపర్ చర్మంపై మృత కణాలను తొలగిస్తాయని వెల్లడిస్తున్నారు. ఇంకా ముడతలు, మచ్చలు తగ్గించి, యవ్వన చర్మాన్ని ఇస్తాయని వివరిస్తున్నారు.మొటిమలు, ఎగ్జిమా, సోరియాసిస్ వంటి చర్మ సమస్యలను తగ్గిస్తాయనిచెబుతున్నారు.అంతేకాకుండా,ఆలివ్ నూనె, కొబ్బరి పాలను 2:1 నిష్పత్తిలో కలిపి మేకప్ రిమూవర్‌గానూ వాడుకోవచ్చని సూచిస్తున్నారు.

**కురులకీ:** పొడిబారిన కురులకు కొబ్బరిపాలు తేమను అందిస్తాయని నిపుణులు అంటున్నారు. ఇందులోని విటమిన్లు, ఖనిజాలు, కెరటిన్ వంటివి కుదుళ్లను దృఢంగా చేస్తాయని వెల్లడిస్తున్నారు. ప్రొటీన్లు, యాంటీ ఆక్సిడెంట్లు దెబ్బతిన్న కురులను బాగుచేస్తాయని వివరిస్తున్నారు. అందుకే, వీటిని షాంపూతో కలిపి సహజ కండిషనర్‌లానూ వాడుకోవచ్చని చెబుతున్నారు.

**బరువు నియంత్రణకూ:** ముఖ్యంగా కొబ్బరిపాలలో మీడియం -చైన్ ట్రైగ్లిజరాయిడ్స్ అనే శాచ్యురేటెడ్ ఫ్యాట్స్ ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.ఇవి మెటబాలిజాన్ని మెరుగుపరిచి బరువు అదుపులో ఉండేలా చేస్తాయని



వెల్లడిస్తున్నారు. ఇంకా కొబ్బరి పాలు షుగర్ లెవెల్‌ను నియంత్రిస్తాయని అంటున్నారు. కొవ్వుని కరిగించడమే కాకుండా.. రోగనిరోధకతను పెంచి ఎముకలకు బలాన్నీ ఇస్తాయని తెలిపారు. వీటిలోని శాచ్యురేటెడ్ ఫ్యాట్‌లు గుండె ఆరోగ్యాన్ని కాపాడడంతో పాటు ఇన్‌ఫ్లమేషన్ తగ్గిస్తాయని అంటున్నారు.

**తల్లిపాల ఉత్పత్తికీ:** కొబ్బరిపాలలోని విటమిన్లు, ఖనిజాలు ప్రసవంలో పిండం ఎదుగుదలకు సాయపడతాయని అంటున్నారు.ఇంకా వీటిల్లోని లారిక్ యాసిడ్ తల్లిపాల ఉత్పత్తిని పెంచుతుందని చెబుతున్నారు. గర్భధారణ సమయంలో వచ్చే కీళ్ల నొప్పులనూ, రక్తహీనతలను తగ్గిస్తాయని వివరిస్తున్నారు. అయితే, క్యాలరీలు ఎక్కువ ఉంటాయి.. కాబట్టి, అవసరమైనంతే వాడుకోవాలని సూచిస్తున్నారు.

**ఇలానూ వాడుకోవచ్చు:** కొబ్బరి పాలను కాఫీ, స్మూతీ, ప్రొటీన్ షేక్, ఓట్‌మీల్, సెరియల్స్ లాంటి వాటిలో కలుపుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. బెర్రీలు, బొప్పాయి లాంటి పండ్ల ముక్కలపైన చల్లుకోవచ్చని అంటున్నారు. మలేసియన్ కొబ్బరిపాలలో ఆవు, మేక పాలల్లో కంటే అధికంగా యాంటీ ఆక్సిడెంట్ల ఉంటాయని పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. ఇంకా వీటిలోని ఫినోలిక్ పదార్థం ఒత్తిడి వల్ల శరీరంలోని ప్రొటీన్,డీఎన్ఏ,లిపిడ్‌లు పాడైపోకుండా కాపాడుతుందని తెలిపారు.

అయితే, బయట కొనే కొబ్బరి పాలపై లేబుల్ చెక్ చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. బీపీఏ ఫ్రీ ఉన్నవీ, కేవలం కొబ్బరి, నీళ్లు మాత్రమే ఉన్నవీ ఎంచుకుంటే మేలని సలహా ఇస్తున్నారు. ఎలాంటి చక్కెరలూ కలపకుండా ఉండే కార్టాన్ల ను ఎంచుకోవాలని చెబుతున్నారు.తక్కువ కెలొ రీలు ఉండాలంటే పలుచగా ఉండే, లైట్ క్యాన్ డ్ కొబ్బరిపాలను ఎంచుకోవచ్చని అంటు న్నారు.ఇంకా ఇవేవీ వద్దనుకుంటే తాజా కొబ్బరి పాలను ఇంట్లోనే తయారుచేసుకుంటే ఇంకా మంచిదని చెబుతున్నారు. కొబ్బరిని మెత్తగా మిక్సీ పట్టి, రెండు కప్పుల పాలకు నాలుగు కప్పుల నీళ్లను కలిపేసి వడకట్టుకుంటే తాజా కొబ్బరిపాలు తయారవుతాయని వివరిస్తున్నారు.

# ఇక చెన్నై సూపర్ కింగ్స్‌కు బ్యాటింగ్ సమస్య కాదు

## గత సీజన్‌లో ప్రదర్శనపై మహేంద్ర సింగ్ ధోనీ కామెంట్స్ వైరల్.



రీతురాజ్ గైక్వాడ్ తిరిగి వస్తే రాబోయే ఐపీఎల్ సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ బ్యాటింగ్ మరింత బలపడుతుందని ఆ జట్టు సీనియర్ ప్లేయర్, కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ అభిప్రాయపడ్డాడు. గత సీజన్‌లో కెప్టెన్ గైక్వాడ్ మధ్యలోనే మోచేయి గాయం కారణంగా టోర్నీకి దూరమైన విషయం తెలిసిందే. దాంతో గైక్వాడ్ స్థానంలో ధోనీ సీఎస్‌కే కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించాడు. ఐదుసార్లు చాంపియన్‌గా నిలిచిన జట్టు బ్యాటింగ్ ఇబ్బందికరంగా ఉన్నది. ముగిసిన గత సీజన్‌లో 14 మ్యాచుల్లో కేవలం నాలుగు విజయాలతో పాయింట్ల పట్టికలో పదో స్థానంలో నిలిచింది. చెన్నైలో జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమంలో ఎంఎస్ ధోనీ మాట్లాడుతూ.. చెన్నై జట్టు గైక్వాడ్‌ను కొనసాగిస్తుందని తెలిపాడు. బ్యాటింగ్ ఆర్డర్ గురించి కొంచెం ఆందోళన పడ్డామని.. కానీ ప్రస్తుతం బ్యాటింగ్ ఆర్డర్ స్థిరపడిందని భావిస్తున్నానని చెప్పారు. గాయపడ్డ రీతురాజ్ గైక్వాడ్ తిరిగి వస్తాడంటూ సంతోషం వ్యక్తం చేశాడు. ఈ ఏడాది చివర్లో మినీ వేలంతో జట్టను మరింత బలోపేతం చేయడానికి ఫ్రాంచైజీ ప్రయత్నిస్తుందని తెలిపాడు. తాము ఈ సీజన్‌లో నిర్లక్ష్యంగా ఉన్నామని తాను చెప్ప లేనని.. అయితే, అధిగమించాల్సిన లోపాలు కొన్ని ఉన్నాయని తెలిపాడు. డిసెంబర్‌లో జరుగబోయే మినీ వేలంతో ఆ లోపాలను అధిగమించేందుకు ప్రయత్నం చేస్తామని చెప్పాడు. ఏప్రిల్ 8న ముల్లన్‌పూర్‌లో పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రీతురాజ్ గైక్వాడ్ చివరి మ్యాచ్ ఆడాడు. ఈ సందర్భంగా ధోనీ గత రెండు సీజన్లలో సూపర్ కింగ్స్ ప్రదర్శన ఊహించినదాని కంటే బాగా లేదని అంగీకరించాడు. లోపాలను గుర్తించడం జట్టుకు ముఖ్యమని సీనియర్ ఆటగాడు తెలిపాడు. గత సీజన్‌లో జట్టుకు అంతా ఏమీ బాగా జరుగలేదని.. ఆశించిన మేర ప్రదర్శన ఇవ్వలేకపోయామని చెప్పాడు. కానీ, తప్పిదాల నుంచి నేర్చుకోవడం ముఖ్యమైందని తాను భావిస్తున్నానని.. ఈ సీజన్ బాగా లేదని.. ఎక్కడ తప్పుడు జరిగిందనే ప్రశ్నను ఎదుర్కోవాల్సి ఉంటుందని.. ఇదే ప్రశ్న తాము గత ఏడాది కూడా ఎదుర్కొన్నామని చెప్పుకొచ్చాడు టీమిండియా మాజీ కెప్టెన్.

# రూ.1కే సరికొత్త 4జీ ప్లాన్ ప్రకటించిన బీఎస్ఎన్ఎల్

## 30 రోజుల వ్యాలిడిటీ, రోజుకు 2జీబీ డేటా




రూ. 1కే సరికొత్త 4జీ ప్లాన్ ప్రకటించిన బీఎస్ఎన్ఎల్.. 30 రోజుల వ్యాలిడిటీ, రోజుకు 2జీబీ డేటాభారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ వినియోగదారుల కోసం అద్భుతమైన ఆఫర్‌ను ప్రకటించింది. భారతదేశ 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వరంగ టెలికాం సంస్థ ప్రత్యేకంగా 'ఫ్రీడమ్ ప్లాన్' పేరుతో కొత్త ఆఫర్‌ను ప్రకటించింది. ఈ ప్లాన్ కింద వినియోగదారులు కేవలం రూపాయికే 30 రోజుల పాటు 4జీ సేవలను పొందే వీలు కల్పిస్తున్నది. అయితే, పరిమిత కాలం మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఇటీవలే బీఎస్ఎన్ఎల్ దేశవ్యాప్తంగా తన స్వదేశీ 4జీ నెట్‌వర్క్‌ను విజయవంతంగా ఇన్‌స్టాల్ చేసింది. ఈ ఫ్రీడమ్ ప్లాన్‌లో భాగంగా వినియోగద ారులకు అపరిమిత లోకల్-ఎస్టీడీ కాల్స్, రోజుకు 2జీబీ హైస్పీడ్ డేటా, రోజుకు వంద ఎస్ఎంఎస్‌లు, ఉచితంగా సిమ్ సైతం లభిస్తుంది. ఈ ఆఫర్ ఆగస్టు ఒకటి నుంచి 31 వరకు దేశవ్యాప్తంగా అందుబాటులో ఉంటుందని ప్రభుత్వరంగ సంస్థ తెలిపింది. ఈ ఆఫర్ కోసం యూజర్లు సమీపంలోని బీఎస్ఎన్ఎల్ ఔట్‌లెట్‌కు వెళ్లి కొత్త కనెక్షన్ తీసుకోవాల్సి ఉంటుందని.. రూపాయి చెల్లించి ప్లాన్‌ను యాక్టివేట్ చేసుకోవచ్చని పేర్కొంది. అయితే, ఈ ప్లాన్‌లో కీలక కేవలంలో కొత్తగా బీఎస్ఎన్ఎల్ సిమ్ తీసుకునే వారికి మాత్రమే వర్తించనున్నది. ప్రస్తుతం బీఎస్ఎన్ఎల్ సేవలు వాడుతున్న లేదంటే ఇతర నెట్‌వర్క్ నుంచి పోర్ట్ అవ్వాలనుకునే వారికి ఈ ఆఫర్ వర్తించదని స్పష్టం చేసింది. ఈ ప్లాన్ ముగిసిన తర్వాత మిగతా సేవలను కొనసాగించేందుకు తప్పనిసరిగా రెగ్యులర్ ప్లాన్స్‌లో ఏదో ఒకదాన్ని రీచార్జ్ చేసుకోవాల్సి ఉంటుందని తెలిపింది. ప్రస్తుతం బీఎస్ఎన్ఎల్‌లో రూ. 147 ప్లాన్‌తో రీచార్జ్ చేస్తే అన్‌లిమిటెడ్ కాల్స్‌తో పాటు రోజుకు 2జీబీ డేటా లభిస్తుంది. బీఎస్ఎన్ఎల్ టైర్-2, టైర్-3 నగరాల్లో తన ఉనికిని బలోపేతం చేసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నది. ఇందులో భాగంగా మేకిన్ ఇండియాలో భాగంగా తయారు చేసిన స్వదేశీ 4జీ టెక్నాలజీని వినియోగిస్తున్నది. డిజిటల్ ఇండియా దిశగా కీలక అడుగుగా పేర్కొంటున్నారు. దేశవ్యాప్తంగా లక్షకుపైగా టవర్లు ఏర్పాటు చేయడంపై దృష్టి పెట్టింది. ప్రస్తుతం జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా వంటి ప్రైవేట్ సంస్థలు రూ. 349, రూ. 379, రూ. 399లకు 4జీ ప్లాన్స్‌ని అందిస్తుండగా.. బీఎస్ఎన్ఎల్ మాత్రమే రూపాయికే కొత్త ప్లాన్ తీసుకువచ్చి ప్రైవేట్ సంస్థలకు షాక్ ఇచ్చింది. గమనించదగ్గ విషయం ఏంటంటే.. ప్రైవేట్ టెలికాం కంపెనీలు 5జీ సేవలతో పాటు ఓటీటీ యాప్‌లను కూడా ఉచితంగా అందిస్తున్నప్పటికీ.. బీఎస్ఎన్ఎల్ ప్రస్తుతం కేవలం 4జీ సేవలకే పరిమితమైంది. ఇటీవలి కాలంలో కేంద్ర టెలికాం మంత్రి జ్యోతిరాదిత్య సింధియా బీఎస్ఎన్ఎల్ మొబైల్ సేవల బిజినెస్‌ను వచ్చే ఏడాది 50శాతంగా పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. యాక్టివేట్ చేసుకోవచ్చని ఎంటర్‌ప్రైజ్ బిజినెస్‌ను 25-30శాతానికి, ఫిక్స్‌డ్ లైన్ బిజినెస్‌ను 15-20శాతం వరకు పెంచాలని సూచించారు.

# వరంగల్‌లో అథ్లెటిక్స్ జోష్ జేఎన్ఎస్‌లో

## ఉత్సాహంగా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్





హనుమకొండ రస్తా, ఆగస్టు 3: హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో అథ్లెటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 11వ తెలంగాణ స్టేట్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ ఉత్సాహంగా జరిగాయి. అండర్-14, 16, 18, 20 బాయ్స్ అండ్ గర్ల్స్?, మెన్ అండ్ ఉమెన్స్?కు నిర్వహించిన ఈ పోటీల్లో 33 జిల్లాల నుంచి 1400 మంది అథ్లెట్లు పాల్గొన్నారు. రెండు రోజుల ఈ పోటీల్లో అథ్లెట్లు సింథటిక్ ట్రాక్‌పై పరుగులు తీసి ప్రతిభ కనబర్చారు. బంగారు పతకమే లక్ష్యంగా బరిలోకి దిగారు. విజయం సాధించాలనే పట్టుదలతో చివరివరకు ఎంతో పోరాడారు. పోటీలకు ముఖ్యఅతిథు లుగా ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజు పాల్గొని జెండాఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న రోజులలో వరంగల్ క్రీడారంగానికి హబ్‌గా మారుతుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యేలు అందరం ప్రత్యేక దృష్టితో క్రీడాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో క్రికెట్ స్టేడియం, స్పోర్ట్? స్కూల్ ఏర్పాటు చేయాలని కోరిన వెంటనే సీఎం స్పందించిన చెప్పారు. ఈ సంవత్సరం నుంచే క్రీడా తరగతులు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన చెప్పారు. ఈ ప్రభుత్వం విద్యా, వైద్యం, వ్యవసాయంతో పాటు ముఖ్యంగా క్రీడారంగంపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ అధిక నిధులు కేటాయించిందన్నారు. చరిత్రలో ఎన్నడూలేనివిధంగా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన క్రికెట్ స్టేడియం ఏర్పాటు జరగడం చాలా సంతోషంగా ఉందన్నారు. వరంగల్ వేదికగా రాష్ట్రస్థాయి క్రీడలు నిర్వహించడం అభినందనీయం, స్థానికంగా ఎలాంటి అవసరమున్నా, నా దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానన్నారు. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ విద్యా, వైద్యం, వ్యవసాయంతో పాటు ముఖ్యంగా క్రీడారంగంపై ప్రత్యేక దృష్టిసారించినట్లు, ఎమ్మెల్యేలు అందరం ప్రత్యేక దృష్టితో క్రీడా అభివృద్ధికి చర్యలు తీసుకుం టున్నట్లు తెలిపారు. అనంతరంఅందరం ప్రత్యేక దృష్టితో క్రీడాభివృద్ధికి 5000 మీటర్ల పరుగుపందెంలో రాష్ట్రస్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో గెలుపొందిన క్రీడాకారులకు వారు బహుమతులను అంద జేశారు. తెలంగాణ అథ్లెటిక్స్??? అసోసి యేషన్ రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి మాట్లా డుతూ 33 జిల్లాల నుంచి 1400 మంది అథ్లెట్లు పాల్గొన్నారని, వారికి భోజన, వసతి సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. అందరం ప్రత్యేక దృష్టితో క్రీడాభివృద్ధికి అథ్లెట్లు ఉత్సాహంగా పాల్గొని పతకాలు సాధించేందుకు పట్టుదలతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి గుగులోతు అశోక్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పగిడాల వెంకటేశ్వర్‌రెడ్డి, బిర్లా ఓపెన్ మైండ్స్?? డైరెక్టర్ నిషాంత్, కోచ్‌లు శ్రీమన్నారాయణ, నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు ఐలి చంద్రమోహన్, మంచిర్యాల సెక్రటరీ మారయ్య పాల్గొన్నారు.

# ఎలాన్ మస్క్ టెస్లా కంపెనీకి ఫ్లోరిడా కోర్టు భారీ జరిమానా



అగ్రరాజ్యం అమెరికా కు చెందిన దిగ్గజ ఎలక్ట్రిక్ ఆటోమొబైల్ కంపెనీ టెస్లా కు ఫ్లోరిడా కోరు భారీ జరిమానా విధించింది. 2019లో జరిగిన ఒక రోడ్డు ప్రమాదానికి సంబంధించి అప్పట్లో టెస్లా కంపెనీ పై కేసు నమోదైంది. టెస్లా కారులోని ఆటో పైలట్ వ్యవస్థ లో లోపంవల్లే ఆ ప్రమాదం జరిగిందని తాజాగా ఫ్లోరిడా కోర్టు తేల్చింది. బాధిత కుటుంబానికి 240 మిలియన్ డాలర్ల పరిహారం (భారత కరెన్సీలో సుమారుగా రూ. 1,996 కోట్లు) చెల్లించాలని టెస్లాను ఆదేశించింది. వివరాల్లోకి వెళితే.. ఫ్లోరిడాలోని కీ లార్గోలో 2019 లో ఒక రోడ్డు ప్రమాదం జరిగింది. జార్జ్ మెక్ గీ అనే వ్యక్తి తన టెస్లా కారులో వెళుతూ అత్యాధునిక ఆటో పైలట్ ఫీచర్‌ను ఉపయోగించాడు. ఇది టెస్లా అందించిన ఆటోమేటెడ్ డ్రైవింగ్ వ్యవస్థ. మార్గమధ్యంలో జార్జ్ మొబైల్ కారులో కింద పడిపోయింది. కారు ఆటో పైలట్ మోడ్‌లోనే ఉండటంతో జార్జ్ కిందకు వంగి ఫోన్ తీసుకునేందుకు ప్రయత్నించాడు. దాంతో ఆ కారు అదుపు తప్పి పక్కనే పార్క్‌చేసి ఉన్న మరో కారును ఢీకొట్టింది. ఆపై ఇద్దరు వ్యక్తులపైకి దూసుకువెళ్లింది. ఈ ఘటనలో 22 ఏళ్ల యువతి అక్కడికక్కడే మృతి చెందగా, ఆమె స్నేహితుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటనపై బాధిత కుటుంబాలు కోర్టును ఆశ్రయించాయి. సుదీర్ఘ విచారణ అనంతరం తాజాగా ఫ్లోరిడా కోర్టు తీర్పు వెల్లడించింది. ఈ ప్రమాదానికి నష్టపరిహారంగా బాధిత కుటుంబాలకు మొత్తం 329 మిలియన్ డాలర్లు చెల్లించాలని కోర్టు కారు యజమానిని ఆదేశించింది. అయితే ప్రమాదానికి ఆటో పైలట్ వ్యవస్థ లోపం కూడా ఒక కారణమని గుర్తించిన కోర్టు.. ఆ మొత్తం పరిహారంలో 242 మిలియన్ డాలర్లను టెస్లా కంపెనీ చెల్లించాలని తన ఆదేశాల్లో పేర్కొన్నది. ప్రమాదానికి కారకుడైన కారు యజమాని మిగతా మొత్తం చెల్లించాలని స్పష్టంచేసింది. అయితే ఫ్లోరిడా కోర్టు తీర్పుపై పై కోర్టులో అప్పీల్ చేయనున్నట్లు టెస్లా సంస్థ తెలిపింది.

# యూపీఐలో వచ్చిన మార్పులేమిటంటే




మీరు ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం, అమెజాన్ పే వంటి డిజిటల్ చెల్లింపుల యాప్‌లు వాడుతున్నారా..? ఈ యాప్‌ల ద్వారా యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) సేవలను వినియోగించుకుంటున్నారా..? అయితే, ఈ వార్త మీ కోసమే. ఎందుకంటే ఈ నెల 1 నుంచే యూపీఐ సేవల్లో కొన్ని మార్పులు వచ్చాయి. అయితే, ఈ మార్పులతో రోజువారీ చెల్లింపులపై ఎలాంటి ప్రభావం ఉండనప్పటికీ, యూపీఐ సేవల వినియోగంపైన మాత్రం యూపీఐ అభివృద్ధి, నిర్వహణ సంస్థ నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) కొన్ని పరిమితులను విధించింది. ఆ వివరాలు. .బ్యాంక్ బ్యాలెన్స్‌ఇప్పటివరకు విని యోగదారులకు యూపీఐ ద్వారా అనుస ంధానిత బ్యాంకు ఖాతాలో ఎంత నగదు ఉం దని ఎన్నిసార్లైనా పరిశీలించే వెసులుబాటు ఉంది. తాజాగా ఈ సేవలపై ఎన్‌పీసీఐ పరిమితి విధించింది. ఈ నెల 1 నుంచి ఒక్కో యూపీఐ యాప్ నుంచి రోజులో 50 సార్లు మాత్రమే బ్యాంకు అకౌంట్‌లోని బ్యాలెన్స్‌ను చెక్ చేసుకునే వీలుంటుంది. అత్యధిక లావా దేవీలు చోటు చేసుకునే సమయాల్లో వ్యవస్థపై ఒత్తిడిని తగ్గించేందుకు ఎన్‌పీసీఐ ఈ నిర్ణయం తీసుకుంది. అయితే, యూపీఐ యాప్ నుంచి జరిపే ప్రతి చెల్లింపు పూర్తయ్యాక మీ ఖాతాలో నిల్వ ఎంత మిగిలి ఉందనేది వెంటనే చూడగ లుగుతారు. ఆటో చెల్లింపులువర్తకులకు స్వయం చాలక (ఆటోమెటిక్) చెల్లింపులు లేదా నెలవారీ ఈఎంఐ, ఓటీటీల సబ్‌స్క్రిప్షన్ పునరుద్ధరణ, మ్యూచువల్ ఫండ్ పథకాల్లో క్రమానుగత పెట్టుబడులు (సిప్) వంటి పునరావృత చెల్లింపులను ఇకపై ఉదయం 10 గంటలకు ముందుఆటో చెల్లింపులువర్తకులకు స్వయం చాల క లేదా రాత్రి 9.30 గంటల తర్వాతే ప్రాసెస్ చేయడం జరుగుతుందని ఎన్‌పీసీఐ తెలిపింది. వ్యవస్థపై లావాదేవీల ప్రాసెసింగ్ భారాన్ని తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. బ్యాంక్ అకౌంట్ వివరాలుయూపీఐ వినియోగదారులు ఇకపై తమ మొబైల్ నంబరుతో అనుసంధానితమైన బ్యాంకు ఖాతాల వివరాలను రోజులో గరిష్ఠంగా 25 సార్లు మాత్రమే పొందగలుగుతారు .పేమెంట్ వినియోగదారులు పెండింగ్‌లో ఉన్న లావాదేవీ స్టేటస్ (స్థితిని) కేవలం మూడు సార్లే చెక్ చేసుకునే వీలుం టుంది. అది కూడా, ఒకసారి పరిశీలించాక కనీసం 90 సెకన్ల తర్వాతే మళ్లీ చెక్ చేసుకోగలుగుతారు.

# ఇది క్రీడా పోటీనా భారత్-పాక్

## మ్యాచ్‌పై ప్రియాంక చతుర్వేది ఆగ్రహం



ఆసియా కప్ 2025 షెడ్యూల్ వచ్చేసింది. సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు యూఏఈలో ఈ టోర్నమెంట్ జరగబోతోంది. భారత్, పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్గానిస్థాన్, యూఏఈ, ఒమన్, హాంకాంగ్ టీమ్‌లు ఈసారి పోటీ పడనున్నాయి. అయితే, అందరి దృష్టిని ఆకర్షిస్తోన్నది ఏదంటే.. సెప్టెంబర్ 14న జరిగే భారత్-పాకిస్తాన్ మ్యాచ్. ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఈ మ్యాచ్‌ని హైలైట్‌గా చెబుతోంది. సూపర్ ఫోర్ రౌండ్, ఫైనల్‌లో కూడా ఈ రెండు టీమ్‌లు మళ్లీ తలపడే అవకాశం ఉండట మరో వివాదంఏసీసీ అధ్యక్షుడు ఏమన్నారంటే, ఈ ఆసియా కప్ కేవలం క్రికెట్ ఆడటమే కాదు, ఆటతో పాటు లక్షలాది అభిమానుల హృదయాలను కూడా దగ్గర చేస్తుందన్నారు. అయితే, ఈ సంతోషకరమైన వార్తల మధ్య మరో వివాదం తెరపైకి వచ్చింది. రాజ్యసభ ఎంపీ, శివసేన నాయకురాలు ప్రియాంక చతుర్వేది బీసీసీఐపై తీవ్రంగా విమర్శలు చేశారు. ఎందుకంటే? పాకిస్తాన్?తో క్రికెట్ సంబంధాలు కొనసాగించడం అంటే మన దేశ పౌరుల రక్తం, మన సైనికుల ప్రాణాల కంటే డబ్బు ముఖ్యమా అని ప్రశ్నించారు పాకిస్తాన్?తో క్రికెట్.ఆమె భారత ప్రభుత్వంపై కూడా విమర్శలు చేశారు. ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ విషయంలో డబుల్ స్టాండర్డ్స్ పాటిస్తోందని ఆరోపించారు. ఇటీవల జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి వల్ల 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడి వెనుక పాకిస్తాన్ మద్దతు ఉందని ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో చాలా మంది భారతీయులు పాకిస్తాన్?తో క్రికెట్ ఆడటాన్ని వ్యతిరేకిస్తున్నారు భారత అభిమానులుగతంలో కూడా ఇలాంటి సంఘటనలు చూశాం. వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్‌లో యువరాజ్ సింగ్ నేతృత్వంలోని భారత టీమ్ సెమీఫైనల్‌కి చేరినప్పుడు, పాకిస్తాన్ టీమ్‌తో ఆడేందుకు నిరాకరించింది. ఆ నిర్ణయాన్ని భారత అభిమానులు స్వాగతించారు. ఇప్పుడు కూడా ఇలాంటి సంఘటనలుకూడా ఇలాంటి భావనలు ఎక్కువగా ఉన్నాయి. ఎలాంటి అధికారంక్రీడా మంత్రిత్వ శాఖ నుంచి ఒక సోర్స్ చెప్పిన దాని ప్రకారం, బీసీసీఐపై ప్రభుత్వానికి నేరుగా నియంత్రణ లేదట. నేషనల్ స్పోర్ట్స్ గవర్నెన్స్ బిల్ ఇంకా పాస్ కాలేదు. కాబట్టి, బీసీసీఐ నిర్ణయాలపై మాకు ఎలాంటి అధికారం లేదన్నారు. కానీ, ప్రజల భావనలను బీసీసీఐ ఎలా స్వీకరిస్తుందో చూస్తామని వెల్లడించింది. పాటించడం కీలకంద్వైపాక్షిక క్రీడా సంబంధాలు పాకిస్తాన్ తో కుదరవని, కానీ మల్టీలాటరల్ టోర్నమెంట్‌ల విషయంలో ఒలింపిక్ ఛార్టర్‌ని అనుసరించాల్సి ఉంటుందని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఈ ఛార్టర్ రాజకీయ కారణాలతో వివక్ష చూపడాన్ని నిషేధిస్తుంది. మరి 2036 ఒలింపిక్స్‌ని హోస్ట్ చేసే బిడ్‌లో భారత్ ఉన్నందున దీన్ని పాటించడం కీలకం. ఇప్పుడు ప్రశ్న ఏంటంటే, బీసీసీఐ ఈ టోర్నమెంట్‌లో భారత జట్టుని పంపుతుందా? లేక ప్రజల భావనలను గౌరవిస్తూ వెనక్కి తగ్గుతుందా? ఈ వివాదం ఎటు మళ్లుతుందో చూడాలి మరి.

# క్యాప్‌జెమినీలో 45000 నియామకాలు




టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) 12,000 మంది ఉద్యోగులకు ఉద్వాసన పలుకుతున్న సమయంలో ఫ్రెంచ్ ఐటీ కంపెనీ క్యాప్‌జెమినీ కాస్త ఊరట కలిగించే వార్త చెప్పింది. ఈ ఏడాది 40,000-45,000 నియామకాలు చేపట్టనున్నట్లు ప్రకటించింది. అందులో 35-45 శాతం అనుభవజ్ఞులను ఉద్యోగంలో చేర్చుకోవాలనుకుంటున్నట్లు క్యాప్‌జెమినీ సీఈఓ అశ్విన్ యార్డీ వెల్లడించారు. ఫ్రాన్స్ కేంద్రంగా కార్యకలపాలు సాగిస్తున్న ఈ కంపెనీకి చెందిన భారత కార్యాలయాల్లో ప్రస్తుతం 1.75 లక్షల మంది పనిచేస్తున్నారు. భారత్‌లో ప్రాంగణ నియామకాల (క్యాంపస్ హైరింగ్) ద్వారా ఫ్రెషర్లను ఉద్యోగంలో చేర్చుకునేందుకు కంపెనీ 50కి పైగా కాలేజీలు, క్యాంప్‌సలతో జట్టు కట్టింది. ప్రస్తుత సీజన్ హైరింగ్ కొనసాగుతోందని, కొత్తగా రిక్రూట్ చేసుకున్నవారికి కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికతలో శిక్షణ ఇవ్వడంపై దృష్టిసారించినట్లు కంపెనీ తెలిపింది

# ఢీ కొరియోగ్రాఫర్ కృష్ణ మాస్టర్‌పై పోక్సో కేసు బెంగళూరులో అరెస్ట్



లైంగిక వేధింపుల ఆరోపణలు టాలీవుడ్‌లో కలకలం రేపుతున్నాయి. ఇటీవలే ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ లైంగిక ఆరోపణల కేసులో అరెస్ట్ అయ్యి, అనంతరం బెయిల్‌పై విడుదలైన సంగతి తెలిసిందే. ఆ ఘటన తాలూకు సంఘటనలు మరవక ముందే, ఇప్పుడు మరో ప్రముఖ డ్యాన్స్ మాస్టర్ కృష్ణపై లైంగిక వేధింపుల కేసు నమోదు కావడం పరిశ్రమలో చర్చనీయాంశం అయింది. 'ఢీ', 'బీబీ జోడీ', 'డాన్స్ ఐకాన్' వంటి పాపులర్ షోలతో గుర్తింపు పొందిన కొరియోగ్రాఫర్ కృష్ణ .. ఓ మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించాడన్న ఆరోపణలతో, హైదరాబాద్ గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. అయితే బాలిక కుటుంబ సభ్యులు ఫిర్యాదు ఆధారంగా, పోలీసులు జువెనైల్ జస్టిస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. ఈ ఘటన జరిగి చాలా రోజులు అవుతున్నా ఈ విషయం కాస్త ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అయితే కేసు నమోదు చేసిన వెంటనే కృష్ణ అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. దీంతో పోలీసులు గాలింపు చర్యలు ప్రారంభించారు. బెంగళూరులో అతని అన్న ఇంట్లో తలదాచుకున్నాడని గుర్తించిన పోలీసులు, అక్కడే అరెస్ట్ చేశారు. అనంతరం తెలంగాణలోని కంది జైలుకు తరలించారు.. ప్రస్తుతం కృష్ణ మాస్టర్ జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నాడు. ఇది కృష్ణ మాస్టర్‌పై వచ్చిన మొదటి ఆరోపణ కాదు. గతంలోనూ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా యువతులు, మహిళలతో పరిచయాలు పెంచుకుని మోసం చేశాడని పలు ఫిర్యాదులు వచ్చినట్లు సమాచారం. ఇటీవలే కృష్ణ మాస్టర్‌కు ఓ మహిళతో వివాహం కూడా జరిగింది. భార్యకు సంబంధించిన రూ.9.50 లక్షలు నగదు తీసుకుని పరారైనట్టు సమాచారం. ఇలా కొరియోగ్రాఫర్లపై ఇలా వరుసగా లైంగిక ఆరోపణలు రావడం సినీ పరిశ్రమపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పరిశ్రమలో మహిళల భద్రతపై, మైనర్ బాలికల హక్కులపై మరోసారి చర్చ మొదలైంది. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని పౌరసంఘాలు, మహిళా సంఘాలు కోరుతున్నాయి. ఈ ఘటనతో టాలీవుడ్ వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

# సనాతన ధర్మం గురించి పవన్ కళ్యాణ్‌కి తెలిసినంత ఎవరికి తెలియదు



కేజీఎఫ్, సలార్ వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలతో ఇండియన్ సినీ పరిశ్రమను షేక్ చేసిన నిర్మాణ సంస్థ హొంబలే ఫిలింస్ ఇప్పుడు వినూత్న మార్గంలో అడుగులు వేసింది. పౌరాణిక నేపథ్యాన్ని ఆధారంగా తీసుకుని, పూర్తిగా యానిమేషన్ టెక్నాలజీతో మహావతార్ నరసింహ అనే చిత్రం రూపొందించారు. ఈ చిత్రం దేశ వ్యాప్తంగా ప్రేక్షకులను ఆధ్యాత్మిక లోకంలోకి తేవడమే కాకుండా, కొత్త రికార్డులను సృష్టిస్తోంది. ఇప్పటి వరకూ మాస్, కమర్షియల్ సినిమాలపై దృష్టి పెట్టిన హొంబలే ఫిలింస్ ఈసారి సనాతన హిందూ పురాణ గాథను 3 యానిమేషన్ రూపంలో తెరపై ఆవిష్కరించింది. ఫలితంగా థియేటర్లలో సినిమాను వీక్షించిన ప్రేక్షకులు భక్తి పారవశ్యంలో మునిగిపోతూ, హారతులు ఇస్తూ, పాటలు, కీర్తనలు ఆలపిస్తూ, ఒక పవిత్ర అనుభూతిని సొంతం చేసుకుంటున్నారు. పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు విడుదలైన తర్వాత రోజు థియేటర్లలోకి వచ్చినా, 'మహావతార్ నరసింహ' నెమ్మదిగా పుంజుకుని, మౌత్ టాక్‌తో బాక్సాఫీస్ వద్ద జోరు పెంచింది. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా రూ. 70 కోట్లకు పైగా వసూళ్లు సాధించి, యానిమేటెడ్ సినిమాల విభాగంలో కొత్త మైలురాయిని సాధించింది. తెలుగులో ఈ సినిమాను అల్లు అరవింద్ సమర్పించగా, ఆయన సక్సెస్‌ను దృష్టిలో ఉంచుకుని సండే సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దర్శకుడు అశ్విని కుమార్, నిర్మాత అల్లు అరవింద్, రచయితలు తనికెళ్ల భరణి, జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సినిమా చూసిన అనంతరం అందరూ తమ భక్తిశ్రద్ధలతో కూడిన అనుభూతులను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అల్లు అరవింద్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నాకు తెలిసి మా సన్నిహితులల్లో గానీ, కుటుంబాల్లో గానీ సనాతన ధర్మం గురించి పవన్ కళ్యాణ్‌కు ఉన్న జ్ఞానం అంతగా మరెవరికీ లేదు. ఆయన సనాతన ధర్మం గురించి మాట్లాడుతుంటే మేమంతా వింటూ మంత్రముగ్ధులమవుతాం. ఆయన ఈ 'మహావతార్ నరసింహ' సినిమా చూడాలని, దీనిపై మాట్లాడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అన్నారు. అల్లు అరవింద్ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. పౌరాణిక అంశాలను ఆధునిక సాంకేతికతతో మిళితం చేస్తూ, ప్రేక్షకుల మనసులను హత్తుకున్న ఈ చిత్రం భారత యానిమేషన్ రంగానికి కొత్త దిశను సూచిస్తూ, సంచలనం సృష్టిస్తోంది.

# మీ తల్లినో చెల్లినో అలా అంటూ ఊరుకుంటారా అనసూయ ఫైర్



హాట్ యాంకర్, నటి అనసూయ 'చెప్పు తెగుద్ది' అంటూ మాస్ వార్నింగ్ ఇచ్చారు. వేదిక ముందు కొందరు యువత అసభ్యకర కామెంట్స్ చేయడంతో అవి ఆమె చెవిన పడ్డాయి. దాంతో ఒక్కసారిగా ఫైర్ అయింది అనసూయ. ప్రస్తుతం ఆమె వ్యాఖ్యలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అసలు విషయం ఏంటంటే.. ప్రకాశం జిల్లాలోని మార్కాపురంలో ఓ షాపింగ్ మాల్ ప్రారంభించడానికి అనసూయ వెళ్లారు. ఆమె స్టేజీపై మాట్లాడుతుండగా కింద ఉన్న జనంలో కొందరు ఆకతాయిలు ఆమెపై కొన్ని కామెంట్స్ చేశారు. దీంతో అనసూయ కోపంతో ఊగిపోయింది. చెప్పు తెగుద్ది. కామెంట్ చేసిన వాడిని కిందకి వచ్చి కొట్టడానికి కూడా వెనకాడను. మీ ఇంట్లో ఉండే తల్లి, అక్క, చెల్లి, కాబోయే భార్య, గర్ల్ ఫ్రెండ్స్‌ను ఇలాగే కామెంట్స్ చేస్తారా? ఎవరన్నా అలా చేస్తే ఊరుకుంటారా? చాలా తప్పు ఇది. ఇలాంటి వారికి ఇక్కడ ఉంచొద్దు. ఇక్కడి నుంచి పంపించేయండి' అంటూ సదరు ఆకతాయిలపై ఫైర్ అయింది. ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ తిరుగుతుంది. యాంకర్‌గా కెరీర్ ప్రారంభించిన అనసూయ తనకంటూ ప్రత్యేక క్రేజ్ తెచ్చుకుందనటిగానూ మంచి పాత్రలు చేస్తూ అలరిస్తోంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఆమె తరచూ వివాదాల్లోనూ నిలుస్తుంటారు.

# ‘దేవర 2’ సెట్స్ మీదకి వెళ్లేది అప్పుడేనా



నందమూరి తారక్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'దేవర 2' చిత్రంపై ఓ ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ వెలువడింది. ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ నటిస్తున్న 'డ్రాగన్' సినిమా షూటింగ్ పూర్తికాగానే, 'దేవర 2' సెట్స్‌పైకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. దేవర చిత్రం విడుదలై మంచి విజయాన్ని నమోదు చేసుకున్న విషయం తెలిసిందే. దీంతో ఈ మూవీ పార్ట్ 2కి సంబంధించిన స్క్రిప్ట్ వర్క్, ప్రీ-ప్రొడక్షన్ పనుల్లో ప్రస్తుతం దర్శకుడు కొరటాల శివ తీరిక లేకుండా గడుపుతున్నట్లు తెలుస్తుంది. సోషల్ మీడియాలో వైరల్ వస్తున్న వార్తల ప్రకారం 'దేవర 2' షూటింగ్ వచ్చే ఏడాది జనవరి లేదా ఫిబ్రవరిలో ప్రారంభమయ్యే అవకాశం ఉంది. మొదటి భాగం హిట్ అయిన నేపథ్యంలో, రెండో భాగం కూడా అంతే స్థాయిలో అలరిస్తుందని అభిమానులు నమ్మకంతో ఉన్నారు. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా తారక్ కెరీర్‌లోనే మరో మైలురాయిగా నిలవాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

# తమిళ స్టార్ దర్శకులంతా ఒకే ఫ్రేములో



నెట్టింట వైరల్‌గా మారిన పిక్ ఇటీవల సినీ పరిశ్రమలో రీ యూనియన్ ట్రెండ్ బాగా హైలైట్ అయింది. సీనియర్ నటీనటులు, దర్శకులు కలిసి గత జ్ఞాపకాలను పునరుద్ఘాటిస్తూ ఆనందంగా గడిపేస్తున్నారు. ఇటీవల 90ల కాలంలో సూపర్ హిట్స్ అందించిన తమిళ్, తెలుగు నటీనటులు కలిసి రీ యూనియన్ పార్టీ చేసుకున్న సంగతి మనకు తెలిసిందే. తాజాగా, తమిళ్ సినీ పరిశ్రమకు వెలకట్టలేని కృషి చేసిన దర్శకులు ఒకే చోట సమావేశమై ఒక ఫోటో కోసం పోజ్ ఇవ్వగా, ఆ చిత్రాన్ని దర్శకుడు గౌతమ్ వాసుదేవ్ మీనన్ తన సోషల్ మీడియా ఖాతా ద్వారా షేర్ చేశారు. ఈ ఫోటో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఫోటోలో గౌతమ్ వాసుదేవ్ మీనన్, నెల్సన్ దిలీప్ కుమార్ (ఈ జెనరేషన్‌కు బాగా పరిచితమైన దర్శకుడు), శంకర్ (విజువల్ వండర్స్‌కు కేరాఫ్ అడ్రస్), మణిరత్నం (క్లాసికల్ మాస్టర్‌పీసులకు మారుపేరు), మిస్కిన్ (ఇంటెన్స్ నరేషన్‌కి పేరుగాంచిన దర్శకుడు), లింగుస్వామి (కమర్షియల్ హిట్‌లకు స్పెషలిస్ట్), మురుగదాస్ (పాన్ ఇండియా విజయాల కారకుడు), కేఎస్ రవికుమార్ (సినిమా మాస్టర్, స్టార్ హీరోల ఫేవరెట్ డైరెక్టర్) అందరు కూర్చొని ఫొటోకి పోజులిచ్చారు. ఈ ఫోటో సోషల్ మీడియాలో షేర్ చేసిన క్షణాల్లోనే వైరల్ అవగా, తమిళ్ ప్రేక్షకులతో పాటు తెలుగు సినీ ప్రేమికులు కూడా వీరందరు ఇలా కలవడం చూసి సంతోషం వ్యక్తం చేస్తున్నారు. “అందరూ కలిసి ఒకే ఫ్రేమ్‌లో ఉండడం అరుదైన సన్నివేశం”, “ఈ ఒక్క ఫోటోలో సుమారు 100 బ్లాక్‌బస్టర్లు దాగున్నాయ్” అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ఈ రీ యూనియన్ పార్టీ ఎక్కడ జరిగింది? ఎందుకు సమావేశమయ్యారు అన్నదానిపై స్పష్టత రాకపోయినా, ఈ తరహా మీటింగ్‌లు టాలెంటెడ్ మేకర్స్ మధ్య బంధాన్ని బలపరిచే అవకాశం కల్పిస్తాయన్నది మాత్రం స్పష్టంగా అర్థమవుతుంది.. సినిమా ప్రేమికులకు ఇది నిజంగా ఒక విజువల్ ట్రీట్.

# బాస్ రా బచ్చా ఫరియాతో స్టెప్పులు ఇరగదీసిన మెగాస్టార్ ఫ్యాన్స్ ఖుషీ



మెగాస్టార్ చిరంజీవి క్రేజ్ గురించి చెప్పక్కర్లేదు. ఆయన సినిమా వచ్చిందంటే చాలు థియేటర్ల వద్ద భారీ కటౌట్స్.. పాలభిషేకాలతో ఫ్యాన్స్ చేసే హడావిడి గురించి తెలిసిందే.. ఇక బాస్ సినిమా టికెట్స్ కోసం చొక్కాలు చింపుకునేవాళ్లు. కానీ చిరు పేరు చెప్పగానే ముందుగా గుర్తుకువచ్చేది డ్యాన్స్. తెలుగు సినిమాకు బ్రేక్ డ్యాన్స్ నేర్పించింది ఆయనే. కొత్త కొత్త స్టెప్పులతో.. ఎనర్జిటిక్ డ్యాన్స్ పెర్ఫార్మెన్స్ తో వెండితెరపై మ్యాజిక్ క్రియేట్ చేశారు. ఎలాంటి బ్యాగ్రౌండ్ లేకుండానే నటనపై ఆసక్తితో సినీరంగంలోకి అడుగుపెట్టారు. మొదట్లో చిన్న చిన్న పాత్రలు పోషించారు. ఆ తర్వాత విలన్‌గానూ నటించారు. ఆత్మ విశ్వాసం, స్వయంకృషితో ఎదిగి ఇండస్ట్రీలోనే చక్రం తిప్పిన మెగాస్టార్ అయ్యారు. ఇప్పటికీ కుర్ర హీరోలకు పోటీగా వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్నారు. హిట్ల కంటే ఫ్లాపులే ఎక్కువ.. అయినా డ్యాన్స్ చేయాలంటే కోట్లే.. దశాబ్దాలుగా సినిమా ప్రపంచాన్ని ఏలేస్తున్న మెగాస్టార్.. ఇప్పటికీ చేతినిండా సినిమాలతో బిజీగా ఉన్నారు. ఖైదీ 150 సినిమాతో రీఎంట్రీ ఇచ్చిన చిరు.. ప్రస్తుతం బ్యాక్ టూ బ్యాక్ మూవీస్ చేస్తున్నారు. ఇటీవలే విశ్వంభర మూవీ చిత్రీకరణ కంప్లీట్ చేసిన చిరు.. డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వం కామెడీ ఎంటర్టైనర్ చేస్తున్నారు. ఇందులో నయనతార కథానాయికగా నటిస్తుంది. ఇప్పుడు వరుస సినిమాలతో బిజీగా ఉన్న చిరు.. ఫిట్నెస్ విషయంలోనూ కుర్ర హీరోలకు ఏమాత్రం తీసిపోవడం లేదు. బరువు తగ్గి స్లిమ్ గా మారిపోయారు. ఇక ఇప్పటికీ ఆయన గ్రేస్ ఏమాత్రం తగ్గలేదు. తాజాగా ఆయన డ్యాన్స్ వీడియో ఒకటి సోషల్ మీడియాలో తెగ వైరలవుతుంది. ఇటీవల ఓ టీవీ ఛానల్ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేశారు చిరంజీవి. ఆయన రావడంతో అక్కడ ఫుల్ జోష్ నెలకొంది. ఇక ఆ తర్వాత స్టేజ్ మీద హీరోయిన్ ఫరియా అబ్దుల్లాతో కలిసి స్టెప్పులు ఇరగదీశారు చిరు. ఛానల్ వేడుకకు ముఖ్య అతిథిగా ఎప్పటిలాగే ఎనర్జిటిక్ డ్యాన్స్ పెర్ఫార్మెన్స్?తో ఉర్రూతలూగించారు. ముగ్గురు మొనగాళ్లు సినిమాలోని చామంతి పువ్వా పాటకు ఫరియాతో కలిసి స్టెప్పులు అదరగొట్టారు చిరు. 69 ఏళ్ల వయసులోనూ తగ్గేదే లే అన్నట్లుగా చిరు స్టెప్స్ వేస్తు ంటే..అక్కడున్నవారంతా విజిల్స్, అరుపులతో రచ్చ చేశారు. ఇందుకు సంబంధించిన వీడి యోను షేర్ చేస్తూ.. బాస్ రా బచ్చా.. ఇప్పటికీ అదే గ్రేస్..అదే జోష్.. అన్నయ్య గ్రేస్.. తగ్గేదే అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఆ వీడియోను మీరు చూసేయ్యండి

# చీరకట్టులో అందాల అప్సరస.



తెలుగు సినిమా ప్రపంచంలో తొలి చిత్రంతోనే కుర్రకారును ఆగం చేసింది. అందం, అభినయంతో మెస్మరైజ్ చేసిన ఈ వయ్యారి.. నటిగా ప్రశంసలు అందుకుంది. కానీ ఆశించిన స్థాయి లో మాత్రం అవకాశాలు అందుకోవడం లేదు. ఫస్ట్ మూవీతోనే హిట్టుకొట్టిన ఈ బ్యూటీకి అంతగా ఆఫర్స్ రావడం లేదు. ప్రస్తుతం సోషల్ మీడియాలో చీరకట్టులో క్రేజీ ఫోటోలతో మా య చేస్తుంది. ఈ అమ్మడుకు ఇన్ స్టాలో 20 లక్షలకు పైగా ఫాలోవర్స్ ఉన్నాయి. తాజాగా చీరకట్టులో అందాల మాయ చేస్తుంది ఈ వయ్యారి. సైడ్ యాంగిల్ ఫోటోస్ షేర్ చేస్తూ మరింత అందంగా కనిపిస్తుంది. ఇంతకీ బ్యూటీని గుర్తుపట్టారా ప్రస్తుతం సోషల్ మీడియాలో చీరకట్టులో క్రేజీ ఫోటోలతో మాయ చేస్తుంది. ఈ అమ్మడుకు ఇన్ స్టాలో 20 లక్షలకు పైగా ఫాలోవర్స్ ఉన్నాయి. తాజాగా చీరకట్టులో అందాల మాయ చేస్తుంది ఈ వయ్యారి. సైడ్ యాంగిల్ ఫోటోస్ షేర్ చేస్తూ మరింత అందంగా కనిపిస్తుంది. ఇంతకీ బ్యూటీని గుర్తుపట్టారా..ఆమె మరెవరో కాదు.. హీరోయిన్ ప్రియాంక జవాల్కర్. అనంతపురంకు చెందిన ఈ అమ్మాయి.. విజయ్ దేవరకొండ నటించిన టాక్సీవాలా సినిమాతో కథానాయికగా వెండితెరకు పరిచయమైంది. ఈ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ అమ్మడు.. ఆ తర్వాత స్టార్ హీరోయిన్ అవుతుందని అనుకున్నారు. ఆమె మరెవరో కాదు.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com